తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
25-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 238 పేజీలు: 10+4 వెల: 6.50



SHOWROOMS: ANDHRA PRADESH: RENAULT RAJAHMUNDRY Ph: 8860294871. RENAULT BHIMAVARAM Ph: 8448389650.



నున్న దగ్గర పెదవాగు వరదలో చిక్కుకొన్న విద్యార్థులు

# పెదవాగులో చిక్కుకొన్న 100మందికి పైగా విద్యార్థులు

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ గ్రామీణ పరిధిలోని ఎన్టీఆర్ జిల్లా నున్న వద్ద పెదవాగు రోడ్డు మీదకు పొంగి ప్రవహిస్తోంది.భారీ వర్షాలకు అనుహ్యంగా పెదవాగుకు ఎగువనుంచి నీరు రావడం ఒక్క సారిగా రోడ్డు మీదకు 60 అడుగులకుపై ప్రవహించడంతో ప్రజలకు తీరని కష్టం వచ్చింది.నున్న దగ్గర వికాస్‌తో సహా పలు ఉన్నత విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు వరద నీటిలో చిక్కుకుని పోయారు.వారితో పాటు రైతులు,ఇతరులు విజయవాడ వెళ్ళాల్సి ఉంది. మంగళవారం సాయంత్రం నుంచి వారు తమను రక్షించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.వారిని ప్రకృత్తి విపత్తుల నియంత్రణ సంస్థ సురక్షితంగా వారి గమ్యాలకు చేర్చే ప్రయత్నం చేస్తోంది.

# మహిళా కమిషన్‌ను వెంటనే తొలగించండి,ప్రభుత్వం ఆదేశాలు

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ గజ్జెల లక్ష్మికి ప్రభుత్వం ఉద్వాసన పలికింది. ఆమె పదవి కాలం ఆగస్టులోనే ముగియడంతో వెంటనే తొలగించాలని ఏపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం నాడు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు ఈరోజు ఉదయం గజ్జెల లక్ష్మి ప్రకటించారు. ఆమెకు నిన్ననే ప్రభుత్వం నోటీసులు ఇచ్చిన విషయంల తెలిసిందే. చైర్మన్‌కు ఉద్వాసన పలకడంతో సభ్యుల పదవి కాలం పూర్తి అయినట్టే అని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## విజయ్‌పాల్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** సీఐడీ మాజీ ఏఎస్పీ విజయ్‌పాల్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బతగిలింది. ఆయన దాఖలు చేసి ముందస్తు బెయిల్ పిటిషన్‌కు ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. వైకాంగ్రెస్ పార్టీ హయంలో అప్పటి నర్సాపురం పార్లమెంటు సభ్యుడు,ప్రస్తుతం ఉండి శాసనసభ్యుడు కనుమూరు రఘురామకృష్ణరాజును సీఐడీ కస్టడీలో చిత్రహింసలకు గురిచేసిన కేసులో విజయ్‌పాల్ ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది.ఈ రోజు తీర్పు వెలువరించిన ఏపీ హైకోర్టు విజయపాల్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## ముగ్గురు చిన్నారులపై కామాంధుడి లైంగిక దాడి: అరెస్టు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** గుజరాత్‌లో దారుణం వెలుగు చూసింది. 26 ఏళ్ల ఓ కామాంధుడు ఏడేళ్ల వయస్సులోపు వున్న ముగ్గురు చిన్నారులను ప ది రోజుల వ్యవధిలో లైంగిక దాడికి పాల్పడగా ఇందులో ఓ చిన్నారిని హత్య చేశాడు. ఈ ఘటనలో నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. గుజరాత్‌లో ని గాంధీనగర్ జిల్లాలో విజయ్ ఠాకూర్ అనే 26 ఏళ్ల కామాంధుడు మూడు, ఐదు,ఏడేళ్ల వయస్సులోపు ముగ్గురు చిన్నారులను పది రోజుల వ్యవధిలో అత్యాచారానికి పాల్పడ్డాడు.

# ఆర్టీజీ ద్వారా సత్వర సేవలు

>> నుంచే కూటమి ప్రభుత్వం నాంది పలికింది.100రోజుల కార్యచరణ రూపకల్పన చేసి వెళ్ళిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.అధికారం చేపట్టిన రోజే ఐదు సంతకాలు చేసి మాట నిలబెట్టుకున్నాం,నాడు,నేడు పేరిట గత ప్రభుత్వ పాఠశాల విద్యను నిర్వీర్యం చేసిందన్నారు. పాఠశాలలకు పార్టీ రంగులేసి,. విద్యా ప్రమాణాలకు గత ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చింది.మెగా డీఎస్సీపై సంతకం చేసి 16వేలకుపైగా ఉపాధ్యాయపోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే రద్దు చేసామన్నారు.వృద్ధుల పెన్షన్‌ను రూ.4వేలకు పెంచి అందిస్తున్నామన్నారు. పంపిణీలో రికార్డు సృష్టించామన్నారు.వలంటీర్లు లేకుంటే పెన్షన్ పంపిణీ సాధ్యం కాదని,గత ప్రభుత్వం వృద్ధుల ప్రాణాలు తీసిందన్నారు. వలంటీర్లు లేకుండానే తొలి రోజునే 99శాతం ఫించన్లు అందించామన్నారు.అన్న క్యాంటీన్లను నేటి నుంచి ప్రారంభించి 1.45లక్షల మందికి రూ.5రోజునే భోజనం అందిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లోను అన్న క్యాంటీన్లు ఉంటాయన్నారు.అన్న క్యాంటీన్లకు విరివిగా విరాళాలు ఇవ్వాలన్నారు.ఇప్పటికే ఎందరో అండగా నిలిచారన్నారు.వారికి ధన్యవాదాలు తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు స్కిల్ సెన్సస్ చేపడుతున్నామన్నారు. ప్రపంచంలో తొలిసారి స్కిల్ సెన్సెస్‌ను చేపడుతున్నాన్నారు.నిర్మాణ రంగ కార్మికులను దృష్టిలో పెట్టుకుని ఉచిత ఇసుక విధానం తెచ్చామన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన ఇసుక అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామని ప్రకటించారు. నూతలన ఆలోచనలతో 15శాతం వృద్ధి రేటు సాధించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం,యువతకు అవకాశాలు సృష్టిస్తే అద్భుతాలు సాధిస్తారు.అందుకే మేము నైపుణ్య గణనను చేపట్టిన విషయాన్ని ప్రస్తావిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులంటే ప్రభుత్వంలో భాగస్వాములు,వాళ్ళకు 1వ తేదినే జీతాలు ఇ స్తు న్నా మ న్నా రు . అ భి వృ ద్ధి , సంక్షేమం,సామాజిక న్యాయం,సూపర్ సిక్స్-6 హమీలను ఇచ్చాం. రాష్ట్ర పరిస్థితిపై ఏడు అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేసాం,. పోలవరం, అమరావతి, రాజధాని, విద్యుత్తు వంటి శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేసాం,.శ్వేత పత్రాలతో ఏపీకి జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు.రివర్‌టెండరింగ్ పేరుతో పోలవరం ప్రాజెక్టుకు తీవ్ర నష్టం చేసారు.మూడు రాజధానుల పేరుతో ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు.2018 నాటికి ఇంధన మిగులు రాష్ట్రంగా ఏపీ మారింది.2019-24 మధ్య ఏపీ ఇంధనరంగానికి రూ.1,29,503 కోట్లు నష్టం జరిగింది.ఇసుక,ఖనిజ సంపదను కొల్లగొట్టడం ద్వారా రూ.19వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు.అస్తవ్యస్త ఇసుక విధానంతో 20లక్షల మంది భవన నిర్మాణ కార్మికుఉ ఉపాధి కొల్పోయారు.నాణ్యతలేని మద్యం,గుర్తింపు లేని బ్రాండ్లు తీసుకొచ్చారు. రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయానికి భారీగా నష్టం తీసుకొచ్చారన్నారు. అక్టోబరు మొదటి వారంలో మద్యం నూతన పాలసీ అమలులోకి వస్తోంది.దీపావళికి మూడు గ్యాస్ సిలెండరులు అందిస్తామన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. చివరకు ఆర్దిక వ్యవస్థ మందగమనానికి దారి తీసింది.

సహజ వనరుల దోపిడిని బహిర్గతం చేస్తామన్నారు.తప్పు చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టం ,నాటి అక్రమాలపై లోతైన దర్యాప్తు చేయి స్తాం, అక్రమార్కులను శిక్షించి తీరుతామన్నారు.

# నామినేటెడ్ తాయిలాలు!

>> 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్‌గా లంకా దినకర్, శాప్ చైర్మన్‌గా రవినాయుడిని ఎంపిక చేసింది. 20మంది చైర్మన్లతో సహా ఆయా కార్పోరేషన్లలో మొత్తం 99 మంది డైరెక్టర్ల జాబితాను ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించిన కార్పోరేషన్ చైర్మన్‌ల వివరాలను గమనిస్తే తెలుగుదేశం పార్టీకి చెందిన అబ్దుల్ అజీజ్‌ను వక్ఫ్‌బోర్డు,అనిమిని రవినాయుడిని శాప్‌కు,గృహనిర్మాణ సంస్థ చైర్మన్‌గా బత్తుల తాతయ్యబాబు, ఏపీ ట్రైకార్ చైర్మన్‌గా బొరగం శ్రీనివాసులు, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్‌గా దామచర్ల సత్య.సీడాప్ చైర్మన్‌గా దీపక్‌రెడ్డి, మార్కెట్‌ఫెడ్ చైర్మన్‌గా కర్రోతు బంగార్రాజు, సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి,ఏపీఐఐసీ చైర్మన్‌గా మంతెన రామరాజు,పద్మశాలి కార్పోరేషన్ చైర్మన్‌గా నందం అబద్దయ్య, ఏపీటీడీసీ చైర్మన్‌గా నూకసాని బాలాజీ, ఏపీఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ళ నారాయణ,వైస్ చైర్మన్‌గా పీఎస్ మునిరత్నం,పట్టణాభివృద్ధి,మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్‌గా పీలా గోవింద సత్యనారాయణ, లెదర్ ఇండస్ట్రీస్ కార్పోరేషన్ చైర్మన్‌గా పిల్లి మాణిక్యాలరావు, వినియోగదారుల రక్షణ కౌన్సిల్ చైర్మన్‌గా పీతల సుజాత.,ఏపీపీటీసీ చైర్మన్‌గా వజ్జబాబురావు, భారతీయజనతా పార్టీకి చెందిన 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకరణ్, జనసేనకు చెందిన తోట మెహర్ సీతారామ సుధీర్,ఏపీ టిడ్కో చైర్మన్‌గా వేములపాటి అజయ్‌కుమార్‌లు నియమితులయ్యారు.



మంగళవారం న్యూఢిల్లీలో కోస్ట్‌గార్డ్ కమాండర్ల సమావేశంలో పాల్గొన్న రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

# దుర్గమ్మ ఆలయ మెట్లు శుద్ధి చేసిన పవన్

>>టెంకాయ కొట్టి అర్చకస్వాముల వేదమంత్రోచ్ఛారణల మధ్య మెట్లపూజలాచరించి దుర్గమ్మ ఆలయానికి చేరుకుని దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రితో పాటు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపి బాలశౌరి, ఎమ్మెల్సీ హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

**అక్టోబర్ 1న కాలినడకన తిరుమలకు పవన్ : 2న శ్రీవారి దర్శనంతో దీక్ష విరమణ**

**తిరుమల,సెప్టెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో జంతువుల కొవ్వునూనెకలిపి కల్తీనెయ్యి వినియోగించారనే వివాదంపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రాయశ్చిత్తదీక్ష విరమణలో భాగంగా అక్టోబర్ 1వతేదీ మంగళవారం తిరుమలకు రానున్నారు. ఆ రోజు మధ్యాహ్నం ఆయన తిరుపతికి చేరుకుని అలిపిరి కాలినడక మార్గంలో తిరుమలకు వస్తారు. రాత్రికి తిరుమలలోనే బసచేసి మరుసటిరోజు అక్టోబర్ 2వతేదీ బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రాయశ్చిత్తదీక్ష విరమిస్తారు. 3వతేదీ తిరుపతిలోనే వారాహిసభ ఏర్పాటుచేస్తున్నారు. ఇప్పటికే స్వామివారి పవిత్రలడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియోగించి అపవిత్రం చేశారనే అభియోగంపై ఉపముఖ్యమంత్రి దీక్ష చేపట్టిన విషయం విదితమే. దీక్ష విరమణకు తిరుమలకు చేరుకుంటున్నారు. ఆయన రాక కోసం టిటిడి అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు.

# హైందవం పట్ల ఇంత అపచారమా?

>> ఉంది. అయితే సనాతన ధర్మానికి, పవిత్రతకు భంగం కలిగినప్పుడు ఆ ధర్మాన్ని ఆచరిచే వాళ్లు మాట్లాడడం కూడా తప్పే అన్నట్లు చెబితే ఎలా..? ఇదే తప్పు ఓ మసీదుకు లేదా చర్చికి జరిగితే ఇలాగే మాట్లాడతారా? దేశంలో హిందువులకు ఏం జరిగినా సరే మాట్లాడే హక్కు లేదా..? మా హిందూ దేవతలను ఇష్టానుసారం వ్యంగ్యంగా మాట్లాడుతూ వారిపై రకరకాల జోకులు వేస్తుంటే మేము చూస్తూ ఊరుకోవాలా..మా మనోభవాలు దెబ్బతిన్న నోరు మూసుకొని ఉండాలా ఇదేనా మీరు చెబుతున్న సెక్యూలరిజం? మరో హీరో కార్తీ చేసిన విమర్శలను ఆయన తప్పుపట్టారు.సినిమా ఇండస్ట్రీ వారిని కూడా నేను వేడుకుంటున్నాను. సనాతన ధర్మానికి సంబంధించిన విషయాల్లో ఇష్టానుసారం జోకులు వేయడం దాన్ని మీమ్స్ చేయడం సరికాదు. నిన్న ఓసినిమా ఫంక్షన్‌లో కూడా ఇలాగే జోకులు వేస్తున్నారు. సీరియస్ అంశాలను ఎంతోమంది మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలను మాట్లాడే సమయంలో జాగ్రత్తగా మాట్లాడండి. వైవీ సుబ్బారెడ్డిని విచారణకు రమ్మంటే ఫైల్స్ రికార్డ్స్ అన్ని అడుగుతున్నారు. మీ హయాంలో తప్పు జరిగితే దానికి సంబంధించిన ఫైల్స్ మీకు ఇవ్వాలా? మీ హయాంలో ఇలాగే ఇచ్చారా? కరుణాకర్ రెడ్డి తిరుమలలో పెద్ద యాక్టింగ్ చేశారు. తిరుమలలో ఏదైనా అపచారం జరిగితే తమ కుటుంబాలు నాశనం అవుతాయిని ఆయనే శపథం చేశారు. మీ నాశనం మొదలైంది. మిగతాది పైన ఉన్న భగవంతుడే చూసుకుంటాడు. ఇంత పెద్ద అపచారం జరిగితే అప్పటి ఈవో ధర్మారెడ్డి గాయబ్ అయ్యారు. ఆయన ఎక్కడున్నారో కూడా తెలియదు. ఆయన హయాంలో తిరుమలను వ్యాపార, పర్యాటక కేంద్రంగా మార్చారు. ధర్మారెడ్డి కొడుకు చనిపోతే కనీసం 11 రోజులు కూడా ఆలయంలోకి వెళ్లకుండా ఉండలేకపోయారు. ఆగమశాస్త్రం పాటింటే తిరుమలలో ఆయన ఇష్టానుసారం ప్రవర్తించారు. హిందువులకు కూడా చేతులెత్తి మొక్కుతున్నాను. బయటకు రండి. సనాతన ధర్మ రక్షణ కోసం తుది వరకు పోరాడుతాను అవసరమైతే ప్రాణం కూడా ఇవ్వడానికి సిద్ధం. మనం పాటింటే మత ధర్మానికి విఘాతం కలిగినప్పుడు కచ్చితంగా ప్రశ్నించాల్సి న బాధ్యత మనపై ఉంది. సనాతన ధర్మాన్ని ఎంతో హుందాగా వచ్చే తరానికి అందించాల్సి న బాధ్యత కూడా మనపై ఉంది. మన మౌనం ధర్మ వినాశనానికి దారి కాకూడదన్నారు.ఇక కథానాయకుడు కార్తీ నిన్న హైదరాబాద్‌లో ఒక కార్యక్రమంలో లడ్డూ గురించి మాట్లాడటం ఇప్పుడు సమయం కాదని,ఇది సున్నితమైన అంశమంటూ వ్యాఖ్యానించారు.దీనిపై పవన్ అసంతృప్తి చెందడంలో మంగళవారం ఎక్స్‌వేదికగా కార్తీ తన వ్యాఖ్యలపై పవన్‌కు క్షమాపణ చెప్పారు.

**ముందు నా ట్వీట్ అర్ధం చేసుకోండి:** ఏపీ డీసీఎం పవన్ కల్యాణ్ తనపై చేసిన వ్యాఖ్యలపై ప్రకాశ్‌రాజు స్పందించారు.తాను చేసిన ట్వీట్‌ను తప్పుగా అర్ధం చేసుకున్నారన్నారు.ఆ విషయాన్ని ప్రకాశ్‌రాజ్ ఎక్స్ వేదికగా విడుదల చేసిన వీడియోలో ప్రస్తావించారు.ముందుగా తాను ఏమీ ట్వీట్ చేసానో అందులో విషయాన్ని అర్ధం చేసుకోవాలన్నారు.ప్రస్తుతం తాను విదేశాల్లో షూటింగ్‌లో ఉన్నానన్నారు.త్వరలో వచ్చి పవన్ వేసిన ప్రశ్నలన్నింటికి సమాధానం చెబుతానన్నారు.

# రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాజీనామా

>> రాజీనామాను ఆమోదిస్తున్నట్లు రాజ్యసభ చైర్మన్ మంగళవారం ప్రకటించారు.పదవి కాలం ఇంకా నాలుగేళ్ళు ఉండగానే ఆర్,కృష్ణయ్య రాజీనామా చేసారు.తెలంగాణాలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయని అందుకు ఎంపీ పదవి రాజీనామా చేసినట్లు ఆర్.కృష్ణయ్య తెలిపారు.తెలంగాణాలో బీసీ ఉద్యమాన్ని బలపర్చేందుకు తాను ఎంపీ పదవికి రాజీనామా చేసానన్నారు.తెలంగాణాలో బీసీలకు రాజ్యాధికారం రావడనికి సహకరించేందుకు ఏ పార్టీ ముందుకు వస్తే ఆ పార్టీతో కలిసి పనిచేస్తానన్నారు.టీజీ రాష్ట్రంలో బీసీలకు కాంగ్రెస్ న్యాయం చేయడం లేదన్నారు.ఇటీవలే వైకాంగ్రెస్‌కు చెందిన ఎంపీలు బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణలు రాజ్యసభ్యత్వాలకు రాజీనామా చేసారు.దీంతో రాజ్యసభలో 12 మంది సభ్యులున్న వైకాంగ్రెస్ పార్టీ సభ్యుల సంఖ్య9కి పడిపోయింది.కృష్ణయ్య రాజీనామా వైకాంగ్రెస్ పార్టీకి షాక్ లాంటింది.

# నలుగురు ఐఎఎస్‌లకు అదనపు బాధ్యతలు

>> ఎంటర్ ప్రైజెస్ శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కేటాయించారు. ఏపీ మార్క ఫెడ్ ఎండీ మనజీర్ జిలానీ సమూన్ కు స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్ అండ్ కమిషనర్ ఎస్. రామసుందర్ రెడ్డికి పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ ఎండీ దినేశ్ కుమార్ కు రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ సీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**వారం - వర్జ్యం**

తేది : 25-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అష్టమి మ.12.11
ఆరుద్ర రా.10.23
వర్జ్యం : ఉ.6.28-8.06
దు.11.43-12.31
రాహుకాలం - మ.12.00-1.30

**వార్తాఫలం**

**మేషం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి విదేశీపర్యటనలు వుంటాయి.

**వృషభం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. భూ వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** కొత్త పనులు చేపడతారు. మీ అంచనాలు, ఊహలు నిజమవుతాయి. వృత్తి-వ్యాపారాలు విస్తరిస్తారు.

**కర్కాటకం :** అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు. ఎంతోకాలంగాఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు.

**సింహం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కన్య :** ఉద్యోగులకు ఎదురైన ఒత్తిడులు సన్నిహితుల సాయంతో తొలగించుకొంటారు.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి. సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** తండ్రి నుండి కీలక సమా చారం అందుతుంది. ఇంటర్వ్యూలు, పోటీపరీక్షల యత్నాలు ముమ్మరంచేస్తారు.

**మకరం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. నూతన వ్యక్తులు పరిచయమై సహాయసహకారాలు అందిస్తారు.

**మీనం :** వృత్తి-వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు. ధన, వస్తు లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# త్వరలో ఆలయాలకు పాలకమండళ్లు

>> టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తిరుమలకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడం, మరింత సులభంగా సంతృప్తిగా స్వామివారి దర్శనం చేయించడం చూస్తున్నారని మంత్రి ఆనం అభినందించారు. లడ్డూలన్నీ నాణ్యతగా ఉన్నాయని, ఇప్పటికే ఆలయంలో పంచగవ్యప్రోక్షణ చేయడం జరిగిందన్నారు. భక్తుల్లో అపోహలు తొలగిపో యాయన్నారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒలు హరీంద్రనాథ్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకుడు కిరణ్‌దీక్షితులు మంత్రి ఆనంకు స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనం చేయించి వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఉక్రెయిన్ అధ్యక్షుడితో ప్రధాని మోడీ భేటీ

**న్యూయార్క్, సెప్టెంబర్ 24:** మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి 79వ సర్వసభ్య సమావేశంలో భాగంగా ప్రపంచ భవితపై శిఖరాగ్ర సదస్సులో ప్రధాని ప్రసంగించారు. అయితే దానికంటే ముందు ప్రధాని మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు స్వయంగా మోడీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో నెలకొన్న యుద్ధ వివాదాన్ని త్వరగా పరిష్కరించేందుకు ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి భారత్ మద్దతుగా ఉంటుందని మోడీ తెలిపారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 610329
2nd Prize Rs.7000/- 78324
3rd Prize Rs.3500/-
04144 10678 17938 27567 69311
72061 75258 78735 82597 94877
4th Prize Rs.200/-
0592 4813 5529 7090 7732
7752 7874 8350 9318 9969
5th Prize Rs.100/-
1032 1642 1998 3145 3647
4780 6635 7578 8695 9282
6th Prize Rs.50/-
0084 2131 4399 6330 7619 8991
0170 2462 4603 6369 7628 9033
0218 2532 4632 6658 7708 9066
0219 2611 4744 6713 7709 9177
0577 2803 4782 6746 7768 9197
0756 3015 4805 6758 7903 9291
0792 3090 4863 6930 7941 9399
0962 3197 4988 6960 8115 9427
1046 3221 5363 7005 8138 9521
1117 3579 5525 7058 8157 9550
1178 3736 5537 7120 8373 9603
1446 3788 5645 7122 8379 9653
1487 3806 5824 7210 8437 9740
1520 3866 5833 7214 8627 9820
1611 3934 6122 7254 8693 9876
2025 3959 6139 7277 8730
2127 4365 6324 7549 8818

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 223869
2nd Prize Rs.7000/- 05676
3rd Prize Rs.3500/-
39529 55230 60258 61527 62361
63141 66681 75877 78346 87752
4th Prize Rs.200/-
0252 1554 1943 1981 3500
7006 7600 7899 9617 9894
5th Prize Rs.100/-
0095 1135 1217 1662 2140
2731 4022 4068 4359 6208
6th Prize Rs.50/-
0007 2382 4081 5666 7172 8762
0022 2556 4116 5762 7327 8765
0288 2667 4206 5988 7344 8806
0373 2961 4272 6068 7368 8829
0388 3128 4282 6116 7544 8860
0491 3219 4324 6170 7682 8968
0539 3237 4534 6198 7709 9060
0954 3308 4674 6349 7768 9115
1486 3400 4717 6395 8165 9119
1501 3596 4828 6428 8390 9275
1574 3611 4930 6505 8395 9308
1637 3632 5200 6710 8525 9342
1748 3676 5356 6754 8539 9363
1895 3743 5490 6791 8573 9819
2124 3769 5526 6808 8664 9967
2129 3940 5560 6919 8751
2204 4027 5634 7020 8757

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 912839
2nd Prize Rs.7000/- 36977
3rd Prize Rs.3500/-
00693 04220 05651 15474 25051
71164 83791 84805 87437 94182
4th Prize Rs.200/-
0007 0397 0614 0902 1422
3491 7258 8006 8125 8986
5th Prize Rs.100/-
2706 3162 3189 4797 4853
5871 6022 7929 8702 9838
6th Prize Rs.50/-
0453 2161 4514 5795 7356 9079
0496 2181 4517 5845 7376 9133
0855 2217 4577 5914 7393 9135
1214 2257 4641 6003 7531 9164
1290 2278 4762 6414 7634 9167
1311 2354 4815 6450 7650 9251
1316 2415 4834 6461 7688 9418
1695 2940 4865 6548 7746 9473
1745 2996 4928 6584 7960 9475
1786 3004 5127 6657 8194 9480
1886 3168 5161 6743 8245 9541
1906 3422 5181 6999 8271 9600
1946 3443 5243 7069 8326 9667
2050 3802 5302 7072 8811 9723
2105 3862 5324 7193 8818 9943
2135 4008 5362 7266 8893
2137 4219 5672 7337 8895

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 695451
2nd Prize Rs.7000/- 68708
3rd Prize Rs.3500/-
06523 30339 36556 38814 51619
54628 60304 68302 72563 85912
4th Prize Rs.200/-
0621 1428 2307 2605 3234
3334 3455 5276 9530 9598
5th Prize Rs.100/-
0989 1534 2528 4332 6609
7703 7873 8454 9148 9349
6th Prize Rs.50/-
0075 1754 2938 4661 6263 8059
0151 1861 2999 4842 6271 8183
0345 1918 3075 4902 6320 8230
0517 1929 3156 4962 6422 8235
0538 1951 3273 5027 6442 8314
0570 1957 3480 5242 6634 8349
0826 2012 3572 5269 6849 8373
0930 2301 3582 5446 7094 8518
0964 2405 3705 5489 7184 8674
0985 2433 3747 5665 7244 8822
1015 2457 3867 5871 7273 8963
1023 2476 3965 5919 7552 9124
1028 2602 4106 5965 7731 9146
1258 2603 4210 6022 7759 9451
1477 2682 4267 6034 7983 9609
1630 2776 4285 6153 8033
1685 2877 4461 6240 8034

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 644293
2nd Prize Rs.7000/- 16651
3rd Prize Rs.3500/-
10060 35730 37015 50265 55985
62888 75600 76957 79463 95899
4th Prize Rs.200/-
1413 2478 4628 5889 6410
6725 7828 9307 9479 9514
5th Prize Rs.100/-
0522 1875 3217 4096 5220
5420 7282 7364 8619 8659
6th Prize Rs.50/-
0002 1897 3383 4974 7124 9003
0138 1976 3673 5003 7238 9042
0357 1990 3697 5225 7261 9063
0540 2021 3710 5302 7293 9175
0742 2259 3725 5303 7414 9306
0774 2348 3740 5328 7575 9313
0851 2362 3787 5355 7609 9318
0896 2476 3908 5374 7633 9394
1016 2508 4063 5421 7641 9448
1336 2547 4110 5669 7818 9471
1487 2569 4240 6104 7965 9511
1605 2579 4550 6172 8256 9719
1633 2899 4606 6291 8353 9728
1664 3072 4615 6297 8483 9789
1772 3344 4747 6490 8613 9794
1876 3375 4775 6824 8924
1877 3382 4903 6858 8968

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 948334
2nd Prize Rs.7000/- 93351
3rd Prize Rs.3500/-
05040 21424 31221 41691 43994
74041 82012 88269 94123 98383
4th Prize Rs.200/-
0972 1663 1867 2162 3908
5245 5438 7330 7828 8256
5th Prize Rs.100/-
0384 0860 1998 2843 4889
5941 6058 7251 7375 7570
6th Prize Rs.50/-
0017 1545 3564 5011 6833 8650
0055 1914 3690 5024 7126 8674
0178 2045 3750 5158 7161 8691
0202 2262 3782 5368 7235 8695
0211 2514 3801 5385 7356 8817
0340 2521 3917 5474 7571 9108
0442 2672 4030 5661 7631 9182
0482 2709 4079 5731 7826 9461
0492 2712 4205 5743 7847 9499
0505 2738 4295 5788 8010 9512
0523 2771 4310 6087 8246 9596
0815 2836 4436 6142 8425 9784
1069 2868 4469 6227 8468 9800
1178 3126 4488 6341 8517 9893
1347 3166 4782 6353 8546 9968
1388 3188 4963 6380 8555
1508 3416 4984 6390 8617

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/09/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 431995
2nd Prize Rs.7000/- 37748
3rd Prize Rs.3500/-
05306 10275 13316 30771 45734
47257 58462 87377 89169 97999
4th Prize Rs.200/-
0011 2311 4669 6115 6558
7220 7419 7595 7926 8800
5th Prize Rs.100/-
0467 2230 2544 3004 3829
6800 6897 7140 7581 8402
6th Prize Rs.50/-
0026 2113 3872 5679 6887 8469
0364 2122 3907 5812 6976 8520
0633 2217 3943 5915 7063 8572
0679 2349 4042 6049 7157 8885
0835 2399 4218 6065 7214 9002
0884 2441 4231 6124 7415 9014
0889 2582 4433 6173 7514 9262
0984 2809 4511 6219 7525 9284
1124 2831 4553 6237 7596 9423
1148 2853 4846 6271 7658 9599
1245 3078 4855 6273 7750 9700
1387 3300 4878 6300 7819 9897
1558 3482 4923 6423 7821 9900
1783 3780 5179 6454 7838 9924
1822 3817 5532 6610 8017 9947
2063 3819 5557 6704 8280
2074 3832 5660 6844 8364

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 337303
2nd Prize Rs.7000/- 29162
3rd Prize Rs.3500/-
05958 23648 26809 27511 56127
66400 76711 87786 89078 99261
4th Prize Rs.200/-
0270 0872 1229 1261 1304
1367 2174 5996 7444 8224
5th Prize Rs.100/-
0882 2833 3166 4575 5509
5644 6381 6494 9278 9488
6th Prize Rs.50/-
0138 2986 4185 5833 7837 8899
0267 3112 4269 5919 7915 8929
0328 3123 4270 5947 7921 9065
0575 3330 4316 6285 7958 9111
0597 3347 4360 6404 7989 9166
0675 3368 4649 6491 8065 9209
0890 3392 4665 6544 8154 9303
1182 3407 4689 6547 8248 9362
1649 3409 4694 6684 8256 9373
1849 3603 4800 6806 8281 9502
1876 3675 4906 7118 8288 9677
2336 3684 4933 7140 8320 9698
2552 3754 5036 7246 8361 9870
2562 3927 5594 7264 8714 9887
2722 3999 5629 7434 8760 9899
2896 4065 5675 7473 8811
2945 4083 5811 7626 8850

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 913137
2nd Prize Rs.7000/- 21557
3rd Prize Rs.3500/-
06569 14802 17622 51952 53929
55720 70406 79000 80757 88466
4th Prize Rs.200/-
0443 0657 1477 3086 3955
4190 4740 8731 8921 9231
5th Prize Rs.100/-
1715 2244 4120 4360 6118
6566 7465 7664 8184 8438
6th Prize Rs.50/-
0061 2139 3610 5701 7342 8557
0275 2234 3938 5854 7343 8634
0444 2257 3960 6076 7395 8652
0608 2279 4057 6215 7446 8776
0619 2388 4521 6312 7470 8930
0621 2681 4557 6321 7546 9067
0684 2796 4953 6330 7638 9094
0691 2800 5000 6360 7651 9166
0782 2874 5029 6380 7712 9276
0871 3048 5232 6398 7755 9342
0983 3183 5256 6405 7949 9419
1008 3192 5263 6661 8024 9483
1024 3264 5301 6677 8079 9522
1254 3400 5434 6737 8230 9533
1497 3411 5451 7133 8329 9751
1529 3515 5595 7225 8430
2100 3534 5682 7274 8453

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 792201
2nd Prize Rs.7000/- 95644
3rd Prize Rs.3500/-
12446 19721 25750 30906 30972
35614 79590 79995 84189 87690
4th Prize Rs.200/-
1815 2525 3382 3391 3785
5870 7096 7418 8268 9515
5th Prize Rs.100/-
0118 0913 1987 2110 4250
4625 6283 8517 8740 8993
6th Prize Rs.50/-
0004 1462 3355 5502 7563 9123
0030 1598 3693 5509 7642 9218
0189 1943 3814 5563 7777 9274
0206 1964 3928 5594 7882 9294
0282 2002 3989 5713 7935 9311
0378 2131 4238 6036 8008 9392
0477 2229 4299 6235 8042 9487
0540 2475 4341 6352 8068 9525
0558 2481 4361 6429 8130 9527
0593 2527 4757 6457 8252 9670
0982 2562 4831 6518 8845 9707
1228 2807 4873 6654 8921 9803
1248 2819 5123 6713 8977 9877
1287 2950 5185 6725 9009 9956
1321 2994 5237 6864 9026 9973
1458 3150 5363 7415 9028
1459 3185 5381 7458 9059

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 237580
2nd Prize Rs.7000/- 72309
3rd Prize Rs.3500/-
15354 15763 26949 37910 48434
59346 61197 72994 83763 94464
4th Prize Rs.200/-
1821 2108 2373 3267 4091
4952 5355 7141 7402 8480
5th Prize Rs.100/-
0546 1300 3015 3835 3902
4599 5198 7029 8093 9886
6th Prize Rs.50/-
0036 1476 2695 4285 6718 8111
0181 1487 2739 4478 6823 8318
0195 1523 2798 4596 6859 8390
0226 1539 3006 4820 6930 8506
0256 1779 3022 4865 6969 8611
0313 1793 3304 4880 7284 8684
0339 1865 3325 5154 7411 8717
0383 1944 3371 5318 7472 8861
0589 1969 3413 5339 7691 8864
0645 2085 3427 5604 7723 9193
0650 2216 3437 5865 7786 9235
0693 2344 3508 6118 7909 9406
0963 2374 3510 6285 7953 9736
0980 2410 3514 6326 7972 9760
1179 2420 3988 6330 8002 9903
1186 2489 3990 6343 8030
1390 2545 4063 6357 8051

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 469622
2nd Prize Rs.7000/- 36228
3rd Prize Rs.3500/-
14752 25528 36801 47302 58169
69411 71542 82450 93416 93861
4th Prize Rs.200/-
1075 1851 2127 3712 6337
6644 7044 8584 9090 9749
5th Prize Rs.100/-
0498 2932 3048 5849 6628
7629 8324 9069 9463 9802
6th Prize Rs.50/-
0060 2306 3772 4678 6646 8516
0100 2344 3785 4892 6941 8620
0211 2352 3899 4930 7003 8677
0454 2622 3905 4985 7196 8839
0500 2763 3910 5038 7211 8857
0642 2983 3982 5675 7801 8867
0681 2996 4043 5823 7807 8942
1022 3017 4073 5856 7846 9165
1028 3040 4138 5886 7938 9228
1058 3086 4216 5973 8000 9363
1462 3136 4241 5979 8034 9672
1538 3159 4317 6004 8292 9680
1664 3174 4320 6059 8317 9739
1788 3282 4491 6079 8339 9744
1802 3345 4539 6151 8390 9762
2137 3487 4632 6409 8455
2266 3504 4637 6425 8469

వార్త ఆదివారం అనుబంధం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం
fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

25-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 238 పేజీలు: 10+4 వెల: 6.50



సిద్దరామయ్య విచారణకు ఆమోదించిన హైకోర్టు 5లో
శ్రీలంక కొత్త ప్రధానిగా హరిణి అమరసూర్య


# ఆ ఎన్ఆర్ఐ కోటా మోసం

## ఎంబీబీఎస్ ప్రవేశ నిబంధనపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ఎంబీబీఎస్ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం ఇటీవల పంజాబ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్ఐ కోటా నిబంధనను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఆ కోటా మోసం తప్ప మరొకటి కాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. వైద్య కళాశాలల ప్రవేశాల్లో భాగంగా పంజాబ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్ఐ కోటా నిబంధనపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ఆర్ఐ అనే పదం పరిధిని విస్తృతం చేస్తూ పంజాబ్ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం నోటిఫికేషన్ ఇచ్చింది. ఎన్ఆర్ఐ బంధువులు కూడా ఈ కోటా కింద ఎంబీబీఎస్ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని అందులో పేర్కొంది. దీనిని పంజాబ్, హరియాణా హైకోర్టు తోసిపుచ్చింది. ఈ నిబంధన దుర్వినియోగానికి దారితీయొచ్చని వ్యాఖ్యానించింది. దీంతో భగవంత్ మన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా అదే పరిస్థితి ఎదురైంది. ప్రవేశాల సమయంలో ఎన్ఆర్ఐ దగ్గరి బంధువును కూడా పరిగణనలోనికి తీసుకుంటామని మీరు చెప్పున్నారు. ఆసలు అదేంటి ఇదంతా ఆదాయం పొందే వ్యూహం అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరో న్యాయమూర్తి జస్టిస్ జేబీ పార్థివాలా కూడా హైకోర్టు తీర్పును సమర్థించారు. ఈ ఎన్ఆర్ఐ కోటా బిజినెస్‌ను మనం ఆపివేయాలి. ఇది పూర్తిగా మోసం, మీరు చెప్పున్న అభ్యర్థితో పోల్చుకుంటే మూడు రెట్లు ఎక్కువ మార్కులు వచ్చిన వారికి అడ్మిషన్ దొరకదు. సదరు అభ్యర్థులంతా భారతీయులే. కానీ, వారు కేవలం ఎన్ఆర్ఐకు బంధువులు అంటూ సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ నిబంధనను తప్పుపట్టింది. చట్టవిరుద్ధమైన వాటిని కోర్టు నిస్సంకోచంగా తోసిపుచ్చుతుందని పేర్కొంది. పంజాబ్‌లోని మెడికల్, డెంటల్ కళాశాలల్లో 185 ఎన్ఆర్ఐ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# నామినేటెడ్ తాయిలాలు!

## పలువురికి కీలక పదవులు

ఆర్టీసీ బోర్డు చైర్మన్‌గా టీడీపి మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ,

బిజెపినేత లంక దినకరణ్‌కు 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్

జనసేనకు చెందిన తోట మెహర్ సీతారామ సుధీర్‌కు పౌరసరఫరాలశాఖ చైర్మన్

ఏపీ టిడ్కో చైర్మన్‌గా వేములపాటి అజయ్‌కుమార్

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నమాట నిలబెట్టుకున్నారు. ఇటీవల ప్రకటించినట్లుగానే ఆయన ఎన్‌డీఏ మిత్ర పక్ష కూటమిలోని కూటమి పక్ష పార్టీలో కీలకంగా వ్యవహరించిన వారికి, పలువురు కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులు ఇచ్చారు, ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. ఈ జాబితాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రభుత్వం చోటు కల్పించింది. టీడీపీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ జాబితాలో పెద్దపీట వేసారు. యువతకు ప్రాధాన్యం కల్పించారు. 11 మంది క్లస్టర్ ఇన్‌చార్జీలు, ఆరుగురు యూనిట్ ఇన్‌చార్జీలకు పదవులు దక్కాయి, ఓ క్లస్టర్ ఇన్‌చార్జ్‌కు చైర్మన్ పదవి వరించింది. 20 కార్పోరేషన్లుకు చైర్మన్లు, సభ్యులను నియమించింది, ఈ నియామకాల్లో టీడీపీ, జనసేన, భారతీయ జనతాపార్టీ నేతలకు ప్రాధాన్యం కల్పించారు. టీడీపీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ జాబితాలో పెద్దపీట వేసారు. యువతకు ప్రాధాన్యం కల్పించారు. 11 మంది క్లస్టర్ ఇన్‌చార్జీలు, ఆరుగురు యూనిట్ ఇన్‌చార్జీలకు పదవులు దక్కాయి, ఓ క్లస్టర్ ఇన్‌చార్జ్‌కు చైర్మన్ పదవి వరించిందిను ప్రభుత్వం నియమించింది. టీడీపీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ జాబితాలో పెద్దపీట వేసారు. యువతకు ప్రాధాన్యం కల్పిం చారు. 11 మంది క్లస్టర్ ఇన్‌చార్జీలు, ఆరుగురు యూనిట్ ఇన్‌చార్జీలకు పదవులు దక్కాయి, ఓ క్లస్టర్ ఇన్‌చార్జ్‌కు చైర్మన్ పదవి వరించింది. వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, >>2

# ఆర్టీజీ ద్వారా సత్వర సేవలు

పౌరసేవలు సులభతరం, పాలనలో వేగం

విపత్తులవేళ 'రియల్‌టైం గవర్నెన్స్' ద్వారా సమర్థపాలన

వెళ్లిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పించేయత్నం

100 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్టు రూపొందించి అమలు చేశాం: సిఎం చంద్రబాబు

రియల్‌టైం గవర్నన్స్ కేంద్రాన్ని సందర్శించిన సిఎం



మంగళవానం రియల్ టైం గవర్నెన్స్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పాలన వేగవంతంగా చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రియల్‌టైం గవర్నెన్స్ ద్వారా ప్రజలకు పూర్తి స్థాయి సేవలను అందిస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం తప్పిదాలను సరిదిద్దుకుంటూ ముందడుగులు వేస్తోందన్నారు. అత్యంత శక్తివంతంగా వరదలను తట్టుకుని, విజయవాడను ముంపునుంచి సాధారణ స్థితికి తీసుకుని వచ్చామన్నారు. ప్రభుత్వం ప్రతి వ్యవస్థను సద్వినియోగం చేస్తోందన్నారు సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ఉన్న రియల్ టైం గవర్నెన్స్ సెంటర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ రియల్ టైం గవర్నెన్స్ సెంటర్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం ఈ వ్యవస్థను పూర్తిగా పక్కన పెట్టింది. 2024లో ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టిన తరువాత తొలి సారి మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్టీజీ సెంటర్‌ను సందర్శించారు. ప్రస్తుతం ఈ కేంద్ర పనితీరును సమీక్షించారు. అనంతరం కంట్రోల్ కేంద్రంలో సమావేశం అయ్యారు. ఆర్టీజీ ద్వారా పౌరసేవలను సులభతరం చేయడం పాలనలో వేగం పెంచడంపై అధికారులతో చర్చించారు. సీఎం మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన మాస్టర్ డాటాను ఆర్టీజీ కేంద్రంగా అన్ని శాఖలు ఉపయోగించుకునిసత్వర సేవలు అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలి. ఆదార్, వాక్సినేషన్ డాటా, స్కూల్ అడ్మిషన్ , రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు, మ్యారేజ్ సర్టిఫికేట్, ఇతర సర్టిఫికెట్ల వంటి కార్యక్రమాలు ప్రజలకు ఆటోమేటిగ్ గా అందేలా పాలసీలు రూపొందించి అమలు చేయాలి. పారిశుద్యం ట్రాఫిక్, ప్రమాదాలు, నేరాలు, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు పంట కాలువల నిర్వహణ అగ్రికల్చర్, వరదలు, భారీ వర్షాలు, విపత్తులు డిజాస్టర్ మేనేజ్మెంట్ వంటి అంశాల్లో రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ఎలా పనిచేయవచ్చో అనే అంశంలో ప్రణాళిక సిద్ధం చేయాలి అని ముఖ్యమంత్రి సూచించారు. సీసీ టీవీ కెమేరాలు డ్రోన్లు వంటివాటిద్వారా డాటా విశ్లేషణ, ప్రభుత్వ సేవల అందజేత రియల్ టైంలో సమస్యలపై ప్రభుత్వం స్పందించే విధానం అందుబాటులోకి వస్తే ప్రజలకు సత్వర సాయం అందుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రియల్ టైం గవర్నెన్ ద్వారా పౌర సేవలు, ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టడంపై 100 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్ట్ సిద్ధం చేసి అమలు చేసామన్నారు. సుపరిపాలనకు తొలిరోజు >>2



## 'సిట్'చీఫ్‌గా ఐజి సర్వశ్రేష్ఠ

### తిరుమల లడ్డూ కల్తీ వివాదం

**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిపై విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని ప్రభుత్వ నియమించింది. ఈ సిట్‌లో విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో పాటు మరి కొందరు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు ఉండనున్నారు.



## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాజీనామా

**విజయవాడ, సెప్టెంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ నుంచి వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజ్యసభకు ఎన్నికయిన బిసి నాయకుడు ఆర్,కృష్ణయ్య ఆ పార్టీకి రాజీనామా చేసారు. ఆయన తన రాజీ నామా లేఖను రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు అందజేసారు. కృష్ణయ్య >>2

## నలుగురు ఐఎఎస్‌లకు అదనపు బాధ్యతలు

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో నలుగురు ఐఏఎస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్‌కు పబ్లిక్ >>2

# త్వరలో ఆలయాలకు పాలకమండళ్లు

శ్రీవారి నైవేద్యప్రసాదాలు స్వచ్ఛంగా ఉండాలి

పవిత్రమైన ఆలోచనలతో అంతామంచి జరగాలని వేడుకున్నా

తిరుమలలో మంత్రి రామ నారాయణ రెడ్డి



మంగళవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి జ్ఞాపికను అందచేస్తున్న టిటిడి అధికారులు

**తిరుమల,సెప్టెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానంతో బాటు రాష్ట్రంలోని 27వేల దేవాలయాలకు పాలకమండళ్ళు నియమిస్తామని రాష్ట్రదేవదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటించారు. తిరు మల లడ్డూపవిత్రత కాపాడుతూ నాణ్యతను పెంచేలా అధికారులు చూస్తున్నారన్నారు. ఇప్పటికే ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా తగిన విధంగా స్పందించారన్నారు. కలియుగప్రత్యక్ష దైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి సమర్పించే నైవేద్యప్రసాదాలతోబాటు పవిత్రమైన లడ్డూలు స్వచ్ఛతగా ఉండాలని మంత్రి రామనారాయణరెడ్డి ఉద్ఘా టించారు. ఆలయంలోపల స్వామివారికి సమర్పించే నైవేద్య అన్నప్రసాదాలు, భక్తులకు అందించే ప్రసాదాలు కూడా నాణ్యతతో శుచిగా ఉండాలని సూచించారు. తిరుమల ఆలయంలో ఏ ఒక్కటి తేడా ఉన్నా ఇకపై సహించేదిలేదని ముఖ్యమంత్రి ఇప్పటికే హెచ్చరించారని మంత్రి తెలిపారు. ఇప్పటికే స్వామివారి లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వినియోగంపై ప్రభుత్వం తగిన విధంగా స్పందించి, టిటిడి నుండి సమాచారం తీసుకుని చర్యలు తీసుకుంటుందన్నారు. లడ్డూలకు కల్తీనెయ్యి వినియోగంపై ముఖ్యమంత్రి "సిట్"ఏర్పాటు చేశారని, అది అమలులోకి రాగానే పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందన్నారు. ఇంతవరకు ఎక్కడ ఏమి జరింగదని, గత టిటిడి ధర్మకర్తలమండళ్ళ పనితీరుపై విచారణ ఉంటుందన్నారు. తిరుమలలో దేవదేవునికి జరగనున్న బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు, సౌకర్యాలపై టిటిడి అధికారులతో సమీక్షించానన్నారు. ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా వేగవంతం చేయాలని సూచించానన్నారు. తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రమని, హిందువులు ప్రతి నిత్యం శ్రీవేంకటేశ్వరస్వామిని ఆరాధించి స్వామివారి ఆశీస్సులకోసం వస్తుంటారన్నారు. రానున్న అక్టోబర్ 4వతేదీ నుండి 12వరకు జరగనున్న తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని స్వామివారిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించడానికి వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అన్ని విధాలా మంచి జరగాలని ఆకాంక్షించానన్నారు. దేవదేవుని ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ప్రజలందరికీ, ప్రతి ఒక్కరికీ సౌభాగ్యాలను కలగజేయాలని, స్వామివారి దీవెనలు ఉండాలని కోరానన్నారు. స్వామివారిపై ప్రగాఢ విశ్వాసంతో మంగళవారం తిరుమలకు చేరుకుని బ్రహ్మోత్సవాలపై అధికారులతో సమీక్షించి, స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. >>2

# 'అనంత' జిల్లాలో రథం దగ్ధం

## సమగ్ర దర్యాప్తునకు సిఎం ఆదేశం

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం జిల్లాలో రథం దగ్ధం ఘటనపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. కనేకల్ మండలం హనకనహాల్‌లో అర్ధరాత్రి ఆలయ రథం దగ్ధమైంది. ఈ ఘటనను చంద్రబాబు ఖండించారు. అధికారులతో మాట్లాడి ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ఆగంతకులు నిప్పు పెట్టడంతో రథం కాలిపోయినట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని సీఎం ఆదేశించారు. వెంటనే ఘటనాస్థలికి వెళ్లి విచారణ చేయాలని కలెక్టర్ ఎస్పీని కోరారు. దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలన్నారు.

# 3రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం కారణంగా మరో మూడు రోజుల్లో ఏపీలో విస్తారంగా వర్షాలుకురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఏపీలోని రాయలసీమ , కోస్తా ఆంధ్రాప్రాంతాల్లో భారీ వర్షాలు ఉంటాయని తెలిపింది. వైజాగ్ , శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల్లో కూడా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఇదేగనక జరిగితే రాగల మూడు రోజుల్లో అల్పపీడన ప్రభావంతో తెలంగాణ, ఏపీల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబరు 25 నుంచిర ర27 వరకు కోస్తాంధ్రా, వైజాగ్, శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల్లోసాయంత్రం వేళల్లో, అర్ధరాత్రి , తెల్లవారు జాముల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ అల్పపీడన ప్రభావంతో ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరిస్తోంది.

## అక్టోబరు 3 నుంచి టెట్ పరీక్షలు

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో టెట్ పరీక్షలకు రంగం సిద్ధమైంది. అక్టోబరు 3 నుంచి 21 వరకు రాష్ట్రంలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో అక్టోబరు 11,12 తేదీల్లో మినహా మిగతా తేదీల్లో టెట్ పరీక్షలు ఉంటాయని వెల్లడించింది. టెట్ పరీక్షకు 4,27,300 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు పాఠశాల విద్యాశాఖ తెలిపింది. సెప్టెంబరు 22 నుంచి టెట్ అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేస్తున్నట్లు పేర్కొంది. ఎస్ఇఎపి. జీఓవి.ఇన్ వెబ్ పోర్టల్ లో టెట్ హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. నిన్నటినుంచి ఇవాల్టివరకు 284309 మంది హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని వివరించింది. వివరాలకు 93988 10958, 62817 04160, 81219 47387నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని పాఠశాల విద్యాశాఖ సూచించింది.



మంగళవారం దుర్గమ్మ ఆలయం వద్ద మెట్లను శుద్ధి చేస్తున్న డి.సిఎం పవన్‌కళ్యాణ్

# దుర్గమ్మ ఆలయ మెట్లు శుద్ధి చేసిన పవన్

## ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా మెట్ల పూజ

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపైకి నడక మార్గంలో వెళ్ళే మెట్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం శుద్ధి చేశారు. తిరుమల ఆలయంలో జరిగిన లడ్డూ కల్తీ ఘటనకు స్పందనగా ఆయన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా 3వ రోజున దుర్గమ్మ ఆలయ మెట్లను కడిగారు. అనంతరం మెట్లకు పసుపు రాసి కుంకుమబొట్లు పెడుతూ >>2

# హైందవం పట్ల ఇంత అపచారమా?

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం

సనాతన ధర్మరక్షణ కోసం తుదిదాకా పోరాడుతా

క్షమాపణలు చెప్పిన కార్తి

తన కామెంట్ సరిగా చదవాలన్న ప్రకాష్‌రాజ్

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** హైందవ ధర్మం పట్ల అపచారం చేయడమే కాకుండా అమానవీయంగా మాట్లాడటం సరికాదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం వ్యాఖ్యానించారు. మంగళశారం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అపవిత్రం అయిందని మేము మాట్లాడితే హైకోర్టు ఏజీపీగా పని చేసిన పొన్నవోలు సుధాకర్ రెడ్డి మదం ఎక్కిన మాట్లాడుతున్నారు. పంది కొవ్వు చాలా ఎక్కువ ధర ఉంటుందని దాన్ని సాధారణ నెయ్యిలో ఎలా కలుపుతారు అంటూ పొన్నవోలు సుధాకర్ రెడ్డి చాలా అవహేళన చేసి మాట్లాడుతున్నారు. ఆయన కూడా హిందువే. హిందూ ధర్మం పాటించే ప్రజలు ఎంత పవిత్రంగా భావించే లడ్డుకి అపచారం జరిగితే సాటి హిందువుగా ఇలాంటి మాటలు మాట్లా డడం దారుణం, భక్తుల మనోభావాలను మరింత దెబ్బ కొట్టేలా ఈ మాటలు ఉన్నాయి. సినీ నటుడు ప్రకాష్ రాజ్ నాకు మంచి మిత్రుడు ఆయనపై ఎనలేని గౌరవం >>2

వార్త

శ్రమతో సంపాదించిన సంపదను అనుభవించడమంత మాధుర్యం మరొకటి లేదు. శ్రమించే వారున్నచోటే సంపద ఉంటుంది.

-గోథే

# ముంచుకొస్తున్న మాదకద్రవ్యాల ముప్పు

చేయబోయే పని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడంనైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం.మానవజాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలనేది పాలకులతో సహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు పదేపదే చెబుతున్నారు. దీన్ని ఎలా నిరోధించాలో తెలియందికాదు. కానీ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా మత్తు సామ్రాజ్యం విస్తరిస్తుంది. అంతర్జాతీయంగా హెరాయిన్ వాడకం దాదాపు రెండువేల టన్నులకు మించిపోయిందంటే పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు.మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్దమార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటి ఎనభైలక్షల మంది మైనర్లు మత్తు పదార్థాలకు అలవాటుపడినట్లు కేంద్ర అధ్యయనంలోనే న్యాయస్థానాల ఆదేశాలమేరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో పదహారు కోట్లమందికిపైగా మద్యానికి అలవాటుపడ్డారని, మూడుకోట్ల పది లక్షల మంది గంజాయి తాగుతున్నారని మరో రెండు కోట్ల అరవైలక్షల మందికి పైగా డ్రగ్స్‌కు అలవాటుపడ్డారని వెలుగుచూసింది. మారుతున్న జీవన విధానం,అధికమొత్తంలో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, ఇంకొన్ని రెస్టారెంట్లు, పబ్బులు, క్లబ్బులు చివరకు విద్యాలయాలు, నగర శివారులలోని పారిశ్రామిక వాడల దాకా వ్యాపించిన ఈదుస్సంస్కృతి జాతి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీన్ని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు.పట్టుబడిన కేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. జైళ్లకు వెళ్లినవారు తిరిగివచ్చి మళ్లీమళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. కేసులను సమర్థవంతంగా దర్యాప్తుచేసి తిరుగులేని సాక్ష్యాలు, రికార్డులతో న్యాయస్థానాల ముందు దర్యాప్తు అధికారులు రుజువు చేయలేకపోతున్నారు. కేసులను నమోదు చేసే సమయంలో ఉన్న శ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తులో అధికారులకు ఉండడంలేదనే వాదన తోసిపుచ్చలేం. యువతను నిర్వీర్యం చేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తుమందును నిర్మూలించేందుకు ఎన్నో దేశాలు పకడ్బందీ వ్యూహాలతో, పదునైన చట్టాలతో అడుగులు ముందుకు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, థాయిలాండ్, సౌదీఅరేబియా, కంబోడియా, ఇండోనేషియా, ఉత్తరకొరియా తదితర దేశాలు మత్తు మందుల నేరాల్లో మరణశిక్ష వేయడానికి కూడా వెనుకాడడం లేదు.ఫిలిప్పీన్స్‌లోనైతే ఒకసారి ఆ పాలకులు మరో అడుగు ముందుకువేసి మత్తుమందుల వ్యాపారంలో భాగస్వాములైనవారిని కాల్చిచంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందుల నియంత్రణ, నిరోధించేందుకుయేటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాయి. ఇలా ఎన్నో దేశాలు రకరకాల వ్యూహాలతో ఈ మత్తుపై యుద్ధాన్నే ప్రకటిస్తుంటే మనదేశంలో ఏదోనామమాత్రపు కేసులతో చేతులు దులుపుకుంటున్నారు.మొత్తం మీద ఈ మాదక ద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను కూడా ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గంజాయితో తయారు చేసిన చాక్లెట్లను పిల్లలకు అమ్ముతూ పట్టుబడ్డారు. ఈ చాక్లెట్లు తిన్న పిల్లలు వెకిలి, వింత చేష్టలతో వ్యవహరిస్తుండడంతో ఆ ఉపాధ్యాయులు పోలీసుల దృష్టికి తీసుకురావడంతో బయటపడిన సందర్భాలెన్నో ఉన్నాయి. మాదకద్రవ్యాల వినియోగంతో జరుగుతున్న అరిష్టం అంతా ఇంతాకాదు. కోట్లాదిమంది చితికిపోతున్నారు. అనేక ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. దీనికి తోడు ఉగ్రవాదులకు కూడా ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసుల దర్యాప్తులోనే బయటపడింది. ఆ మత్తులో ఉన్నప్పుడు వారు ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. ఆ మధ్య తమిళనాడులో మత్తులో ఐదుగురు పిల్లలను, భార్యను గొడ్డలితో ముక్కలు ముక్కలుగా నరికిన సంఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. కుటుంబ మొత్తాన్నిచంపిన పిదప మత్తు దిగిన తర్వాత చేసిన ఘోరాన్ని చూసి ఆ వ్యక్తి కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. మరొక యువకుడు మాదకద్రవ్యాల మత్తులో కన్నతండ్రినే కిరాతకంగా నరికిచంపాడు. ఇలాంటి సంఘటనలు ఒకటి, రెండు కాదు. దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. నగరాల శివార్లలో జరుగుతున్న రేవ్ పార్టీల్లో అధికశాతం యువతీ యువకులు ఈ మత్తులో జోగుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడుతున్నాయి. దర్యాప్తుల్లోని డొల్లతనంతో వీగిపోతున్న కేసులే మళ్లీ మళ్లీ ఈ వ్యసనం విస్తరించడానికి దోహదపడుతున్నాయి. ఏదో రకంగా శిక్షల నుండి తప్పించుకోవచ్చనే నమ్మకం పెరిగిపోతున్నది. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. డ్రగ్స్‌వినియోగంలో కానీ,వ్యాపారంలో కానీ పట్టుబడితేజీవిత కాలం జైళ్లలోనే మగ్గిపోవాలనే భయం నేరస్తుల్లో ఏర్పడాలి. జాతి భవిష్యత్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్న మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది.

అనుభవమనేది మనకున్న ఒకే ఒక్క గురువు. మనం జీవితాంతం ఎన్నో విషయాల గూర్చి మాట్లాడవచ్చు. కానీ ఒక సత్యమైన విషయాన్ని అనుభవించేంతవరకు అది అర్థం కాదు.



స్వామి వివేకానంద

విజ్ఞానం సాధించువారు ధన్యులు. బంగారాన్ని సంపాదించడం కంటే విజ్ఞానం సంపాదించడం మంచిది.



రవీంద్రనాథ్ ఠాగూర్

# హైడ్రా సమన్యాయం సాధిస్తుందా?

**సమస్య ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ రకరకాల ప్రకటనలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు మరింత గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికే నిర్మాణాలు కూల్చివేసిన కుటుంబాలు రోడ్డున పడితే, కొన్ని సంవత్సరాల క్రితమే అన్ని అనుమతులతో గృహాలు నిర్మించుకొని ప్రభుత్వానికి అన్నిరకాల పన్నులను నేటికీ సక్రమంగా చెల్లిస్తున్న కుటుంబాలు ఏ రోజున తమ ఇళ్లపై బుల్డోజర్స్ వస్తాయో తెలియని మానసిక ఆందోళనతో కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్న మరికొన్ని కుటుంబాలు. ఇలా ఇబ్బందులు అన్ని కుటుంబాలకి మాట భరోసానే కాకుండా కూల్చివేత సమయం నాటికే, చేతికి ప్రత్యామ్నాయాన్ని అందించినట్లయితే వారిలో కొంతలో కొంతయినా ఊరట లభిస్తుంది.**

సక్రమంగా అక్రమార్కుల భరతం పడుతూ,చెరువులను పునరుద్ధరించడం, కుంటలు, నాళాలను సరి చేయడం అత్యంత కీలకమైనది.కానీ అక్రమ నిర్మాణాల తొలగింపులో సమతుల్యత లోపించి పేద ప్రజలపైన ఉక్కుపాదం మోపినట్లుగా కొన్ని ఘటనలు కనిపిస్తుండటం బాధాకరం.గతకొన్ని రోజుల క్రితం దుర్గంచెరువు పరిసర ప్రాంతాలలో ఎఫ్టిఎల్, బఫర్‌జోన్లు ఉన్నాయని మార్కింగ్ చేసిన తర్వాత నెలరోజుల సమయం ఇవ్వడం, మరికొన్ని ప్రాంతాలలో ఒకరోజు మాత్రం సమయం ఇవ్వడం,మరికొన్ని ప్రాంతాలలో ఆక్షణమే చెప్పినేరుగా కూల్చివేతలు చేయడం వివక్షతకు నిదర్శనంగా కనపడుతుంది. దుర్గం చెరువు ప్రాంతంలో ముఖ్యమంత్రి సోదరుడు నివాసాన్ని కూడా హైడ్రా అధికారులు మార్కింగ్ చేయడం తర్వాత ఆయా ప్రాంతాల ప్రతినిధులు కోర్టును సంప్రదించడంతో నేడు కోర్టు స్టేకూడా విధించడం గమనించవచ్చు. గృహాలు కూల్చివేస్తున్న సందర్భంలో వాటిలో ఉన్న యంత్రాలు, కుటుంబ సామాగ్రిని తీసుకోవడానికి సైతం కనీస సమయాన్ని ఇవ్వకుండా కూల్చివేయడంతో ఆ కుటుంబాలన్నీ మానసికంగా ఎంతో వేదన చెందుతున్నాయి. ఆనాడు ప్రభుత్వ పెద్దలు, అధికారులతో అనుమతులను ఇచ్చి, సంవత్సరాలు కొనసాగించి,నేడు ఆగమేఘాల మీదకూల్చివేస్తుండటంతో ఆ కుటుంబాలన్నీ రోడ్డున పడిపోయి ఆందోళన చెందుతున్నారు. హైడ్రా ఎఫ్టిఎల్, చెరువుల పరిధిలో వివరిస్తూ వెబ్‌సైట్లో పేర్కొనప్పటికీ నేటికీ ఆయా భూములలో అమ్మకాలు కొనుగోలు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ శాఖ ఎటువంటి పరిమితులు విధించకపోవడంతో కొంతమంది అమాయకులు ఆ బారిన కూడా పడుతున్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో నిషేధంలేకుండా ఉండటంతో రిజిస్ట్రేషన్ ఆఫీసులో నేడు కూడా వాటిని రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా సామాన్యులు కొంత మందితమకు తెలియకుండానే ఇలాంటి ఆస్తులు కొనుక్కున్న అతి కొద్ది రోజుల్లోనే హైడ్రా వచ్చి కూల్చివేతలు చేస్తుండటం కూడా ఆందోళన కలిగిస్తుంది. ప్రభుత్వం తక్షణమే ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న సర్వే నెంబర్ల ప్రకారం ఆ నివాసాలు అన్నింటిని రిజిస్ట్రేషన్లు తక్షణం నిలిపివేయాలి. అంతేకాకుండా ప్రతి రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఆయా సర్వేనెంబర్ల ఆస్తుల వివరాలను కూడా తెలియచేసినట్లయితే, మరింత మంది మోసపోకుండా జాగ్రత్త పడడానికి అవకాశం ఉంటుంది.ఇలా కొన్ని సంవత్సరాల క్రితం అమ్ముకున్నటువంటి బిల్డర్లు,భూయజమానుల నుంచి కూడా ఎంతో కొంత నష్టపరిహారాన్ని బాధితులకు అందించే విధంగా కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. అంతేకాకుండా ఎఫ్టిఎల్, బఫర్‌జోన్లలో లీజుకు తీసుకొని లక్ష రూపాయల పెట్టుబడిపెట్టి నిర్మాణం చేసుకున్న వారికి కూడా కనీస సమయాన్నిఇచ్చి, లీజు రుసుము ఆయా కిరాయిదారులకు వచ్చే విధంగాను, నష్టపోయిన ఆస్తికి కొంత పరిహారాన్ని సైతం వారికి అందించినట్లయితే అమాయకులపైన భారం కాస్త తగ్గుతుంది. ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్లో అన్ని రకాల అనుమతులు తీసుకొని గృహాలు నిర్మించుకున్న కుటుంబాలు లక్షల రూపాయలు రిజిస్ట్రేషన్‌ల రూపంలో ప్రభుత్వానికి కట్టడం జరిగింది.ఈ రోజు అవినీతికి పాల్పడి అడ్డదారుల్లో అనుమతులు ఇచ్చిన అధికారులు నష్టపోతుంది లేదు, అదే విధంగా బిల్డర్లు కట్టి అధిక లాభాలు పొందివారు నష్టపోవడం లేదు. రిజిస్ట్రేషన్‌ల రూపంలో ఆదాయాన్ని పొందిన ప్రభుత్వం నష్టపోవడం లేదు.బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు పోటీపడి మరీ లోన్లు ఇచ్చి, నేడు చెరువుల పరిరక్షణ పేరుతో ఆ నష్టంమొత్తం సామాన్య ప్రజలకు అంటగట్టారు. ఇన్ని వ్యవస్థలు నిమ్మకు నీరెత్తినట్టు సంవత్స

చిట్టెడి కృష్ణారెడ్డి




రాలుగా కళ్లుమూసుకొని, నేడు నష్టాన్ని మాత్రం కేవలం సామాన్య సగటు కుటుంబాలు మాత్రమే భరించాలనడం ఎంతవరకు న్యాయం? కొంతమంది నిరాశ్రయులకు డబుల్ బెడ్ రూమ్‌లకు ప్రాధాన్యత ఇస్తామని చెపుతున్నప్పటికీ అది ఏనాటికీ వస్తుంది. ఆ గృహాలకు ఎవరు ఎవరు అర్హులు? ఆ అర్హులను ఏ ప్రాతిపదికన గుర్తించి వారికి కేటాయిస్తారు అనే విషయంలో స్పష్టత లేక గందరగోళ పరిస్థితి ఏర్పడింది. నేటికీ ఒక నిర్దిష్టమైన ఆలోచన కానీ, ప్రణాళిక కానీ లేకపోవడం, పేదవాడి గుండెను మరింత ఇబ్బంది పెడుతుంది. ఇప్పటికే నిర్మాణాలు పూర్తయి వాటిలో కొన్ని రోజులుగా నివాసం ఉంటున్నట్లయితే వాటిని కూల్చివేయం అనే ప్రకటన చేయడం జరిగింది. దీనితో ఇప్పటికే నిర్మాణంలో ఉన్న గృహాలను వేగవంతంగా పూర్తిచేసి, ఆ ఇంట్లోకి ప్రవేశిస్తున్నవారు కొంత మంది అయితే, మరికొంత మందిగృహ నిర్మాణం పూర్తికాకపోయినా వాటిల్లో వెళ్లి నివాసం కొనసాగిస్తున్నారు. కాబట్టి ఇప్పటికే నిర్మాణం పూర్తయి నివాసం ఉంటున్న కుటుంబాలు ఎంత కాలంనుంచి వాటిలో నివసిస్తే ఈ పరిధిలోకి వస్తారో ఇలాంటి అంశాలపైన కూడా స్పష్టత తీసుకురావాల్సిన అవసరం ఉన్నది. ఇలాంటివారికి రేపటి భవిష్యత్తులో ఈ నిర్మాణాలకు ఎటువంటి ఇబ్బంది కలిగించమని పూర్తిస్థాయిలో స్పష్టమైన హామీని హైడ్రా ఇవ్వగలుగుతుందా? అంతేకాదు ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన గృహాలను కూల్చివేయకపోతే నాళాలు, చెరువులు బఫర్ జోన్లను ఏ విధంగా కాపాడుతారో కూడా ప్రజలకు అర్థమయ్యే విధంగా ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. సమస్య ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ రకరకాల ప్రకటనలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు మరింత గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికే నిర్మాణాలు కూల్చివేసిన కుటుంబాలు రోడ్డున పడితే కొన్ని సంవత్సరాల క్రితమే అన్ని అనుమతులతో గృహాలు నిర్మించుకొని ప్రభుత్వానికి అన్ని రకాల పన్నులను నేటికీ సక్రమంగా చెల్లిస్తున్న కుటుంబాలు ఏ రోజున తమ ఇళ్లపై బుల్డోజర్స్ వస్తాయోతెలియని మానసిక ఆందోళనతో కంటి మీద కునుకులేకుండా గడుపుతున్న మరికొన్ని కుటుంబాలు. ఇలా ఇబ్బందులు అన్ని కుటుంబాలకి మాట భరోసానే కాకుండా కూల్చివేత సమయం నాటికే, చేతికి ప్రత్యామ్నాయాన్ని అందించినట్లయితే వారిలో కొంతలో కొంతనైనా ఊరట లభిస్తుంది. నగరాలలో అభివృద్ధి కేంద్రీకృతమై జనవాస కేంద్రాలు అత్యధికంగా ఉన్నచోట చెరువులను, నాళాలను ఏవిధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వాటి వైశాల్యాలను తగ్గించి, ప్రత్యామ్నాయంగా పట్టణాలకుశివారు ప్రాంతాలలో అవసరమైనటువంటి చెరువులు కుంటలను అభివృద్ధి చేసే ప్రణాళికలను కూడా చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ఎన్నో సంవత్సరాలు కొంత మంది కొన్ని తరాలు కూడబెట్టిన సంపాదనతో ఏర్పరుచుకున్న ఆ చిన్న గృహాన్ని నేడుకూల్చివేస్తుంటే గుండెలు పగిలేలా రోధిస్తున్న కుటుంబాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఆల్రెడీ నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయనప్పుడు కేవలం నిర్మాణంలో ఉన్న వాటిని లేదా ఖాళీ స్థలాల్లో కొత్త అనుమతులు ఇవ్వకపోవడం ద్వారా చెరువులను ఎలా కాపాడగలుగుతున్నాం అనే విషయంపైన స్పష్టత రావాల్సి ఉంది. అంటే ప్రభుత్వం ఎఫ్టిఎల్ బఫర్ జోన్‌లో ఉన్న ఖాళీస్థలాలు, నిర్మాణంలో ఉన్న బిల్డింగులను కూల్చివేసి ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ అవసరాలకు ఆ ఖాళీస్థలాన్ని వాడుకుంటుందా లేకుంటే ఏ విధంగా అది చెరువుల పరిరక్షణకు ఉపయోగపడుతుందో కూడా ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత కూడా ఉంది. కాబట్టి హైడ్రా వేగంగా అక్రమ నిర్మాణం కూల్చివేసి చక్కదిద్దాల్సినంత అత్యవసర పరిస్థితులు నేడు లేవు. కాబట్టి ఆ ఇంటి యజమానులకు కనీస సమయాన్ని ఇస్తూ వారికి తగినట్టుగా నష్టపరిహారాన్ని అందిస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లయితే ఈ కుటుంబాలకు న్యాయం జరుగుతుంది. అదే విధంగా ఈ రాష్ట్రాన్ని కూడా వరద ముప్పు ప్రాంతాల నుంచి కాపాడుతూ భూగర్భజలాలను పెంచి, రాష్ట్ర సర్వతోముఖాభి వృద్ధికి పెద్దపీట వేసిన వారు అవుతారు. కాబట్టి ప్రభుత్వం దీనిపైన మరింత లోతైన అధ్యయనాన్ని వీలైనంత త్వరగా చేసి ఈ కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళ్లవలసిన అవసరం ఉన్నది. ●

# దేశాభివృద్ధిలో పోషకాహారం పాత్ర కీలకం

ఆరోగ్యవంతులు కలిగిన దేశంలో అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఆరోగ్యంలో పోషకాహారం కీలకపాత్ర వహిస్తుంది. పౌష్టికాహార లోపం భారంతో మనదేశం గణనీయమైన సవాలును ఎదుర్కొంటోంది. ఈ సమస్య దేశంలోని సామాజిక, ఆర్థిక సాంస్కృతిక వ్యత్యాసాల సంక్లిష్ట మిశ్రమంతో ముడిపడి ఉంది. పోషకాహార లోపం అనేది ఐదేళ్ల కంటే తక్కువైన పిల్లల్లోను, గర్భిణీ స్త్రీలలోనూ, యుక్త వయసు వారిలో ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ఒక సంవత్సరం వ్యవధిలో రోజువారీ కనీస ఆహార శక్తి అవసరాలను తీర్చడానికి తగినంత ఆహారాన్ని పొందలేకపోవడాన్ని పౌష్టికాహార లోపం అని అంతర్జాతీయ సంస్థలు నిర్వచించాయి. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార భద్రత పోషకాహార స్థితి తాజా నివేదిక 2024 ప్రకారం దేశ జనాభాలో 55.6శాతం (79 కోట్లు) ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో లేదు. ఐదేళ్ల వయస్సుకంటే తక్కువ ఉన్న పిల్లల్లో వేస్టింగ్ 18.7శాతం, స్టంటింగ్ 31.7 శాతం, తక్కువ బరువు 27.4 శాతం పిల్లలున్నారని తెలిపింది. 15 నుండి 49 మధ్య వయస్సు మహిళలలో పోషకాహార లోపం 18.7శాతం ఉంది.దేశ జనాభాలోసరైన ఆహారం లభ్యంకాక, 16.6శాతం పోషకాహార లోపంతో ఉన్నారని, కనీసం 38 శాతం అనారోగ్యకరమైన ఆహారాన్ని తింటున్నారని గ్లోబల్ ఫుడ్‌పాలసీ రిపోర్టు2024 తెలిపింది. గ్లోబల్‌హంగర్ ఇండెక్స్ 2023లో మనదేశం 111వ స్థానంలో నిలిచింది. పోషకాహార లోపం ఉన్న పిల్లలు తరుచుగా వ్యాధులకు గురవ్వడమేకాక మరణించే అవకాశాలు ఎక్కువ. యుక్త వయస్సులో పోషకాహారలోపం వల్ల ఉత్పాదకత తగ్గి దేశ జిడిపి తగ్గుతుంది.రక్తహీనత తల్లులు అనారోగ్య శిశువులకు జన్మనిచ్చి పోషకాహార లోపాల చక్రాన్ని శాశ్వతం చేస్తారు.పోషకాహార లోపం తరచుగా ఆర్థికంగా అట్టడుగు, వెనుకబడిన వర్గాలను ప్రభావితం చేస్తుంది. ఇది సామాజిక అసమానతలను పెంచుతుంది. కారణాలలో అత్యంత ప్రధానమైనది పేదరికం. వీరిలో కొనుగోలుశక్తి తక్కువగా ఉండటం వల్ల సంతులిత ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు. ఒకరి సంపాదనపైనే ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తారు. గర్భంతో ఉన్నవారికి ఎక్కువ మోతాదులో పోషకాలు అవసరం. కాని వారికి సరైనఅవగాహన లేక పోషకాహారలోపానికి గురవుతున్నారు. కొన్ని కుటుంబాలలో బాలురులతో పోల్చితే బాలికలకు తక్కువ ఆహారాన్ని అందచేయడం ఈ లోపానికి ఒక కారణం. అనాథ పిల్లలు, వృద్ధులు ఎక్కువ శాతంలో పోషకాహారలోపానికి గురవుతారు. గిరిజనులు, సామాజికంగా వెనుకబడినవారు, మురికివాడ నివాసితులు, సంచార జాతులు తదితర వారికి తగినంత ఆర్థిక పరిపుష్టి లేక సమతుల్య ఆహారాన్ని పొందలేకపోతున్నారు. జాతీయ ఆరోగ్య విధానం 2025నాటికి ప్రభుత్వ ఆరోగ్య వ్యయాన్ని జిడిపిలో ప్రస్తుతమున్న 1.2 శాతం నుండి 2.5 శాతానికి పెంచాలని చేసిన సిఫార్సును అమలు చేయాలి. పోషకాహారం, ఆహార భద్రత, పేదరికం ఒకదానితో మరొకటి విడదీయరాని సంబంధం కలిగిఉంటాయి. పేదరికాన్ని రూపుమాపడానికి కృషి చేయాలి. అందరికీ ఆహార భద్రతను కలిగించాలి. గిరిజనులకు, ఆర్థికంగా అట్టడుగు వర్గాలకు, పోషకాలు కలిగిన ధాన్యాలను, పదార్థాలతోపాటు పండ్లను పౌర సరఫరాల దుకాణాల ద్వారా సబ్సిడీతో అందివ్వాలి. ●

డి.జె.మోహన రావు

# ప్రజావాక్కు



## జగన్ వ్యాఖ్యలు సబబుకాదు!

**తిరుపతి** లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడిన వైనం ల్యాబ్ పరీక్షలద్వారా ధృవపడింది.దానిపైప్రభుత్వం విచారణకు ఆదేశించడం,ఆరోపణలు,ప్రత్యారోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో పులివెందుల శాసన సభ్యులు వై.ఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయం కోసం ముఖ్యమంత్రి దేవుడినివాడుకుంటున్నారనిఆరోపణ చేయడంసరికాదు. వాస్తవానికి గతంలో వైకాపానే తిరుమలలో దేవుని పింక్ డైమండ్ చంద్రబాబు దొంగిలించడానికి ఓ నిరాధార ఆరోపణలు చేశారు. అయిదేళ్లు అధికారంలో ఉండి ఆ ఆరోపణ నిజం నిగ్గు తేల్చలేకపోయారు. మరి దేవుని రాజకీయం కోసం వాడుకుంది జగన్‌మోహన్ రెడ్డే కదా!తన బాబాయ్ వివేకానందరెడ్డి హత్యపై చంద్రబాబుపై నిరాధార ఆరోపణలు చేశారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలు,వ్యర్థప్రేలాపనలతో ప్రజల్లో మరింత చులకన కావడం తప్ప జగన్ మోహన్ రెడ్డి సాధించేది శూన్యం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## రైల్వే మార్గాలను విస్తరించాలి

**రైలుమార్గాలు** మరింత ఎక్కువగా విస్తరించవలసిన అవసరం, అవశ్యకతను కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ గుర్తించాలి. చాలా మార్గాల గుండా రైలులైన్ వేయాలని సర్వేలు చేసినప్పటికి క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కావడం లేదు. సామాన్యుడికి రైలుప్రయాణం ఒక కలగానే ఉండిపోతుంది. కొన్ని మార్గాల గుండా రైల్వేలైన్ వస్తుందని సంవత్సరాల నుంచి వింటున్నా, వాటి పనులలో మాత్రం ఎలాంటి పురోగతి లేకపోవడంబాధాకరం.ఇప్పటికైనారైల్వేమంత్రిత్వ శాఖ, తమ శాఖ పరిధిలో ఉన్న డిమాండ్‌లను సమీక్షించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ప్రణాళికలు రూపొందించాలి

**విపత్కర** పరిస్థితులు దాపురించడానికి, పర్యావరణ కాలుష్యంలో కలుగుతున్న పెనుమార్పులే ప్రధాన కారణం. పట్టణాలు,నగరాలు అతివేగంగా విస్తరిస్తున్నాయి. చెట్లను ఇష్టారాజ్యంగా నరికివేస్తున్నారు. పర్యావరణానికి నష్టం కలుగుతుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చట్టాలను రూపొందించి, అమలు చేసినప్పుడే భావితరాలకు సహజ వనరులు అందించే అవకాశంఉంది. ఈ దిశగా ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు ప్రణాళికలు రూపొందించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ఇండియా గోల్డెన్ హిస్టరీ

**చదరంగానికి** పుట్టినిల్లు భారత్. విశ్వనాథన్ ఆనంద్, కోనేరు హంపి వంటి ఛాంపియన్లు దేశానికి ఎన్నో టైటిల్స్ అందించారు. కానీ చెస్ ఒలింపియాడ్‌లో పసిడి కాంతులు మనదేశ ఖాతాలో ఇప్పటివరకు లేవు. కానీ ఆ ముచ్చట ఇప్పుడు తీరింది. బుడాపెస్ట్ వేదికగా జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్‌లో భారత పురుషులు, మహిళలు జట్లు స్వర్ణాలు గెలుచుకొని సరికొత్త చరిత్ర సృష్టించాయి. 190 దేశాలు పోటీపడ్డ చెస్ ఒలంపియాడ్‌లో మన క్రీడాకారులు అపజయమే లేకుండా టైటిల్ గెలవడం విశేషం. ఈ విజయంలో తెలుగు క్రీడాకారులు పెంటేల హరికృష్ణ, ద్రోణవల్లి హారిక, అర్జున్ ఇరిగేసి కీలక పాత్ర పోషించడం మనకు మరింత గర్వకారణం. ఈ విజయం చెస్ క్రీడాకారులకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## గ్రంథాలయాలకు సొంత భవనాలు!

**నేడు** రాష్ట్రంలోని అనేక శాఖా గ్రంథాలయాలకు సొంత భవనాలు లేవు. ఇరుకైన అద్దె రూముల్లో సరైన వసతులు లేకుండానే ప్రభుత్వ గ్రంథాలయాలను కొనసాగిస్తున్నారు. ఆ భవనాలు మరీ చిన్నవిగా ఉండటంతోపాటు శిధిలావస్థకు చేరుకోవడంతో పాఠశాలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. దిన, వార, మాస పత్రికలు ఎన్నివస్తున్నాయి.ఎన్ని రావడంలేదు.ఎవరికీ తెలియదు. శాఖా గ్రంథాలయాల నిర్వహణ అగమ్యగోచరంగా ఉంది. శిథిలమవుతున్న పాత పుస్తకాల స్థానంలో కొత్తవి రావటం లేదు. ఇలాంటి దుస్థితులను తొలగించడానికి గ్రంథాలయ అధికారులు మిన్నకుండిపోతున్నారు. ఇకనైనా గ్రంథాలయాలకు సొంత భవనాలు నిర్మించి, కొత్త ఫర్నీచర్ కొనుగోలు చేసి ఇవ్వాలి. బ్రాంచ్ లైబ్రేరియన్ పోస్టులు భర్తీ చేయాలి. పాఠశాలకు అన్ని తెలుగు దినపత్రికలు చదివే భాగ్యం కల్పించాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

## పేదలకు వరం

**తెలంగాణ** ప్రభుత్వం ప్రజలకు నూతనంగా డిజిటల్ కార్డును అందిస్తుంది. ఇది ఎంతో గొప్ప నిర్ణయం. ముఖ్యంగా పేద బడుగు బలహీనవర్గాలకు ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల ఎంతో మంది ప్రజలు లబ్ధిపొందుతారు. అంతేకాదు వారి ఆరోగ్య సంరక్షణకు, అన్ని విధాల ప్రభుత్వ పథకాలకు కూడా ఈ డిజిటల్ కార్డు ఉపకరించడం హర్షణీయం. అయితే దీన్ని అర్హులకే అందేలాచూడాలి. వీటి జారీ పారదర్శకంగా ఉండాలి.


-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

# వడ్డీసహా లెక్క జమ చేయక తప్పదు!



రావులపాటి సీతారాంరావు

తిరుమల లడ్డూ ప్రసాదం వార్త కావటం దేశ ప్రజల దురదృష్టం. నిజానికి ఏ ఒక్క ప్రాంతమూ, ప్రజలూ వేంకటేశ్వర స్వామిని మా దేవుడని 'క్లయిమ్ చేసుకోలేరు! ఆ దేవుడు అందరివాడు.కలియుగ దైవంగా, ప్రతి రోజూ మనకు దర్శనమిచ్చే ప్రత్యక్ష దేవుడిగా కొలవబడే దేవుడిని సొంతం చేసుకోడానికి ఎవరు ప్రయత్నించినా అది అవధులు మించి ప్రవర్తించటమే! చిన్నతనంలో పెద్దగా అవగాహన లేని వయసులో తిరుమల స్వామి దర్శనానికి కుటుంబం అంతా వెళ్లినప్పుడు ఒక అనూహ్య సంఘటన జరిగింది.ఆ కుటుంబంలోని చిన్న పిల్లకు ఏదో ఆపద సంభవించినప్పుడు తల్లి తలనీలాలు (ఆ పిల్లవి) ఇస్తానని మొక్కుకున్నదట! ఆ ప్రస్తావన దేవుడి దర్శనానికి వెళ్తున్నప్పుడు తల్లి తీసుకొని వచ్చింది. దేవుని దర్శనానికి ముందు తల నీలాలు సమర్పించుకొని దర్శనానికి వెళ్దామని భర్తను కోరగానే, ఆయన గయ్యిమని అరిచాడు. 'ఆడపిల్ల జుట్టును ఎవరైనా సమర్పిస్తానని మొక్కుకుంటారా? నేను ఒప్పుకోను! నాకు చెప్పలేదుకూడా. దేవుని దర్శనం చేసుకొని వద్దాం పదండి! తల నీలాలు ఇవ్వడానికి నేను ఒప్పుకోను అని మొండికేయటం, తల్లితో పాటు ఆ కుటుంబంలోని అందరూ ఖిన్నులయ్యారు. అందరూ అదే విషయాన్ని గొడవ గొడవగా చర్చించుకుంటున్నప్పుడు ఏదో తింటూ కూర్చున్న ఆ పిల్ల గబుక్కున స్పృహ తప్పిపడిపోవడంతో కుటుంబంలోని అందరూ ఘొల్లుమన్నారు. తండ్రి బిక్కమొహం వేశాడు. తల్లి 'నాయనా స్వామీ మా తప్పును, అపచారాన్ని మన్నించు! ఈ క్షణమే వచ్చి అమ్మాయి తలనీలాలు సమర్పించుకుంటాం. ఈసారికి మమ్మల్ని క్షమించు అని నానా విధాలా ప్రార్థించడం మొదలు పెట్టింది. ఏడుపు ఆపకుండా! తండ్రి కూడా చెంపలు వాయించుకుంటూ ఏదో తనలో తానే గొణుక్కుంటున్న తరుణంలో ఆ పిల్ల నిద్ర నుంచి లేచినట్లుగా లేచి కూర్చొని ఏమైంది నాకు? అని అడిగింది. అంతే ఆ అమ్మాయిని తీసుకొని కుటుంబం అంతా దేవుని క్షౌరశాలకు క్యూకట్టారు. తిరుపతిలో పోలీసు ఉద్యోగం చేస్తున్నప్పుడు ప్రధానమంత్రి ఇందిరాగాంధీ బందోబస్తులో ఉన్న తరుణంలో ఆ ఆఫీసరుకు ఒక చిలిపి ఆలోచన వచ్చింది. 'ప్రధాన మంత్రి దర్శనానికి తిరుమల రావటం వల్ల బందోబస్తులో ఉండటం చేత స్వామి దర్శనాలు ఇన్నిసార్లు జరుగుతున్నాయి! అదే సామాన్యుడిగా ఉంటే ఇలాంటి దర్శనం నాకు ప్రాప్తిస్తుందా? అని మనసులో అనుకుంటున్న మరుక్షణమే ఆలయ పేష్కార్ పేరు పెట్టి ఆ అధికారాని పిలిచి 'రండి! వి.ఐ.పిలుఅందరూ హుండీ దగ్గరకు, ప్రదక్షణకు వెళ్లారుగా మీరు లోనికి వస్తే హారతితో స్వామి దర్శనం చేయిస్తాను,రండి,వారంతా వచ్చేలోపు మీకు ప్రత్యేక దర్శనం స్వామి ప్రసాదిస్తారు' అని అన్నారు. మనసులోని ఆలోచనను చదివినట్లుగా అనటంతో ఆ పోలీసు అధికారికి సంతోషంతో మూర్ఛవచ్చినంత పని అయింది. తన ఒక్కడికి ప్రత్యేకంగా ఆ అద్భుత దర్శనం



ప్రసాదించినందుకు సంతోషంతో పొంగిపోయినా, తన కోరికలో ఔచిత్యం వుందా లేదా పర్యవసానం ఏవిధంగా పరిణమిస్తుందో అని మనసులో సంతోషంతోపాటు ఆలోచనలతో మధనపడ్డారు. దర్శనం అయిన తర్వాత! బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా ముగుస్తున్నాయి. ఆరోజు చక్రస్నానంతో ఉత్సవాలు ముగిసినట్లే! సంతోషంతో తిరుమల దేవాలయం ఇ.వో, ఆ పోలీసు అధికారి 'మొత్తానికి అనుకున్నట్లుగానే ఆ స్వామి అన్నీ సవ్యంగా జరిపించుకున్నారు. మనం నిమిత్త మాత్రులం! ఎంతమంది దర్శనాలు చేసుకున్నారు! ఈసారి రికార్డు బ్రేక్, దైవదర్శనాల సంఖ్య చూస్తే! అని సంబరపడుతున్న తరుణంలో ఎవరో వచ్చి చెరొక కప్పు టీ ఇచ్చారు. మాటల్లో పడి ఆలోచించకుండా ఇద్దరూ ఈ టీని సేవించిన తర్వాత ఇ.వోకు చటుక్కున చేసిన తప్పు తెలిసింది. మనిద్దరం మాటల్లో పడి పొరపాటుచేశాం.ఎవడో అతనికి ఆలయ సాంప్రదాయాలు తెలిసి ఉండకపోవచ్చు. ప్రసాదాలు తప్ప ఆలయ ప్రాంగణంలో ఏమీ తీసుకోకూడదు. అతనిచ్చిన టీ మాటల్లో పడి మనం త్రాగేశాం. పర్యవసానం ఎలా ఉంటుందో? స్వామి క్షమిస్తే అంతే చాలు అని అనుకుంటూ వెళ్లిన గంటలోనే పర్యవసానం అనుభవంలోకి వచ్చింది. బ్రహ్మోత్సవాల బందోబస్తుకు వచ్చిన పోలీసు సిబ్బంది అంతా తిరుగు ప్రయాణంలో ఉన్నారు. ఒక పోలీసు తన కుటుంబంతో క్యూ రూల్‌ను పాటించకుండా దర్శనానికి వెళ్లడానికి ప్రయత్నించడంతో ఆలయ సిబ్బంది అభ్యంతరం తెల్పారు. అంతే శ్రుతిమించి రాగానపడ్డ గొడవ అంతటితో ఆగలేదు. చినికి చినికి గాలివానగా మారినట్లు, అనేక జిల్లాల నుంచి బందోబస్తు డ్యూటీలకు వచ్చిన పోలీసులుతిరుగు ప్రయాణానికి సిద్ధంగా ఉన్న తరుణంలో ఈ గొడవ సంగతి తెలిసిఅందరూ సమూహంగా ఆలయానికి రావడం,సిబ్బంది ఎదుర్కోవటం, ఎవరూ కంట్రోల్ చేయలేని పరిస్థితి ఏర్పడటం అన్నీ క్షణాల మీద జరిగిపోయాయి. తక్షణం అక్కడకు చేరుకున్న ఆలయ ఇ.వోకూ, పోలీసు అధికారికి ఇరుపక్షాలకూ వారి ఆవేశ కావేషాలను కంట్రోల్ చేయడం కష్టమైపోయి ఆలయ ముఖద్వారపు తలుపులు మూయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటు ఆలయంలో ఇ.వో ఆలయ సిబ్బందిని అదుపులోకి తేవడానికి ఆలయం బయట పోలీసు అధికారి పోలీసులను కంట్రోల్ చేయడానికి నానాశ్రమ పడాల్సివచ్చింది. మాట వినని పోలీసులను గత్యంతరం లేక ఆ అధికారి 'క్రమశిక్షణ పాటించని పోలీసులకు నేను అధికారిగా ఉండలేను' అని తల మీదున్న పోలీసు టోపీని నడుముకున్న బెల్టునుతీసేసి విసిరికొట్టి 'ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నాను' అని గట్టిగా అరవటంతో పోలీసుల ఉద్రేకం ఆవేశం చప్పున చల్లారింది. ఏమయితేనేం ఇద్దరు అధికారులు తమ సిబ్బందులను నియంత్రించడంతో జరిగినతప్పులకు సంప్రోక్షణ ఆలయ అధికారులు భక్తి శ్రద్ధలతో చేయడంతో జ్యుడిషియల్ విచారణ రూపంలో తప్పు చేసిన వారిపై చర్యలు తలపెట్టడంతో ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయాలు పాటించాలనే పాఠాన్ని అనుభవ రూపంలో స్వామి ప్రత్యక్షంగా తెలియచేయడంతో, అంత అలజడీ టీకప్పుతో మొదలైన తుపాను సమిసిపోయింది. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఎప్పుడు ఎవరిని ఏ రూపంలో ఏవిధంగా ఆదరిస్తాడో, శిక్షిస్తాడో,క్షమిస్తాడో అనుభవించిన భక్తులకే తెలుస్తుంది. వేంకటేశ్వరస్వామి లీలలు అనంతం. తెలుసుకోవడానికి జీవిత కాలం సరిపోదు. ఎవరికి ఏది ఏవిధంగా ప్రాప్తించాల్నోఅదే జరిగితీరుతుంది. తిరుమల లడ్డూ మనుషులు అపవిత్రం చేయాలనుకున్నా చేయలేరు. స్వామికి అపవిత్రత అంటదు. కానీ మానవ మాత్రుల సహజ న్యాయసూత్రాలూ, సాంప్రదాయాలూ ఆచరించటంలో ఏమరుపాటు వహిస్తే తానువడ్డీ కాసులు చెల్లించినట్లే. పాపప్రక్షాళనకు మూల్యం అణాపైసలతో సహా ఎవరైనా చెల్లించకతప్పదు.స్వామివారు కూడా కుబేరుడికి వడ్డీతోసహా లెక్కకట్టి జమ చేస్తున్నారుగా! ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 'ముడా' స్కాంలో సిద్ధరామయ్యకు షాక్

**బెంగుళూరు, సెప్టెంబరు 24:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంయుడిఎ) కేసులో హైకోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో కర్ణాటక హైకోర్టు ఉపశమనం కల్పించలేదు. సిఎం సిద్ధరామయ్యపై విచారణకు హైకోర్టు ఆమోదం తెలిపి, పిటిషన్‌లో పేర్కొన్న వాస్తవాలపై దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నెల 12న కేసు విచారణను పూర్తి చేసిన తర్వాత హైకోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంయుడిఎ) కేసులో తనపై దర్యాప్తునకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఇచ్చిన ఆమోదాన్ని సిద్ధరామయ్య ఈ పిటిషన్‌లో సవాల్ చేశారు.

**గవర్నర్ విచారణ:** మంగళవారం ముడా కేసుపై తీర్పును వెలువరిస్తూ గవర్నర్ ఈ కేసును చట్ట ప్రకారం విచారించవచ్చని హైకోర్టు తెలిపింది. జస్టిస్ ఎం.నాగప్రసన్నతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరిస్తూ గవర్నర్ స్వతంత్ర నిర్ణయం తీసుకోవచ్చని వెల్లడించింది. గవర్నర్ ఉత్తర్వు మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయాలన్నారు. గవర్నర్ చర్యలో ఎలాంటి లోపం లేదన్నారు. అంతకుముందు సిద్ధరామయ్య తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ సహా పలువురు సీనియర్

## కర్ణాటక సిఎంపై విచారణకు ఆమోదం తెలిపిన హైకోర్టు
## గవర్నర్ ఉత్తర్వు మేరకు సిఎంను ప్రాసిక్యూట్ చేయాలని ఆదేశం



న్యాయవాదులు వాదనలు వినిపించారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. దీంతో పాటు ఫిర్యాదుదారుల తరఫు న్యాయవాదులు స్నేహమయి కృష్ణ, టిజె అబ్రహాం కూడా తమ వాదనలు వినిపించారు.

**ఆగస్టు 19న తాత్కాలిక ఉపశమనం:** ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్యకు మైసూరులోని ఒక ప్రధాన ప్రాంతంలో ముడా అక్రమంగా 14 ప్లాట్లను కేటాయించిందని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఆ క్రమంలో కర్ణాటక హైకోర్టు ఆగస్టు 19న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్లో సిద్ధరామయ్యకు తాత్కాలిక ఉపశమనం కలిగించింది. దీంతో పాటు బెంగుళూరులోని ప్రత్యేక కోర్టు తదుపరి విచారణను వాయిదా వేయాలని, గవర్నర్ ఇచ్చిన ఆమోదానికి అనుగుణంగా తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి కె.సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి 'చర్చల' తర్వాత అనుమతి లభించిందని ఆగస్టు 31న కర్ణాటక గవర్నర్ కార్యాలయం హైకోర్టుకు తెలిపింది.

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల 'రాజ్‌భవన్ చలో' నిరసన**

కాని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్టులో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 'చల్ రాజ్‌భవన్' నిరసన చేపట్టారు. గవర్నర్ విపక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తూ, అనేక ఇతర కేసులు కూడా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అయితే వాటిపై ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఇదిలా ఉండగా, ఆరోపించిన ముడా కుంభకోణంపై పత్రాలతోపాటు వివరణాత్మక నివేదికను అందించాలని గవర్నర్ గెహ్లాట్ గత వారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి షాలిని రజనీష్‌ను కోరారు. ఈ నేపథ్యంలో కర్ణాటకలో భూ కేటాయింపుల కుంభకోణంలో సిఎం సిద్ధరామయ్యకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. దీంతో గవర్నర్ ఉత్తర్వులను సిఎం సిద్ధరామయ్య హైకోర్టులో సవాల్ చేశారు. విచారణను హైకోర్టు ఆగస్టు 31నవాయిదా వేసింది. ఆగస్టు 19నాటి మధ్యంతర ఉత్తర్వులను కూడా కోర్టు పొడిగించింది. ఇందులో సిఎం సిద్ధరామయ్యపై వచ్చిన ఫిర్యాదుల విచారణను తదుపరి విచారణ వరకు వాయిదా వేయాలని ప్రత్యేక కోర్టును హైకోర్టు కోరింది.

# శ్రీలంక కొత్త ప్రధానిగా హరిణి అమరసూర్య ప్రమాణం

**కొలంబో, సెప్టెంబరు 24:** శ్రీలంక నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆమె ప్రమాణస్వీకారం చేశారు. సిరిమావో బండారు నాయకే (1994–2000) తర్వాత ప్రధాని పదవి చేపట్టిన మహిళా నేత హరిణి కావడం విశేషం. నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి)కి చెందిన హరిణి (54)తో ఆ దేశాధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే, మరో ఇద్దరిని కేబినెట్ మంత్రులుగా నియమించారు. దీంతో శ్రీలంకలో దిసనాయకేతో పాటు మొత్తం నలుగురితో కూడిన కేబినెట్ కొలువుదీరింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన హరిణికి న్యాయ, విద్య, కార్మిక, పరిశ్రమలు, శాస్త్ర సాంకేతిక శాఖ, ఆరోగ్యం, పెట్టుబడులు వంటి కీలక శాఖలను అప్పగించారు. అధికార మార్పిడిలో భాగంగా దినేష్ గుణవర్ధన తన ప్రధాని పదవికి సోమవారం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. శ్రీలంకలో హక్కుల కార్యకర్తగా, యూనివర్సిటీ



అధ్యాపకురాలిగా గుర్తింపు పొందిన హరిణి ఆ దేశ మూడో మహిళా ప్రధానిగా చరిత్ర లిఖించారు. మరోవైపు, ఎన్‌పిపికి చెందిన ఎంపిలు విజిత హెరాత్, లక్ష్మణ్ నిపుణరచిచి కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల జరిగిన శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో దిసనాయకే సంచలనం విజయంతో శ్రీలంక నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత పార్లమెంట్‌ను రెండురోజుల్లో రద్దు చేస్తామని దిసనాయకే సోమవారం చెప్పడంతో శ్రీలంకలో ముందస్తు పార్లమెంట్ ఎన్నికలు నవంబరులో జరిగే అవకాశం ఉంది.

# ఇండియా-చైనా మధ్య మేం నలిగిపోదల్చుకోలేదు

## శ్రీలంక కొత్త అధ్యక్షుడు దిసనాయకే

**కొలంబో, సెప్టెంబరు 24:** భారత్-చైనాల మధ్య తాము నలిగిపోదల్చుకోలేదని శ్రీలంక నూతన అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే వెల్లడించారు. అసలు ఏ రెండు దేశాల మధ్య తాము ఒత్తిడికి గురికావాలని కోరుకోవడం లేదని తేల్చి చెప్పారు. ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన విదేశాంగ విధానంపై తన వైఖరిని స్పష్టం చేశారు. భౌగోళిక రాజకీయ శత్రుత్వాల మధ్య చిక్కుకొనే పరిస్థితులకు కొలంబో వీలైనంత దూరంగా ఉంటుందని తేల్చి చెప్పారు. తాము ఓ వర్గం పక్షం వహించమన్నారు. భారత్-చైనాతో సంబంధాలను ఎన్‌పిపి ప్రభుత్వం సమతుల్యం చేసుకొంటూ వెళ్లాలని నిర్ణయించింది. 'భౌగోళిక రాజకీయ యుద్ధంలో మేము పోటీదాలం కాదు. భవిష్యత్తులో వాటిల్లో భాగస్వామి కాబోము. వీటిల్లో శాండ్‌విచ్ వలే నలిగిపోవాలనుకోవడం లేదు. ముఖ్యంగా భారత్-చైనా మధ్య ఇబ్బంది పడాలనుకోవడం లేదు. ఇరు దేశాలు మాకు విలువైన మిత్రులే. ఎన్‌పిపి ప్రభుత్వ హయాంలో మా స్నేహం మరింత బలపడుతుందని భావిస్తున్నాను. అదే సమయంలో ఐరోపా, పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాలతో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నాం' అని తన విదేశాంగ విధానంపై దిసనాయకే కీలక విషయాలు వెల్లడించారు.

ప్రాంతీయ ఉద్రిక్తలు పెరుగుతున్న వేళ శ్రీలంక



సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి తటస్థ వైఖరి చాలా కీలకమని దిసనాయకే అభిప్రాయపడ్డారు. ప్రపంచ శక్తుల ఆధిపత్య పోరుకు శ్రీలంక దూరమన్నారు. అదే సమయంలో ఉభయ పక్షాలకు ప్రయోజకరంగా ఉండేలా దౌత్య, భాగస్వామ్యాలను కుదుర్చుకోవడంపై తాము దృష్టి పెడతామని పేర్కొన్నారు.

ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన దిసనాయకే సోమవారం బాధ్యతలు చేపట్టారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జయంత జయసూరియా దేశ 9వ అధ్యక్షుడిగా ప్రమాణం చేయించారు. అధ్యక్ష సచివాలయం ఇందుకు వేదికైంది. అనంతరం దిసనాయకే జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజాతీర్పును గౌరవిస్తూ అధికార మార్పిడి శాంతియుతంగా సాగేందుకు సహకరించిన తాజా మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేకు కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సింగ్ విద్యార్థిని కిడ్నాప్, గ్యాంగ్ రేప్

**దిండిగల్, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** తమిళనాడులో ఓ నర్సింగ్ విద్యార్థినిని దుండగులు ఎత్తుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. దిండిగల్ జిల్లా థేనిలో ఈ దారుణం జరిగింది. కళాశాల నుంచి ఆ యువతిని ఎత్తుకెళ్లిన దుండగులు మరొక ప్రాంతానికి తీసుకెళ్ళి అత్యాచారం చేశారు. ఆమెను అపస్మారక స్థితిలో ఉండగా దిండిగల్ రైల్వేస్టేషన్ వద్ద పోలీసులు కనుగొన్నారు. అనంతరం బాధితురాలిని దిండిగల్ పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. ఆమె పరిస్థితి విషమంగా వుంది. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు దిండిగల్ ఎస్‌పి తెలిపారు.

# యుఎస్‌కు బాగా దగ్గరైన భారత్ పిఎం

## అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి ప్రశంసలు

**న్యూయార్క్, సెప్టెంబరు 24:** భారత ప్రధాని అమెరికా పర్యటన సందర్భంగా అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. భారత దేశ చరిత్రలో అమెరికాకు బాగా దగ్గరైన ప్రధాని మోడీ అని, యుస్ చరిత్రలో భారత్‌కు బాగా దగ్గరైన అధ్యక్షుడు బైడెన్ అని ఆయన కొనియాడారు. ఇరు దేశాల ప్రజలకు ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న వీరిరువురి మధ్య చాలా స్నేహపూరిత సంబంధాలున్నాయని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యానికి, సంబంధాలకు వీరి మధ్య ఉన్న స్నేహమే కారణమని పొగిడారు. భారత్ అమెరికా మధ్య పెరుగుతున్న స్నేహపూర్వక సంబంధాలు రెండు దేశాల్లో వ్యూహాత్మక, ఆర్థిక, సాయుధ, సాంస్కృతిక సహకారంలో వృద్ధికి సహకరిస్తాయని గార్సెట్టి అన్నారు. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లు సభ్య దేశాలుగా ఉన్న క్వాడ్ శిఖరాగ్ర సదస్సును ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సహకారానికి శక్తివంతమైన వేదికగా పేర్కొన్నారు. 'క్వాడ్ సదస్సు సభ్యదేశాల మధ్య ఒక విజన్, అభివృద్ధి, సహకారం, సమస్యల పరిష్కారం గురించి చర్చించే వేదిక. ఇండో-పసిఫిక్ సమస్యలకు పరిష్కారాలను రూపొందించడానికి మేము చురుగ్గా పని చేస్తున్నాం' అని గార్సెట్టి పేర్కొన్నారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నివాసంలో క్వాడ్ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భాగస్వామ్య ఆందోళనలు, వ్యూహాలు, కూటమిలో భాగస్వాముల మధ్య సహ



కారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సదస్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్య దేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం ముందుకంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది.



# పుణె విమానాశ్రయం పేరు మార్పు!

**ముంబయి, సెప్టెంబరు 24:** పుణె విమానాశ్రయం పేరును జగద్గురు సంత్ తుకారాం మహారాజ్ పుణె అంతర్జాతీయ విమానాశ్రయంగా మారుస్తూ చేసిన ప్రతిపాదనలకు మహారాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్ర కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్‌నాథ్ షిండే తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. ఒబిసి జాబితాలో మూడు కుంబి ఉపకులాలను చేర్చాలనే మరో కీలక నిర్ణయాన్ని కూడా మంత్రివర్గం తీసుకున్నట్లు సిఎం చెప్పారు. రూ.1,484 కోట్లతో శిరూర్ నుంచి ఛత్రపతి శంభాజినగర్ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పన్ను చెల్లింపుదారుల ప్రయోజనాలను పరిరక్షించే జిఎస్టీ యాక్ట్‌కు సవరణలు చేయడం, సకల సదుపాయాలతో స్పోర్ట్ ఫెసిలిటీ ఏర్పాటుకు క్రికెటర్ అజింక్య రహానేకు బాంద్రాలో స్థలం కేటాయించాలని కూడా మంత్రివర్గం నిర్ణయించినట్లు ఏక్‌నాథ్ షిండే చెప్పారు.

# వేతనంతో కూడిన నెలసరి సెలవు కావాలి

## ఐక్యరాజ్యసమితి వేదికపై గళమెత్తిన భారత మహిళ

**న్యూయార్క్, సెప్టెంబరు 24:** నెలసరి రోజుల్లో మహిళలకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలంటూ ఐక్యరాజ్యసమితి సమావేశంలో ఒడిశాకు చెందిన సామాజిక ఉద్యమకారిణి రంజితా ప్రియదర్శిని గళం విప్పారు. అప్పుడే మహిళలు జీతంలో కోత పడుతుందని ఆలోచించకుండా సెలవు తీసుకోగలుగుతారని వెల్లడించారు. అమెరికాలో న్యూయార్క్ నగరంలో 79వ సర్వసభ్య ప్రతినిధి సభలో సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నెలసరి విషయంలో సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు ఆమె కృషి చేస్తున్నారు. రెండోసారి ఐక్యరాజ్యసమితి సదస్సుకు హాజరైనందుకు గర్వంగా ఉంది. నెలసరి రోజుల్లో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్నదే నా ప్రధాన లక్ష్యం. ఆ రోజుల్లో ఒకటి నుంచి రెండు రోజులు సెలవులు ఇవ్వాలి. జీతం ఇవ్వకపోతే ఏ మహిళ కూడా ఆ సెలవు తీసుకోదు. కెన్యాలో జరిగిన ఐక్యరాజ్యసమితి సదస్సులో తొలిసారి



ఈ విషయం గురించి ప్రస్తావించాను అని ప్రియదర్శిని తెలిపారు. కెన్యా సదస్సు అనంతరం ఒడిశా ప్రభుత్వం ఈ దిశగా నిర్ణయం తీసుకుందని ఆమె తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి పెయిడ్ పీరియడ్ లీవ్ ఇన్షియేటివ్‌ను అమలు చేసింది. అలాగే కర్ణాటక ప్రభుత్వం ఏడాదికి ఆ తరహాలో ఆరు సెలవులు ప్రకటించింది. కర్ణాటక ప్రభుత్వం చర్యను అభినందించిన ఆమె ఆ సెలవుల సంఖ్యను 12కు పెంచాలని తన పోరాటం వెనుక వ్యక్తిగతంగా ఎదుర్కొన్న అనుభవాలు కారణమని ఆమె తెలిపారు. ఆ సమయంలో తాను సెలవు కోరినందుకు తన మేనేజర్ నుంచి అవమానం ఎదుర్కొన్నానని, ఆ తర్వాత తాను ఉద్యోగానికి రాజీనామా చేశానని వెల్లడించారు. ఆమె ప్రయత్నాలు నెలసరి ఆరోగ్యం గురించి చర్చించేలా, ఆ దిశగా నిర్ణయాలు తీసుకునేందుకు దోహదం చేస్తున్నాయి.

ఇదిలా ఉంటే స్వాతంత్ర్య దినోత్సవం వేళ ఒడిశా ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ఉద్యోగినుల కోసం ఒక రోజు నెలసరి సెలవు పాలసీని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఇది వరిస్తుందని వెల్లడించింది. ఈ పాలసీ తక్షణమే అమల్లోకి వస్తుందని అప్పట్లో ప్రభుత్వం పేర్కొంది. మహిళా ఉద్యోగులు ప్రతినెల తమ రుతుక్రమంలో తొలి లేదా రెండో రోజు ఈ సెలవును తీసుకునేలా దీన్ని రూపొందించినట్లు తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్యం, శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

# బీరూట్‌పై ఇజ్రాయెల్ మెరుపు దాడులు : 274 మంది మృతి

**జెరూసలెం, సెప్టెంబరు 24:** హెజ్బుల్లా ఉగ్రవాదులకు ఇజ్రాయెల్ సైన్యం చుక్కలు చూపిస్తున్నది. 2006 తర్వాత అత్యంత భీకరంగా దాదాపు 300 లక్ష్యాలపై దాడులు జరిపింది. ఇందులో 274 మంది మరణించగా, సుమారు 1,000 మంది గాయపడ్డారు. హెజ్బొల్లాపై గగనతలం నుంచి విరుచుకుపడతామని, ఇళ్లను ఖాళీచేసిన వెళ్లిపోవాలని దక్షిణ, తూర్పు లెబనాన్ ప్రజలను ఇజ్రాయెల్ సైన్యం హెచ్చరించింది. హెజ్బొల్లా ఆయుధగారాలపై దాడుల చేస్తామని చెప్పింది. దీంతో ప్రజలు లెబనాన్ రాజధాని నగరం బీరుట్ వైపు హుటాహుటిన కార్లు, తదితర వాహనాల్లో పరుగులు తీశారు. గత ఏడాది అక్టోబర్ నుంచి గత మంగళవారం పేజర్ల పేలుళ్లు జరిగే వరకు ఇజ్రాయెల్ దాడుల్లో సుమారు 600 మంది లెబనాన్ ప్రజలు మరణించారు. వీరిలో 100 మందికిపైగా సాధారణ ప్రజలు, మరిన్ని దాడులు చేయడానికి సైనిక ప్రధాన కార్యాలయం నుంచి ఆమోదం లభించిందని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. గలీలీలోని



ఇజ్రాయెల్ సైనిక స్థావరంపై డజన్లకొద్దీ రాకెట్లను ప్రయోగించామని హెజ్బుల్లా తెలిపింది. ఇజ్రాయెల్ చర్యలు సమూల నాశనం కోసం యుద్ధంతో సమానమని లెబనాన్ ప్రధానమంత్రి ఆరోపించారు. అక్టోబర్ 7 నాటి దాడుల రూపకర్త, హమాస్ అధినేత యాహ్యా సిన్వార్ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ దళాలు అనుమానిస్తున్నాయి. సుదీర్ఘ కాలంగా అతడి కదలికలు లేకపోవటంతో అతడు సజీవంగా ఉండచకపోవచ్చునని భావిస్తున్నాయి. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి.

# శంషాబాద్ నుంచి ఆరు నగరాలకు ఇండిగో సేవలు

## రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సిఇఒ ప్రదీప్ పణికర్




విమానాశ్రయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న పలువురు ప్రతినిధులు

**శంషాబాద్ సెప్టెంబరు24,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి దేశంలోని ఆరు నగరాలకు ఇండిగో విమాన సేవలను ప్రారంభించనున్నట్లు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సీఈవో ప్రదీప్ పణికర్ ప్రకటించారు. దేశీయ విమాన కనెక్టివిటీని పెంచి విభిన్న సాంస్కృతిక గమ్యస్థానాలను అన్వేషించే ప్రయాణీకులకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చడానికి ఇది ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అగర్తలాకు వారానికి నాలుగు సార్లు విమానాలు నడపనున్నారు. అదేవిధంగా మంగళవారం నుండి జమ్మూకు వారానికి మూడుసార్లు విమానాలు నడుస్తాయని ప్రకటించారు. సెప్టెంబరు 28 నుంచి ఆగ్రాకు వారానికి మూడుసార్లు విమానాలు నడుస్తాయి కాన్పూర్‌కు సెప్టెంబరు 27 నుండి వారానికి నాలుగుసార్లు అనుసంధానించబడుతుందని, సెప్టెంబరు 27నుంచి అయోధ్యకు వారానికి నాలుగు సార్లు ,ప్రయాగ్ రాజ్‌కు వారానికి మూడుసార్లు సెప్టెంబరు 28 నుంచి విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని తెలిపారు. కొత్త నెట్ వర్క్ గురించి జిహెచ్ ఐఎల్ సిఇఒ ప్రదీప్ పణికర్ మాట్లాడుతూ ప్రయాణీకులకు ప్రయాణ ఎంపికలకు మెరుగు పరిచే కొత్త దేశీయ మార్గాలను ప్రవేశపెట్టడానికి మేము సంతోషిస్తున్నామని తెలిపారు. కనెక్టివిటిని మెరుగుపరచడానికి హైదరాబాద్‌కు అక్కడి నుండి అంతరాయంలేని ప్రయాణాన్ని సులభతరం చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# తమిళనాడులో ఎన్ఐఎ దాడులు

## హెచ్‌యుటి ఉగ్రవాద సంస్థ భర్తీలపై పక్కా సమాచారంతో కీలక పత్రాల జప్తు

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** భారత్‌లో ఐసిస్‌కు అనుకూల సంస్థగా పేరున్న హిజ్బ్ ఉత్ తహ్రీర్ (హెచ్‌యుటి) అనే నిషిద్ధ ఉగ్రవాద సంస్థ కార్యకలాపాల కోసం కొత్తగా భర్తీలు చేబట్టిన ట్లు అందిన వార్తలపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) తమిళనాడులో మంగళవారం నాడు ఏకంగా 11 చోట్ల దాడులు నిర్వహించింది. భారత్‌లో ఇస్లామిక్ పాలనకు కుట్ర పన్నుతున్నందుకు, ఐసిస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నందుకు హెచ్‌యుటిపై కేంద్రం ఇప్పటికే నిషేధం విధించడం తెలిసిందే. ఇంతకు ముందు మధ్యప్రదేశ్‌లో విధ్వంసం సృష్టించేందుకు ఈ సంస్థ చేసిన కుట్రలను ఎన్ఐతో పాటు ఆ రాష్ట్ర పోలీసులు భగ్నం చేయడంతో పాటు 16 మందిని అరెస్టు చేయడం తెలిసిందే. భారత్‌కు చెందిన యువతను జిహాద్‌కు వైపు మళ్లించేందుకు కుట్ర పన్నడం, ఎంపిక చేసిన వారికి ఆయుధాల వినియోగం, పేలుడు పదార్థాల వాడకంపై శిక్షణ ఇవ్వడం ఈ సంస్థ ఉగ్రవాదులు చేబట్టారు. తాజాగా తమిళనాడులో ఆ సంస్థ కొత్తగా భర్తీలు చేబట్టినట్లు అందిన వార్తలపై ఎన్ఐఎ పక్కా సమాచారంతో దాడులు నిర్వహించింది. ఈ సంస్థకు చెందిన ఉగ్రవాదులు జీవాయుధ ఆయుధాల వినియోగంలో కొత్తవారికి శిక్షణ ఇస్తున్నట్లు సమాచారం అందింది.

ఈ సంస్థపై చెన్నై సెంట్రల్ క్రైం బ్రాంచ్‌లో ఇప్పటికే కేసు నమోదు కాగా దీని ఆధారంగా ఎన్ఐఎ అధికారులు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చెన్నై, కన్యాకుమారి, పుదుకొట్టై తదితర ప్రాంతాలలో సోదాలు చేబట్టారు. ఈ సందర్భంగా కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఉగ్రవాద సాహిత్యం, ఇతర వస్తువులను జప్తు చేశారు. అదుపులోకి తీసుకున్న వారిని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు.

# ఆహారంలో కల్తీ ఘటనలను సహించం

## ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ వార్నింగ్

**లక్నో, సెప్టెంబరు24:** సామాన్య ప్రజానీకం అనునిత్యం తీసుకునే జ్యూస్‌లు, పప్పుధాన్యాలు, బ్రెడ్ వంటి ఆహార పదార్థాలలో మానవ వ్యర్థాలు కలుస్తున్న ఘటనలు ఇటీవల కాలంలో తరచు వెలుగుచూస్తుండటంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సీరియస్ అయ్యారు.



వీటిని అసహ్యకరమైన చర్యలుగా పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని, వీటివల్ల ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ఆహారంలో కల్తీ ఘటనలపై మంగళవారం అత్యున్నత స్థాయి సమావేశాన్ని యోగి ఆదిత్యనాథ్ ఏర్పాటు చేశారు. అన్ని హోటళ్లు, దాబాలు, రెస్టారెంట్లు సహా ఆహార విక్రయశాలలపై తక్షణమే సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, పోలీస్, స్థానిక యంత్రాంగం మధ్య పూర్తి సమన్వయంతో తనిఖీలు జరపాలి. ఆహార భద్రత విషయంలో ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి యోగి స్పష్టం చేశారు.

# హర్యానా యువత 'డంకీ'లుగా మారుతున్నారు: రాహుల్

**చండీగఢ్, సెప్టెంబరు 24:** హరియాణాలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తీవ్రమైన విమర్శలు చేశారు. యువతకు బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి వైఖరి వల్లే హరియాణా యువత "డంకీ"లుగా మారుతున్నారన్నారు. రాష్ట్రంలోని యువతకు బిజెపి ప్రభుత్వం ఉపాధిని కల్పించకపోవడం వల్ల వారు గత్యంతరం లేక విదేశాలకు వెళ్తున్నారని పేర్కొన్నారు. అక్కడ వారు సరైన వసతి, ఆహారం లేకపోవడమే కాకుండా, చిత్రహింసలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా పర్యటన సమయంలో వారు తమ సమస్యలు చెప్పుకొని బాధపడ్డారని తెలిపారు. హరియాణా నుంచి విదేశాలకు వెళ్లిన వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పేర్కొంటూ వారు మాట్లాడిన వీడియోను షేర్ చేశారు. వీడియోలో కొందరు యువత మాట్లాడుతూ– తమ సొంత రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య



ఉండటం వల్ల తాము ఉపాధి కోసం విదేశాలకు వెళ్ళే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అక్కడ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. రాహుల్ గాంధీ వీడియోను షేర్ చేస్తూ 'హరియాణా ప్రజలు 'డంకీ'లుగా ఎందుకు మారుతున్నారు?' అంటూ ప్రశ్నించారు. బిజెపి చేస్తున్న తప్పుకు యువత తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ శిక్ష అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కారణంగానే వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రులను చూసుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయిందని అన్నారు. హరియాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే యువత తమ కుటుంబాలకు దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడకుండా ఇక్కడే ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఉద్యోగావకాశాలు లేకపోవడంతో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలి వెళ్లే వారిని 'డంకీ'లుగా పిలుస్తారు. అక్టోబర్ 5న హరియాణా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారంలో ఉన్న బిజెపి నుండి అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తోంది. రైతుల సమస్యలు, నిరుద్యోగాన్ని అస్త్రాలుగా చేసుకొని పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తోంది.

# బద్లాంపూర్‌లో అత్యాచార నిందితుడు ఎన్‌కౌంటర్

## మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర పడ్నవీస్ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** మహారాష్ట్రలో గత ఆగస్టు నెలలో సంచలనం రేపిన బద్లాంపూర్‌లో నాలుగేళ్ల వయస్సు గల ఇద్దరు చిన్నారులపై అత్యాచార ఘటనలో నిందితుడు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. సోమవారం సాయంత్రం ముంబ్రా బైపాస్ రోడ్డు వద్ద ఈ ఘటన జరిగినట్లు మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర పడ్నవిస్ మంగళవారం మీడియాకు తెలిపారు. బద్లాంపూర్ అత్యాచార ఘటన అప్పట్లో మహారాష్ట్రలో పెను సంచలనం రేపింది. స్థానిక పాఠశాలలో చదువుకునే ఇద్దరు చిన్నారులపై అదే పాఠశాలలో స్వీపర్‌గా పనిచేసే అక్షయ్ షిండే దారుణానికి ఒడిగట్టగా ఆ ప్రాంత ప్రజలు వేల సంఖ్యలో పాఠశాల వద్ద ధర్నాకు దిగడం దుమారం రేపింది. అప్పట్లో ఆందోళనకు దిగిన వారిని సముదాయించేందుకు స్వయంగా సిఎం ఏక్‌నాథ్ షిండేతో పాటు ఇతర మంత్రులు రంగంలో దిగాల్సి వచ్చింది. ఈ ఘాతుకానికి పాల్పడ్డ అక్షయ్ షిండేను వెంటనే అరెస్టు చేయగా అక్కడే చంపేయాలని స్థానికులు గొడవకు దిగగా అతికష్టం మీద నిందితుడిని పోలీసులు జైలుకు తరలించారు.

కాగా నిందితుడిని సోమవారం సాయంత్రం నవీ ముంబైలోని తలోజ జైలు నుంచి థానే జిల్లా నుంచి బద్లాంపూర్‌కు తీసుకు వెళుతుండగా 6.15 గంటల సమయంలో బైపాస్ రోడ్డు వద్ద ఏఎస్ఐ నీలేష్ మోరే వద్ద వున్న రివాల్వర్‌ను లాక్కుని కాల్పులకు దిగి పారిపోయేందుకు యత్నించాడు. ఈ ఘటనలో ఏఎస్ఐ తృటిలో తప్పించుకోగా పక్కనే వున్న మరో పోలీసు అధికారి అక్షయ్ షిండేపై నేరుగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ షిండేను వెంటనే సమీపం లోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను చని పోయినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనలో పోలీసులు ఆత్మరక్షణ కోసమే కాల్పులు జరి పారని దేవేంద్ర పడ్నవిస్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మొగల్తూరు మీదుగా మచిలీపట్నానికి రైల్వే లైన్

- జన రంజకంగా నడిపే సత్తా కూటమికే ఉంది
- ప్రతి హామీని నెరవేర్చడంలో వెనకడుగు లేదు
- కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ



ప్రభాతవార్త నరసాపురం : సే రే పాలెం అభివృద్ధి చేసి చూపేది ఎన్డీఏ కూటమి ప్రభుత్వం. కేంద్ర, రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమం చేసి చూపే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం శేరేపాలెం గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సభకు గ్రామ సర్పంచ్ తణుకుల మునేశ్వరరావు అధ్యక్షత వహించగా సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి నర సాపురం- మొగల్తూరు-బంటుమిల్లి మీదుగా మచిలీపట్నం వరకూ రైల్వే లైన్ నిర్మించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామ న్నారు. మొగల్తూరులో ఈరైల్వే లైన్కు స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర రాజధానికి రూ. 15వేల కోట్లు. పోలవరంకు రూ. 12వేల కోట్లు కేంద్రం నుండి అదించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లా డుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా సామాజిక పించన్లు పెంపుదల, మెగా డిఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతీ ఇంటికి శుద్ధి చేసిన స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీపావళి పండుగ నుండి ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఆందించనున్నామన్నారు. నరసాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యా ణ్ సారథ్యంలో అధిక నిదులు తీసుకువచ్చి అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు నరసాపురం నియోజక వర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈసభలో నాయకులు కొల్లాటి గోపికృష్ణ నిప్పులేటి తారక రామారావు, గట్టెం శ్రీను, పులపర్తి త్రిమూర్తులు, కవురు శ్రీనివాస్, లక్కు బాబి దూషణపుడి సత్యనారాయణ కత్తులు వాసు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత, పచ్చదనం, దేహదారుడ్యం

# ఆరోగ్యకర జీవితాన్నిస్తాయి

## ఎమ్మెల్యే ఆరిమిల్లి ఆధ్వర్యంలో 2కె రన్ - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







తణుకు ( ప్రభాత వార్త) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం పచ్చదనాన్ని కాపాడుకోవడం దేహదారుధ్యాన్ని కలిగి ఉండడం ఇలాంటివన్నీ ఆరోగ్యకర జీవితాన్నిస్తాయని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం తణుకు నియోజకవర్గం శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2కె రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్యతో పాటు దేహదారుడ్యం కూడా అవసరమని ఈ విషయాన్ని తెలియ చెప్పడానికే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా 2కె రన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరిసరాలు పరిశుభ్రతతో పాటు పచ్చదనంతో నిండి ఉండాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయటం, వేరొకరు వచ్చి అనేది ఉండకూడదని మన స్వభావంలో, మన సంస్కారంలో భాగంగా పరిశుభ్రత ఉండాలన్నారు. మనమే చెత్తకు కేటాయించిన ప్రదేశంలో మాత్రమే చెత్తను వేయాలని సూచించారు. విద్యార్థి దశనుండే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని తద్వారా మంచి సమాజాన్ని నిర్మించుకోగలుగుతామన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, వ్యాయామం కూడా అలవాటు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ మన భారత ప్రధాని సంకల్పంతో ప్రతి ఏటా పరిశుభ్రతా కార్యక్రమాల పేరిట వివిధ కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. మన స్వభావం లో కూడా మార్పు వచ్చినప్పుడే పరిశుభ్రతను అలవర్చుకోగలమన్నారు. తణుకు పట్టణం పచ్చదనం, పరిశుభ్రతలో ఉత్తమంగా ఉండేదని గత ప్రభుత్వ హయాంలో అది కొరవడిందన్నారు. మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. పచ్చని చెట్లు భవిష్యత్తును నిర్మిస్తాయని, అన్ని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు పరిశుభ్రత వలన కలిగే ప్రయోజనాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మంచి పాలన అందించే దిశగా ముందుకు వెళ్తున్నారని, మన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈరోజు 2కె రన్ కు వచ్చిన యువత వచ్చే ఎన్నికల నాటికి ఓటు హక్కును పొందుతారని అన్నారు.



తణుకు పట్టణంలోని శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల నుండి మున్సిపల్ కార్యాలయం వరకు సుమారు ఆరు వేల మంది విద్యార్థులతో 2కే రన్ పచ్చదనం పరిశుభ్రతపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ, స్లొగన్స్ ఇస్తూ ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగింది. 2కె రన్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో మెమెంటోలను అందజేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ సంయుక్తంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదని, వారు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. వారి ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న గొప్ప గొప్ప వ్యక్తులు పారిశుధ్య కార్మికులు అని కొనియాడారు. వైద్య పరీక్షలలో వచ్చిన ఫలితాలను బట్టి వైద్యం అందించడంతో పాటు మందులను అందజేయడం జరుగుతుందన్నారు. తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఈరోజు ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ద్వారా 150 మంది పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. మెడికల్ క్యాంపు సందర్శన సందర్భంలో ఆర్డీవో బి.శివన్నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి రామ్కుమార్ తహసిల్దార్ అశోక్ వర్మ, వైద్యాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛంద సేవ యువతకు మార్గదర్శకం

## మున్సిపల్ కమిషనర్ అంజయ్య



ప్రభాతవార్త నరసాపురం :వై ఎన్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ దినోత్సవ వేడుకలు స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 %ం% 2 ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి నరసాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఎం.అంజయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, 'ఎన్ ఎస్ ఎస్ అంటేనే సామాజిక సేవకు పెట్టింది పేరు. 1969 లో ప్రారంభించిన జాతీయ సేవా పథకం నేటికీ తమ సేవలను సమాజానికి అందిస్తూ, ప్రజలను భాగస్వాములను చేసుకుని ముందుకు వెళుతుంది. స్వచ్ఛంద సమాజ సేవ ద్వారా విద్యార్థి యువత వ్యక్తిత్వం మరియు స్వభావాన్ని పెంపొందించే ప్రాథమిక లక్ష్యంతో ఈ పథకం ప్రవేశపెట్టింది. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడవలసిన భాధ్యత భావి భారత పౌరులైన మీ అందరి పైన ఉందని, నేడు సమాజం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య చెత్తని, ప్రజలలో చెత్త నిర్మూలనపై అవగాహన కల్పించి, ఆ సమస్యను మనం అరికట్టగలిగితే మనం మరియు మన తరవాత తరం వారు చాలా ఆరోగ్యంగా ఉంటారనడంలో ఎటువంటి సందేహం లేదని' అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, కళాశాల జి.బి. మెంబర్ మరియు రిటైర్డ్ సైంటిస్ట్ ఆర్. వి. సుబ్బారావు, డీన్ డాక్టర్ గంధం శ్రీ రామకృష్ణ, హెచ్. ఆర్. డి. డైరెక్టర్ డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్, హెల్త్ అండ్ నర్సింగ్ హెడ్ ఎల్.రాజేంద్ర ప్రసాద్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ ఎస్.యాకోబు, అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.







# ఘనంగా అఖండ అన్నసమారాధన





పెనుమంట్ర, సెప్టెంబర్-24, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రామంలో నరసాపురం కాలువ గట్టుపై వేం చేసియున్న శ్రీవిద్య గణపతి ఆలయం వద్ద ఆదివారం అఖండ అనుసమారాధన ఘనంగా జరిగింది. గ్రామంలోని 21 మంది దాతలు స్వామివారికి సమర్పించిన 21 రకాల వంటకాలను అనుసమారాధనలో భక్తులకు వడ్డించారు. సుమారు ఎనిమిది వేలమంది కి పైగా భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆచంట నియోజకవర్గం వైయస్సార్సీపి పరిశీలకు రాలు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి స్వామి వారిని దర్శించుకుని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డన చేశారు. 11 రోజుల పాటు గణపతి గణపతికి పూజలు నిర్వహించిన అనంతరం ప్రతిష్ట చేసిన గణపతి ప్రతిమను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నరసాపురం కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సొసైటీ మాజీ అధ్యక్షులు కొవ్వూరి బ్రహ్మేశ్వర్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు, ఎంపీటీసీ సభ్యులు గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి,

# పదో తరగతి విద్యార్థుల కోసం

# మానవతా విజయీభవ కరపత్రం ఆవిష్కరణ




తణుకు (ప్రభాతవార్త):పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కెరీర్ గైడెన్స్ కమిటీ ద్వారా రూపొందించబడిన విజయీభవ కెరీర్ గైడెన్స్ కార్యక్రమ కరపత్రాన్ని మంగళవారం తణుకు మండలం విద్యాధికారి మరియు తణుకు జోన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డి మురళి సత్యనారాయణ ఆవిష్కరించారు. స్థానిక రోటరీ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ మానవత సమాజానికి ఎన్నో సేవలు అందిస్తుందని ఉత్తమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా ఉన్న ఈ సంస్థ ముఖ్యంగా విద్యకు ఇంత ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని అన్నారు విజయీభవ కరపత్రం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఇటువంటి కరపత్రాన్ని రూపొందించిన వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కెరీర్ గైడెన్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ కోడూరి రాధా పుష్పవతి మాట్లాడుతూ పిల్లలకు అవసరమైన గైడెన్స్ ఇవ్వడంలో నిపుణులైన వారిని కమిటీగా ఏర్పాటు చేశామని జిల్లాలోని వివిధ విద్యాసంస్థలలో కెరియర్ గైడెన్స్ మరియు నైతిక విలువలు బోధిస్తామని అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మొత్తం మానవత 32 మండలాల్లో ఉందని జిల్లా కమిటీ మరియు మండల నిధులు దాదాపుగా ప్రతి సంవత్సరము 5 లక్షల రూపాయలుతో వివిధ పాఠశాలలలోనీ మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందిస్తున్నారనీ అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వానికి అవసరమైతే మానవతా కెరియర్ గైడెన్స్ కమిటీ సభ్యులు ప్రభుత్వ పాఠశాలలలో తాము కూడా విద్యార్థులకు నైతిక విలువలు కెరీర్ గైడెన్స్ బోధిస్తామని అన్నారు.జిల్లా శాంతి ర్యాలీ కమిటీ చైర్మన్ మరియు తణుకు మండలం అధ్యక్షురాలు కటారి శారదా దేవి ముఖ్య అతిధిని మెమెంటుతో సత్కరించారు. తణుకు మండలం అధ్యక్షురాలు కటారి శారదా దేవి అధ్యక్షతన జరిగిన ఈ జిల్లా కన్వీనర్ ఎస్ వి సతీష్ బాబు, తణుకు మండలం కన్వీనర్ ఆనందం మస్తాన్రావు, కార్యదర్శి బొల్లం రామ కాశి, కోశాధికారి అక్కిన కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షులు కంచర్ల రాజరాజేశ్వరరావు, డైరెక్టర్లు కె వాణి, పాతూరి శివన్నారాయణ సభ్యులు కటారి కాశీ విశ్వనాథ్ రాజు , టి. రామకృష్ణఆకుల శేషుబాబు, ఆలపాటి సోమేశ్వరరావు, బి.వి.ఆర్.కె ప్రసాద్ ,ఏ లక్ష్మి, కొల్లేపర సత్యనారాయణ, ఆలపాటి సుబ్బారావు, వి పార్వతి, ఆకిళ్ళ సుబ్రహ్మణ్యం పాతూరి శివన్నారాయణ పాల్గొన్నారు.

# వాండ్రంలో పోషకాహార మహోత్సవం



ఉండి. సెప్టెంబర్24. ప్రభాతవార్త.: తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ కె వెంకట నాగలక్ష్మి పిలుపునిచ్చారు. ఆకివీడు ప్రాజెక్టు కోలమూరు సెక్టర్ పరిధిలోని వాండ్రం గ్రామంలో ఐసిడిఎస్ సిడిపిఓ వాణి విజయరత్నం ఆదేశాల మేరకు పౌష్టికాహారం మహోత్సవం వాండ్రం అంగన్వాడి కేంద్రం నందు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ కే వెంకట నాగ లక్ష్మి హాజరై మాట్లాడారు. గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు బలమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. రక్తహీనతను అధిగమించేందుకు ఆకుకూరలు ప్రోటీన్లు విటమిన్లు ఉన్న ఆహారం తీసుకోవాలన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి లక్ష్యం




ప్రభాతవార్త నర్సాపురం రూరల్ :రైతుసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్డీయే ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. మంగళవారం నరసాపురం మండలం గొంది గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ, మత్స్య, పశు సంవర్ధక తదితర శాఖల అధికారులు సూచించే పద్ధతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. 90 శాతం సబ్సిడీతో అందించే మిని గోకులాల పశువుల షెడ్లను వినియోగించుకోవాలన్నారు. వ్యవసాయ, ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పైడికొండల కృష్ణ జై బాబ్జి జి శ్రీనివాస్ కే నాగు పి సత్యనారాయణ స్వామి సిహెచ్ పెద్దిరాజు కే శ్రీనివాసులు సిహెచ్ హేమ శ్రవణ్ మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు



# ఆదివాసి చంటి బిడ్డకు..సాయం!

## మానవత్వం చాటుకున్న కూరం ప్రసాద్,





జీలుగుమిల్లి, సెప్టెంబర్–24, ప్రభాతవార్త: ఆదివాసి చంటి బిడ్డకు కష్టం వచ్చింది ఆదుకోండి అంటూ సోమవారం వాట్సాప్ గ్రూపులో వచ్చిన మెసేజ్ కు జీలుగుమిల్లి ఆసుపత్రి హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్ మానవత్వం చాటుకున్నారు. ఇందుకు వెంటనే స్పందించి రూ.10.00 వేలు సాయం చేసి సహృదయాన్ని చాటుకున్నారు. జీలుగుమిల్లి మండలం బొత్తప్పగూడెం గ్రామానికి చెందిన కాక చక్రధరరావు మాధవి ఇటీవల కుమారుడుకు జన్మనిచ్చారు. పుట్టిన బాబుకు గత నాలుగు రోజులు నుండి చిన్న ప్రేగులో సమస్య ఏర్పాడింది. దీంతో విజయవాడ రెయిన్బో హాస్పిటల్ లో చికిత్స చేయగా ఇప్పటి వరకు రూ. 3,00,000 లక్షల వరకు ఖర్చు అయ్యింది. అయిన ఇంకా మెరుగైన వైద్యం, సర్జరీ కొరకు రూ.3.00 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని చేతులెత్తి నమస్కరిస్తూ, రెక్కాడితే డొక్కడని ఆ కుటుంబం సామాజిక మాధ్యమాల ద్వారా (ఫోన్–పే, జి–పే, కాక సుమన్: 94945 97030) దాతలు సాయం కోరిన విషయం విధితమే! ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తన వంతుగా బాబు వైద్య ఖర్చులు కోసం సాయం అందించానని తెలిపారు. బాబును కోసం దాతలు ముందుకు వచ్చి శక్తి కొలది సాయం చేయాలని కోరారు.

## బొరగానికి ట్రైకార్ చైర్మన్ పదవి పై! నాలి శ్రీను హర్షం



జీలుగుమిల్లి–ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసరావుకు ట్రైకార్ చైర్మన్ పదవి వరించడంపై మండలంలోని పి అంకంపాలెం ఎంపీటీసీ సభ్యులు నాలి శ్రీనివాసరావు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాలి మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, పోలవరం గెలుపు కోసం శక్తి కొలది పని చేశారన్నారు. పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పేరున్న బొరగానికి ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అన్నారు.

# భక్తులతో కిటకిటలాడిని మద్ది ఆలయం

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దేవాలయంలో స్వామి వార్కి ప్రీతికరమైన రోజు మంగళవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులతో కిటకిట లాడింది. స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణా రూ. 1,20,643 సమకూరింది. బొర్రంపాలెం పిహెచ్సి సిబ్బంది భక్తులకు వైద్య సేవలందించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగ గంటి రంగారావుల పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## రాష్ట్ర కన్స్యూమర్ ప్రొడక్షన్ కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా మాజీ మంత్రి పీతల సుజాత నియామకం



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర మాజీ మంత్రి, చింతలపూడి మాజీ శాసనసభ్యురాలు పీతల సుజాతను రాష్ట్ర కన్స్యూమర్ ప్రొడక్షన్ కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా మంగళవారం నియమించారు. మాజీ మంత్రి పీతల సుజాత వీరవాసరం మదలంలో ఉపాధ్యాయినిగా పనిచేస్తూ, 2004లో టిడిపి అభ్యర్థిగా ఎమ్మెల్యే పోటీచేసి విజయం (ఎస్‌సి) అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2014లో టిడిపి ఆనాటి చంద్రబాబు మంత్రి వర్గంలో ప్రప్రథమంగా రాష్ట్ర సుజాతకు 2009, 2019, 2024 లలో జరిగిన అసెంబ్లీ తెలుగుదేశం పార్టీని విడనాడకుండా పార్టీ విజయం కోసం సేవలందించడంతో వీటిని అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని ఆచంట నియోజకవర్గంలో సాధించారు. అనంతరం చింతలపూడి ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందారు. మంత్రి పదవిని పొందారు. పీతల ఎన్నికలలో టిక్కెట్లు రాకపోయినా కృషి చేస్తూ అంకితభావంతో పార్టీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రథమలిస్టులోనే అమెకు క్యాబినెట్ హెూదా కలిగినా రాష్ట్ర కన్స్యూమర్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా నియమించారు. ఈ పదవిని పొందిన ప్రప్రథమ మహిళా నాయకురాలిగా పీతల సుజాత గుర్తింపు పొందారు.

# పొలం పిలుస్తోంది



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం వడలమ్మ గుడి ఏరియాలోని నిడమర్రు మండలం వ్యవసాయ శాఖ అధికారి ఎస్ గీతాదేవి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా నిడమర్రు మండలం జనసేన అధ్యక్షుడు బాసిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ పొలంలో ఆకుముడుత నివారణకు సెల్లా పర్పస్ 50% త్రీ ఎంఎల్ఓ ఒక లీటర్ నీటిలో కలిపి పిచ్చిగారి చేయవలెను అని తెలిపారు అలాగే బ్లేడు తెగులు నివారణకు డయా డయల్ ఎం 45. ఒక లీటర్ నీటిలో మూడు గ్రాములు కలిపి ప్లాంటా మిషన్ 2 %ఎత్రీ% కలిపి పిచ్చికారి చేయాలని తెలియజేసి నారు అలాగే మధ్యాహ్నం ఎన్నికే పల్లి గ్రామంలో గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా జీవామృతం తయారు విధానం గురించి నిడమర్రు మండలం మెంటల్ ఎం లక్ష్మి వివరించారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి మత్స్యశాఖ అధికారి ఎల్ ఎస్ సి ఎస్ లో కే సాయి హనుమంతరావు ఏ ఈ ఓ జ్యోతి పవనపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు అలుమోలు అరుణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు

## మంచి ప్రభుత్వం కరపత్రాల పంపిణీ



ప్రభాతవార్త నరసాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నరసాపురం నియోజకవర్గంలోని ఏడవ వార్డులో ప్రతి ఇంటి గడపగడప కి కరపత్రాలు పంపిణీ, స్టిక్కర్ల పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడ అభిమానులు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు. సంకు భాస్కర్ నాయుడు నంద్యాల బాబు కోటిపల్లి బాబు మూర్తి ఎండి మౌలాలి తదితరులు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి ముప్పర్తిపాడు పాఠశాల విరాళం



అత్తిలి – సెప్టెంబర్ 24 ( ప్రభాత వార్త ): విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయార్థం నిధి కి గణపవరం మండలం ముప్పర్తిపాడు అప్పర్ ప్రైమరీ పాఠశాల వారు విరాళం అందచేశారు. ఈమేరకు 25 వేల 130 రూపాయల చెక్కును ఉంగుటూరు శాసన సభ్యుడు పచమట్ల ధర్మరాజు కు అందచేశారు. పాఠశాల విద్యార్థుల దాతృత్వం పట్ల ఎమ్మెల్యేధర్మరాజు , ఎం ఈ ఓ పి . శేషు , గ్రామ విద్యాదాత అల్లూరి బదరి నారాయణ అభినందించారు.

# పాలి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



అత్తిలి – సెప్టెంబర్ 24 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం పాలి, అత్తిలి గ్రామంలోని బొంతువారిపాలెం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు రైతుల సమ్యస్యల పై తీసుకోవాల్సిన చర్యలను తెలిపారు. ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రతి మంగళవారం, బుదవారం ప్రతి రోజు రెండు గ్రామాలలో వారానికి 4గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు. బుధవారం ఉరడాళ్లపాలెం మధ్యాహ్నం గుమ్మంపాడు గ్రామలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో వ్యవసాయ అధికారి టి. కే.రాజేష్,పశు సంవర్ధక శాఖ ఏ. డి. నరసింహారావు,ఫిషరీస్ అసిస్టెంట్ నరేంద్ర , పాలి వి ఏ ఏ శిరీష ,మండల ఛాంబర్ అధ్యక్షులు అనాల ఆదినారాయణ, పుతినీడి శ్రీను, ఆల్తి సత్యనారాయణ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శ్రీలంక లో కమ్యూనిస్టులు విజయం స్ఫూర్తి గా తీసుకోవాలి .



అత్తిలి,సెప్టెంబర్ 24– ( ప్రభాత వార్త ): శ్రీలంకలో కమ్యూనిస్టుల విజయం స్ఫూర్తితో సీపీఐ శ్రేణులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా శక్తి వంచన లేకుండా శ్రమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపు నిచ్చారు. అత్తిలి రిక్షా స్టాండ్ వద్ద జరిగిన సీపీఐ తణుకు ఏరియా సమితి సమావేశంలో భీమారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శ్రీలంకలో పాలకుల అవినీతి, స్వార్థపూరిత పాలనతో ఆదేశం తీవ్ర సంక్షోభానికి గురైన పరిస్థితుల్లో సంక్షోభాల నివారణ నీతివంతమైన పాలన కమ్యూనిస్టులతోనే సాధ్యమని భావించి ఆదేశ ప్రజలు కమ్యూనిస్టులకు పట్టం కట్టారన్నారు.నేడు మన దేశంలోను పాలకుల అవినీతి, స్వార్థపూరిత పాలన, అధికారమే ధ్యేయంగా ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారం చేపట్టి ఇచ్చిన హామీల అమలుకు విపరీతంగా అప్పులు తెచ్చి కోలుకోని రీతిలో తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనదేశంలోను కమ్యూనిస్టులకు పట్టం కట్టే పరిస్థితులు ఉత్పన్నం కాక తప్పదన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చే పరిస్థితులు కనిపించడం లేదన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకు రైతాంగం, వ్యవసాయ కూలీలు, కార్మికులు, శ్రమజీవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేయాలని భీమారావు కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొద్దాని నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా పనిచేసేది కమ్యూనిస్టులేనన్నారు. సీపీఐ తణుకు ఏరియా కన్వీనర్ టి.అప్పలస్వామి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు , త్రాగునీరు లాంటి మౌలిక వసతుల కల్పనకు,రైతులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తి దారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ద్వారా సీపీఐ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. సీపీఐ ఏరియా సమితి సభ్యుడు జక్కుల వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు మంగం పెంటయ్య, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో తెలివైన పిల్లలు : కలెక్టర్ నాగరాణి



అత్తిలి –సెప్టెంబర్ 24 ( ప్రభాత వార్త) : గర్భిణీలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. అత్తిలి మండలం మంచిలి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధ కృష్ణ తో కలిసి సామూహిక సీమంతాలు చేశారు. పోషక అభియాన్ కార్యక్రమం క్రింద ప్రభుత్వం సురక్షితమైన ప్రసవాల కోసం పోషకాహారాన్ని అందిస్తోందని కలెక్టర్ అన్నారు. పోషకాహారం తీసుకోవటం వల్ల పుట్టబోయే బిడ్డ తెలివైన వారుగా ఉంటారన్నారు. ఆరోగ్యవంతమైన బిడ్డ కోసం ఆహారం విషయంలో రాజీపడొద్దన్నారు. రక్తం లో హిమోగ్లోబిన్ 13 పైనే ఉండాలన్నారు. గర్భిణీలు పొరపాటునకూడా జంక్ ఫుడ్ తినవద్దని హితవుపలికారు. ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బి. సుజాతా రాణి , సిడిపిఓ ప్రమోద కుమారి , పర్యవేక్షకురాలు పి . మహాలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ నుండి కొత్త పింఛను నమోదు: ఎమ్మెల్యే ఆరిమిల్లి



అత్తిలి – సెప్టెంబర్ 24 ( ప్రభాత వార్త ): అర్హులకు పింఛను ఇచ్చే విధంగా అక్టోబర్ నుండి కొత్త పింఛను నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధ కృష్ణ అన్నారు. అత్తిలి మండలం మంచిలి గ్రామం లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో ఎమ్మెల్యే రాధ కృష్ణ పాల్గొన్నారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని అన్నారు. 3 రాజధానిలో పేరుతో మూడు ముక్కలుగా ఆడరాని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి తీరతామని చెప్పారు. దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్లను అందచేస్తామన్నారు. రైతులకు ప్రభుత్వం ద్వారా టార్పలిన్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. తిరుపతి లడ్డును కల్తీ చేశారని అన్నారు. డిప్యూటీ సీఎం ప్రాయశ్చిత్తం దీక్ష చేపట్టామన్నారు. తమ ప్రభుత్వం అన్ని మతాల మనోభావాలను గౌరవిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాలను అమలు చేస్తూ ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.జిల్లా లో 2 లక్షల 33 వేలమంది పింఛను దారులకు ప్రతినెలా 97 కోట్లు అందచేస్తున్నట్లు తెలిపారు. జిల్లా లో 11 అన్న కాంటిన్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. వరదల సమయంలో ముఖ్యమంత్రి సమీక్ష ద్వారా అన్ని సమస్యలపై చర్చించారని అన్నారు . ఈ నెల 28 న మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం క్రింద పీఎం ఏ వై గృహాలు మార్చి 2025 లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమములో అత్తిలి మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ , కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ ,అత్తిలి ఎంపిపి సుంకర నాగేశ్వరరావు , పట్టణ టీడీపీ అధ్యక్షుడు పూతి నీడి శ్రీనివాస్ , కొరిపల్లి హరి , దాసం బాబ్జి , కలిగితి దయానంద మూర్తి , కేతా సత్యనారాయణ , శిరగాని నాగు , తహసీల్దార్ దశిక వంశీ , తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది, ద్వారా వ్యవసాయం పై రైతులకు అవగాహన కార్యక్రమం



కొయ్యలగూడెం ప్రభాతవార్త సెప్టెంబర్ 24 :వరి పంటకు ఎండ తెగులు రాకుండా రైతులు ప్లాంట మైసిన్ పిచికారి చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు తెలిపారు. మండలంలో అచ్చుతాపురం, పొంగుటూరు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏవో చెన్నకేశవులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేసే పథకాలను రైతులంతా వినియోగించుకోవాలని అన్నారు. వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి సాధించడానికి రైతులు సిద్ధం కావాలని అన్నారు. రైతు సోదరులు, జీవన ఎరువులు, పురుగు మందులు, విధిగా వాడాలని సూచించారు. రైతులు వ్యవసాయం చేసుకోవడానికి కావలసిన రోట వెల్టర్, కల్టివేటర్స్, స్ప్రేర్స్, తార్పాయిన్లు, రాయితీలతో ఇచ్చే పనిముట్లను వ్యవసాయ శాఖ ద్వారా అందజేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎం.నాగమణి, టిడిపి, జనసేన పార్టీల నాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ, వెటర్నరీ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నెలమూరులో "ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం"



పెనుమంట్ర–ప్రభాతవార్త : మండలంలోని నెలమూరులో "ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం" జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైనా జనసేన నేత కోయ వెంకట కార్తీక్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన 100 రోజుల పాలనలో సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో భాగంగా చేసిన అభివృద్ధి, సంక్షేమం మరియు చేయబోయే పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు . అమలుకు కట్టుబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నెలమూరు సర్పంచ్, ఎంపీటీసీ, ఎన్డీఏ కూటమి నాయకులు పంచాయతీ సిబ్బంది, మెడికల్ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులతో రైతులకు మేలు: ఎమ్మెల్యే పితాని



పోడూరు, సెప్టెంబర్ 24,ప్రభాత వార్త: రైతులకు ఆధునిక పద్ధతులతో అన్ని విధాలా మేలు జరిగేలా మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు.మండలం లో గుమ్ములూరు గ్రామం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమానికి ఎమ్మెల్యే పితాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులతో చర్చ గోష్టి నిర్వహించారు.అనంతరం రైతులతో పలు విషయాలు తెలిపారు. త్వరలోనే రైతులకు సబ్సిడీపై టార్పాలిన్స్ మరియు చిన్న టాక్టర్లు అందిస్తామని తెలిపారు.రైతులకు తమ ధాన్యాన్ని దగ్గరలో ఉన్న రైస్ మిల్లులకు పంపించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని రైతులకు 48 గంటల్లో దాన్యం నగదు జమ చేయుట జరుగుతుందని ధాన్యం మద్దతు ధర కింటాకు 2320 గ్రేడ్ ఏ రకం , 2300 సాధారణ రకం అని తెలియజేశారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సాంకేతిక సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు . డ్రోన్ స్ప్రేయింగ్ ప్రత్యక్షంగా పరిశీలించారు. మారుటేరు శాస్త్రవేత్త డాక్టర్ భువనేశ్వరి గారు మాట్లాడుతూ వరిలో ఎండాకు తెగులను నివారించుటకు గాను నీటి యాజమాన్య పద్ధతులు పాటించి నత్రజని వాడకాన్ని తగ్గించి నివారణకు గాను ప్లాంటోమైసిన్ 1 గ్రాము లీటర్ నీటికి, కాపర్ఆక్సి క్లోరైడ్ 2 గ్రాములు లీటర్ నీటికి వాడాలని తెలియపరిచారు. డాక్టర్ కృష్ణాజి గారు మాట్లాడుతూ యూరియాను మూడు దపాల గాను పొటాష్ ను రెండు దఫాలు గాను మరియు సూపర్ ను దమ్ములో వేసుకోవాల్సిందగా తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల సోనియా,ఆచంట మండల జడ్పిటిసి సభ్యులు ఉప్పలపాటి సురేష్ బాబు, రుద్రరాజు రమేష్ రాజు, పోడూరు మాజీ ఎంపీపీ పెనుమత్స రామభద్ర రాజు, దొంగసూర్య ప్రసాద్, వర్ధనపు కాసు, కుక్కల దుర్గారావు, రుద్రరాజు సుబ్రహ్మణ్యం రాజు, పితాని సూర్యనారాయణ, కడలి నాగలక్ష్మి, దూడే వెంకటలక్ష్మి, రవి హరీష్,గ్రామ రైతు సేవ కేంద్రం ఇంచార్జ్ అవినాష్, ఏవో జి. సత్యనారాయణ, ఏఈఓ ప్రియాంక మరియు వివిఏ లు తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు వ్యక్తులు అరెస్ట్



ప్రభాతవార్త కొయ్యలగూడెం సెప్టెంబర్ 24 మండల కేంద్రంలో జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎస్సై చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం బయన్నగూడెం గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను, అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండే రెండు కోడిపుంజులను 7520/– నగదు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాదినపరచుకొపోవడం జరిగిందని, కోడిపందాలు నిర్వహిస్తూ పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని, ఎస్సై తెలిపారు.

# కొనసాగుతున్న విరాళాల వెల్లువ

తణుకు (ప్రభాత వార్త): విజయవాడ వరద బాధితులకు ఏదో విధంగా సహకరించాలని ప్రతీ రంగం నుంచీ విరాళాలు అందించి పెద్ద మనసు చాటుకుంటున్నారని తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ అన్నారు. ఈమేరకు మంగళవారం తణుకు బెల్ వెదర్ స్కూల్ విద్యార్థులు, యాజమాన్యం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 2,00,000/– రూపాయల విరాళాన్ని చెక్ రూపంలో తణుకు శాసన సభ్యులు శ్రీ ఆరిమిల్లి రాధాకృష్ణ గారికి పార్టీ క్యాంపు కార్యాలయం లో అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు వారి పోకెట్ మని ని విరాళంగా అందించడం అనేది వారి వయసుకు మించిన ఆలోచన అని, చిన్న వయసు లో పెద్ద మనసుతో ఆలోచించడం అభినందనీయం అన్నారు. ఎన్నడూ లేని విధంగా విజయవాడ కు పెద్ద ఎత్తున వరదలు సంభవించాయని ఇటువంటి విపత్కర పరిస్థితి లో ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టారని ప్రభుత్వం తో పాటు సామాన్య ప్రజలు కూడా ముందుకు వచ్చి వారికి తోచిన విధంగా సహాయం అందించి బాధితులకు అండగా నిలబడ్డారని అన్నారు. ఇటువంటి విపత్తుల సమయంలో సహృదయంతో విరాళాలు అందించిన దాతలందరికీ ఎమ్మెల్యే రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు .

# ఎంపి ట్రైకార్ ట్రైనర్ ఛైర్మన్‌గా బొరగం శ్రీనివాసులు




జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : ఎంపి షెడ్యూల్డ్ తెగల సహాకర ఆర్థిక సహకారం (ఎపి ట్రైకర్) చైర్మన్‌గా పోలవరం నియోజకవర్గానికి చెదిన టిడిపి సీనియర్ నాయకులు బొరగం శ్రీనివాసులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం నియమించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరిజిల్లాలోని పోలవరం (ఎస్‌టి) అసెంబ్లీ నియోజకవర్గం నుండి ట్రైకార్ చైర్మన్‌గా బొరగం శ్రీనివాసులను సిఎం చంద్రబాబు నియమించడంలో నియోజకవర్గంలోని పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బొరగం శ్రీనివాసులకు 2024 ఎన్నికల్లో పోలవరం నుండి టిడిపి అభ్యర్థిత్వాన్ని ఆశించినా , జనసేనకు ఇవ్వటంతో ఆయన టిడిపి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసే అవకాశం దక్కలేదు. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరపున, 2019లో టిడిపి తరపున పోలవరం ఎమ్మెల్యేగా పోటీచేసినా విజయం సాధించలేకపోయారు. గత పది సంవత్సరాల నుంచి టిడిపిలోనే నాయకునిగా కొనసాగారు. ప్రస్తుతం పోలవరం నియోజకవర్గంలో టిడిపి కన్వీనర్‌గా పదవిలో ఉన్నారు. పోలవరం మండలంలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగుతూ ఉండగా బొరగంను రాష్ట్ర ట్రైకార్ చైర్మన్‌గా నియమించినట్లు సమాచారం రావటంతో సభలోనే పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, కూటమి నాయకులు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. పోలవరం ఏఎంసి ఛైర్మన్ పారేపల్లి రామారావు తదితర నాయకులు బొరగంను అభినందించారు.

## రక్తహీనతను అధిగమించాలి. అంగన్వాడి సూపర్వైజర్ మేరీ పిలుపు.



ఉండి. సెప్టెంబర్24. ప్రభాత వార్త: గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర్ బాలికలు రక్తహీనతను అధిగమించాలని అంగన్వాడి సూపర్వైజర్ పి. మేరీ పిలుపునిచ్చారు. ఆకివీడు ప్రాజెక్టు పరిధి కలిసిపూడి అంగన్వాడి కేంద్రం నందు పౌష్టికాహార మహెూత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలిక ఉద్దేశించి పి .మేరీ మాట్లాడుతూ రక్తహీనతను అధిగమించేందుకు ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. పండంటి బిడ్డ జన్మకు ఆరోగ్యానికి బలమైన ఆహారం ఎంతో అవసరం అన్నారు. గర్భిణీలు బాలింత తల్లులకు రక్తహీనత ఉంటుందన్నారు. అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే పౌష్టిక ఆహారం ద్వారా రక్తహీనతను తల్లులు సద్వినియోగం చేసుకొని అధిగమించాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. తరచూ కాచి చల్లార్చిని నీరు మాత్రమే తాగాలన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేసబోయిన జానకి, ఎంపీటీసీ , దంగేటి రామలింగేశ్వరరావు, అంగన్వాడి కార్యకర్తలు మేరీ, వరలక్ష్మి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్‌గా కె.వి.రమణ

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీ కమిషనర్‌గా ఇక్కడ మేనేజర్‌గా పని చేస్తునన కె.వి రమణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ కమిషనర్‌గా పని చేస్తున్న నరేంద్ర కుమార్‌ను వెంకటగిరికి బదిలీ చేశారు. రెండు, మూడు రోజుల్లో కమిషనర్‌గా రమణ పదవీబాధ్యతలు స్వీకరించనున్నారు.

## మద్ది ఆలయ ఈవోగా చందన

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయ ఈవోగా అసిస్టెంటు కమీషనర్ ఆర్.వి. చందన నియమితులయ్యారు. ఆమె కాకినాడ ఎం.ఎస్.ఎన్ ఛారిటీస్ ఏసీగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడను వస్తున్నారు. ఇప్పటి వరకు మద్దిలో పని చేసిన ఈవో ఆకుల కొండరావును గుడ్లవల్లేరు మండలం వేమవరం కొండాలనమ్మ ఆలయం ఈవోగా బదిలీ అయ్యారు.


**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# ఏలూరు జిల్లాకు పరిశోధనా కేంద్రం కృషి విజ్ఞాన కేంద్రాలను తీసుకువస్తా ఎమ్మెల్యే రోషన్‌కుమార్

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతాంగం శ్రేయస్సు కోసం ప్రవేశపెట్టిన పొలం పిలుస్తోంది రా అనే కార్యక్రమాన్ని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ పిలుపునిచ్చారు. కామవరపు కోట మండలం ఆడమిల్లిలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం సర్పంచ్ గూడపాటి కేశవరావు అధ్యక్షతలన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది రా అనే కార్యక్రమం వారంలో రెండు రోజులు జరుగుతుందన్నారు. జిల్లాల పునర్విభజన తర్వాత ఏలూరు జిల్లాకు ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. ఏలూరు జిల్లాలో వరి పరిశోధన కేంద్రాన్ని , కృషి విజ్ఞాన కేంద్రం మంజూరునకు కృషి చేస్తానని హర్ష ధ్వానాల మధ్య ప్రకటించారు. ఎంపి పుట్టా మహేష్ యాదవ్ పామాయిల్ రైతులకు చేసిన సహకారాన్ని వివరించి ఆయనను ప్రత్యక్షంగా అభినందనలు తెలిపారు. చింతలపూడి నియోజకర్గంలో సిసిరోడ్లు నిర్మాణానికి రూ. 22 కోట్లు ప్రభుత్వం తరపున మంజూరు చేసిందని, త్వరలోనే ఈ గ్రాంటుతో నిర్మాణపు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా రామకృష్ణ మాట్లాడుతూ పామాయిల్ తోటల్లో తెల్లదోమ తెగులు విపరీతంగా ఉందని, త్వరలోనే పామాయిల్ రైతులతో, ప్యాక్టరీలతో సమావేశానిన ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌ను కోరారు. రైతాంగం పశుపోషణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘాల




ప్రధానకార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, కామవరపుకోట టిడిపి మండలలాధ్యక్షులు కిలారు సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్, చింతలపూడి మాజీ ఏఎంసి ఛైర్మన్లు కోనేరు వెంకట సుబ్బారావు, తూతా లక్ష్మణరావు, టిడిపి నాయకులు పారేపల్లి రామారావు, గుత్తా సాయివర ప్రసాద్, ఒంటెద్దు ఏసువర ప్రసాద్, జుజ్జూరు బాబ్జి తదితరులు ప్రసంగించారు. ఆడమిల్లిలో ఎమ్మెల్యేరోషన్‌కుమార్‌కు ఘనస్వాగతం లభించింది. ఎద్దుల ఒడి, కరళడప్పు వాయిద్యాలతో, గంగిరెద్దుల విన్యాసాలతో స్వాగతం లభించింది. ఎమ్మెల్యే వినూత్నంగా వంటెద్దు బండిపై ప్రత్యేక ఆకరర్షణగా నిలిచారు. ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తుల ప్రదర్శన తదితరుల ప్రదర్శనలను ఆయన ప్రారంభించారు. చింతలపూడి ఏ.డి.ఎ బి.నాగకుమార్, ఉద్యాన శాఖాధికారి జి. లక్‌పతిలు మాట్లాడుతూ వ్యవసాయ పథకాల గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రోషన్‌కుమార్ పలువురు నాయకులను, అధికారులను, ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజయవాడ వరదల్లో విశేషంగా సేవలందించిన ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌ను ప్రత్యేకంగా మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, గూడపాటి కేశవను, జుజ్జూరు బాబ్జిలను ఘనంగా సన్మానించారు. సొంగా రోషన్‌కుమార్ ఎస్‌ఆర్‌కె టీమ్ సభ్యులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.



మెగాస్టార్ చిరంజీవికి కి అభినందనలు తెలియజేసిన ఎక్సమ్మెల్యే బండారు ప్రముఖ సినీ నటులు మెగాస్టార్ చిరంజీవి కి గిన్నీస్ బుక్ ఆఫ్ ది రికార్డు లో చోటు సంపాధించుకున్నందుకు గాను నరసాపురం మాజీ శాసనసభ్యులు లిబండారు మాధవ నాయుడు అభినందనలు తెలియజేశారు. చిరంజీవి కి దక్కిన విశిష్ట గౌరవం మన తెలుగు వారికి గుర్తింపు పెంచుతుందన్నారు .156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో సినీ అభిమానులను అలరించినందుకు చిరంజీవి కి గిన్నీస్ బుక్ లో చోటు దక్కింది. ఇది తెలుగువారందరికీ గర్వకారణం అన్నారు.
ప్రభాతవార్త నరసాపురం



# ఎలుక నిర్మూలనకు బ్రోమోడైల్ మందు పంపిణీ

కాళ్ల సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)సామూహిక ఎలుకల నిర్మూలనకుబ్రోమోడైలోన్ ఎరమందును రైతులు ఒకేసారి పెట్టాలనిపశ్చిమ గోదావరి జిల్లా వనరుల కేంద్రం ఏవో జి.బాలనాగేశ్వరమ్మ తెలిపారు. మండలం పెదమిరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ రైతు సేవా కేంద్రాల్లో బ్రోమోడైలోన్ ఎరమందును ఈనెల 25న పంపిణీ చేయబడుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా పొలంలో పరిశీలించి ఆకు ఎండు తెగులు , ఆకు ముడత ఉన్నాయని వీటిని అధిగమించడానికి పొలంలోని నీటిని బయటకు తీసి మరలా మంచినీటిని పెట్టుకోవాలన్నారు. నత్రజని ఎరువు వాడకంను తగ్గించాలని సూచించారు. పొటాష్ ఎరువును ఎకరానికి 15 నుంచి 20 కేజీలు వేసుకోవాలని, ఆకు ఎండు తెగులు నివారణకు గాను ప్లాంటమైసిన్ 100 గ్రాములు ఒక ఎకరానికి మరియు కోసైడ్ మందులను కలిపి 15 రోజులు వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు. ఆకుముడత నివారించుటకు ఎసిఫేట్ 1.5 మందును పిచికారి చేసుకోవాలన్నారు. మండల పశు



సంవర్ధక శాఖ అధికారి జి. చంద్రబాబు మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా గేదెలను కొనుగోలు చేసుకొనుటకు రుణాలు ఇప్పిస్తామన్నార్. మండల వ్యవసాయ అధికారి జయవాసుకి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ రైతులు అధిక దిగుబడులు సాధించి వచ్చన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

# మహిళలు చిన్నపిల్లల కేర్ ఇన్స్టిట్యూట్ లు హెూం ల పై దృష్టి పెట్టండి...
## ఏలూరు జిల్లా కలెక్టర్

ఏలూరు,సెప్టెంబర్ 24: ప్రభాతవార్త :జిల్లాలో ఉన్న (ఉమెన్ అండ్ చిల్డ్రన్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ )మహిళలు మరియు పిల్లల కొరకు నిర్వహిస్తున్న హెూమ్ లు ఏమైతే ఉన్నాయో వాటన్నింటిని సమగ్రంగా దర్యాప్తు జరిపి నివేదిక ఇచ్చే విధంగా సంబంధిత కమిటీలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో చిల్డ్రన్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ నిర్వహణ విధి విధానల పై జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ మధ్యకాలంలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఎవరైతే నిర్వహిస్తున్నారో ఆ నిర్వాహకులు లేదా అందులో పనిచేసే సిబ్బంది అక్కడ ఉండే పిల్లల పైన చేసే వివిధ రకాల అకృత్యపు చర్యలు,చట్ట వ్యతిరేకమైన చర్యల వలన బాధింపబడుతున్న విషయాలు ను ఆధారంగా చేసుకొని భవిష్యత్తు లో ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి నిఘా వుంచే దిశగా జిల్లాలో ప్రత్యేకంగా జాయింట్ యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఎన్సీపీ సీఆర్ గైడ్లైన్స్ ప్రకారం సిసిఐ లు హాస్టల్ లు,మరియు ఇతర ప్రైవేటు లేదా స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే హెూమ్ లకు రిజిస్ట్రేషన్ లు ఏ విధంగా జరగాలి అనే వాటిపైన విధి విధానాలను తయారు చేసి వాటిని పటిష్టంగా అమలు జరిపేందుకు ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సంబంధించి డీఈవో , చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ కు సంబంధించి డిసిపిఓ , డిపిఓలతోను డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్ తోను , ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ పిడి తోను కలిపి ఒక యాక్షన్




ప్లాన్ తయారు చేయడానికి ఈ సమావేశంలో సమీక్షించారు. మండల స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేసే విధంగా,పోలీసు శాఖ నుంచి ఎస్ హెచ్ ఓ ,జి ఎం ఎస్ కే, సిడిపిఓ , ఎంఈఓ లను పెట్టి ఒక కమిటీగా రూపొందించాలని నిర్ణయించారు. అదేవిధంగా వీటిలో హెూమ్స్ నిర్వహించే వాళ్ళందరూ వాళ్ళ స్టాండర్డ్ ప్రమాణాలు అన్ని ఖచ్చితంగా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ తనిఖీ సమయంలో తనిఖీ చేయవలసిన అంశాల పట్ల ఒక చెక్ లిస్ట్ కూడా తయారుచేయాలని సమావేశం నిర్ణయించింది. సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి కె. పద్మావతి, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ కె. దుర్గాప్రసాద్ , జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్ సూర్య చక్రవేణి తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో అధిక దిగుబడినిచ్చే సాగును రైతులకు అందాలి
## కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ

పెనుమంట్ర–ప్రభాతవార్త: తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి నిచ్చే మేలైన సాగు రైతుకు అందించాలని కేంద్ర భారీ పరిశ్రమల ఉక్కు శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. మంగళవారం ఆచంట మండలం కరుగోరుమిల్లిలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ హాజరయ్యారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు సర్వీస్ ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోచిస్తున్నాయని భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు . గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో రైతుల పేరున చెల్లిస్తానన్నా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించకపోవడంతో విపత్తులకు రైతులు నష్టపోయారని ఆరోపించారు. ధాన్యం బకాయిలు చెల్లించకపోవడంతో కూటమి ప్రభుత్వం రూ. 1600, కోట్ల రూపాయలు రైతుల బకాయిలను చెల్లించిందన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో మెళుకువలు తెలిసిన రైతులతో రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. వరితోపాటు ఇతర పంటలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. విషతుల్య ఆహారాన్ని వద్దంటూ ఆర్గానిక్ వ్యవసాయంపై ఆసక్తి చూపుతున్నారని చెప్పారు వ్యవసాయ ఖర్చులు తగ్గించి దిగుబడి పెంచేలా పొలం పిలుస్తుంది



పొలంబడి కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించాలని కోరారుకోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ పితాని సత్యనారాయణ పరిశీలించారు. అనంతరం పొలంలో డ్రోన్ సహాయంతో పురుగుల మందు పిచికారిని ప్రదర్శనలో తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ జెడ్ వెంకటేశ్వరరావు, సర్పంచ్ అల్లం పద్మావతి సూర్యప్రకాష్, జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, దిగమర్తి సూర్యకుమారి, సీడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సలాది మురళీకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు కేతా మీరయ్య, జనసేన మండల అధ్యక్షులు జవాజి బాలాజీ, తమ్మినేడి ప్రసాద్ మరియు రైతులు, జనసేన బిజెపి టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 297 కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి
## రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి
## అగిరిపల్లి మండలంలో రూ. 35.10 లక్షలతో నిర్మించనున్న రోడ్లకు శంఖుస్థాపన చేసిన మంత్రి పార్థసారథి

అగిరిపల్లి/ఏలూరు, సెప్టెంబర్, 24: ప్రభాతవార్త : దెబ్బతిన్న రోడ్లను 297 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరిపల్లి మండలంలో రూ. 35. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు మంత్రి మంగళవారం శంఖుస్థాపనలు చేశారు. అగిరిపల్లి మండలం సగ్గూరు లో 8. 5 లక్షల రూపాయలతో యాదవుల బజార్ వద్ద నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారి అభివృద్ధి ని నిర్లక్ష్యం చేసిందని, రాష్ట్రంలో ఎక్కడచూసినా గోతులు పడిన రోడ్లు, అటువంటి రోడ్లపై ప్రయాణాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడేవారన్నారు. రవాణా, రహదారులు బాగుంటేనే అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. వర్షాలు పూర్తిగా తగ్గినతరవాత నుండి రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టి, త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి చెప్పారు. జిలాల్లోని అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలోని దెబ్బతిన్న రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని మంత్రి తెలియజేసారు. అనంతరం కొమ్మూరు గ్రామంలో రూ. 12 .05 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు పనులకు, వట్టిగుడిపాడు గ్రామంలో రూ.14. 55 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు మంత్రి పార్థసారథి శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, రహదారులు, భవనాల శాఖ ఎస్ఈ జాన్ మోషే, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక జేడీ లు హబీబ్ భాషా, డా. నెహ్రు బాబు, ఉద్యానవనాల శాఖ డిడి రామ్మోహన్, సూక్ష్మ సేద్య పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రవికుమార్, తాసిల్దార్



ప్రసాద్, ఎంపిడిఓ అబ్దుల్ సత్తార్, స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు గారి'ని రామరాజు సన్ రైస్ ఆఫీస్ దగ్గర మర్యాదపూర్వకంగా కలిసి బోకె నర్సాపురం మున్సిపల్ కమీషనర్ ఎం అంజయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాధ్ ఠాగూర్, నర్సాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు, 31వ వార్డ్ కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ), మాజీ వైస్ చైర్మన్ అధికారి అనంతరామారావు , మాజీ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, బి.సి.సెల్ అధ్యక్షులు పెండ్రా శ్రీను, ఆర్.ఐ. నానాజీ, పాల్గొన్నారు. ప్రభాతవార్త నరసాపురం

# మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



పోడూరు– ప్రభాతవార్త: మండల కేంద్రం పోడూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు మధ్యాహన్నం భోజనం కార్మికుల తమ సమస్యలు పరిష్కరిచాలని సిఐటియు కౌన్సిల్ సభ్యులు పిల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అందించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక బడి విద్యార్థికీ ఆహారం ఖర్చు రూ.10/– లు ఇవ్వాలని, జిల్లా పరిషత్ రూ. 15/–లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వంట వంటమనిషికి వేతనం రూ. 10.00 వేలు ఇవ్వాలన్నారు. వంట వద్దకు కాటన్ వస్త్రాలు ఇవ్వాలని తెలిపారు గ్యాస్ బండ ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా వేధింపులు ఆపాలన్నారు. అలాగే బడి లో పని చేస్తున్న ఆయాలకు వేతనం పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జి పార్వతి, జి సావిత్రి, సి హెచ్ రంగమ్మ, పి కాశీన్నపూర్ణ, ఎస్ నాగమణి, ఎం మంగాదేవి, కే నాగ కోటేశ్వరి, జి మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో ఆర్ ఆర్ ఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

కొయ్యలగూడెం ప్రభాతవార్త సెప్టెంబర్ 24:అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ ని చింపి అవమానపరిచిన , రఘురామకృష్ణరాజు (ఆర్ ఆర్ ఆర్) పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, శాసనసభ్యుని పదవి నుంచి తొలగించాలంటూ మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో మాల మహానాడు దళిత సంఘ నాయకులు రఘురామ కృష్ణంరాజు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ%శీ% ద్వారా అనేకమంది, అభివృద్ధి చెందుతున్న తరుణంలో రఘురామ కృష్ణంరాజు అణ గారిని వర్గాల వారిపై చిన్నచూపు చూస్తున్నారని , బిఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ చింపినందుకు ఆయనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు పత్రాన్ని పోలీసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రొక్కల .నాగరాజు, బొగ్గవరపు. బాబురావు, కరటూరి. చంటి, తొర్లపాటి. శ్రీనివాస్, కిషోర్ ,శేఖర్ ,అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# లడ్డు ప్రసాదం విషయం పక్కత్రోవ పట్టించడానికే ఏలూరుపాడు ఘటన తెరపైకి


కాళ్ల సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త): తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వును కలిపి అపవిత్రం చేసిన అప్పటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తుంటే దాన్ని పక్కత్రోవ పట్టించడానికే వైసీపీ నాయకులు ఏలూరుపాడు సంఘటనను వాడుకుంటున్నారని టీడీపీ, జనసేన నాయకులు విమర్శించారు. మండలంలోని జువ్వలపాలెంలో మంగళవారం ఎన్డీఏ కూటమి నాయకులు, దళిత నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ని అన్ని కులాలు గౌరవిస్తాయని ఓ కులానికి ఆపాదించి స్వార్థ రాజకీయాలు చేయటం మంచిది కాదన్నారు. ఏలూరుపాడులో జరిగిన సంఘటనను కొందరు వ్యక్తులు దళితుల ముసుగులో స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కులాన్ని వాడుకుంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు నాగేంద్ర స్వామి గుడికి అడ్డుగా, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కట్టిన బ్యానర్ కర్రను తొలగించి పక్కన పెట్టారే తప్ప నిజంగా చింపలేదని అందుకు మేమే ప్రత్యక్ష సాక్షులమని దళిత నాయకులు తెలిపారు. తమ మనుగడ కోసం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని గ్రామానికి చెందిన దళితులు తెలిపారు. ప్రస్తుతం గ్రామం అంతా ఎటువంటి వివాదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉందని, ఎవ్వరూ ఎటువంటి సందేహాలకు పోకుండా శాంతియుతంగా ఉండాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత సోదరులందరికీ సవినయంగా విన్నవించుకున్నట్లు వారు తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా కులాల మధ్య చిచ్చు పెట్టేవిధంగా రెచ్చగొట్టే టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుపై వ్యాఖ్యలు చేసిన మహాసేన రాజేశ్ పై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఈసమావేశంలో టీడీపీ, జనసేన మండలాధ్యక్షులు గుండాబత్తుల వెంకట నాగేశ్వరరావు, ఎరుబండి రామాంజనేయులు, నాయకులు మంతెన పెదనరసింహారాజు, గోకరాజు వెంకట శివరామరాజు, మాజీ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్, గోకరాజు నాగరాజు, గండి నందిరాజు, యాళ్ల రవికుమార్, ఓగిరాల రాజేష్, నిమ్మకాయల సాయికుమార్, అడ్డాల శివరామరాజు, కట్రెడ్డి శ్రీనివాసరావు, మంతెన సుబ్బరాజు, మంతెన శ్రీనివాసరాజు, గుడ్ల మధుసూదనరావు, నూకల భోగేంద్రబాబు, నడింపల్లి విశ్వనాథరాజు, పలు గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, కూటమి నాయకులు, దళితులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు వివాదంలో దోషులను శిక్షించాలి





ప్రభాతవార్త నరసాపురం: కల్తీనెయ్య సరఫరా చేసి మహిమాన్వితమైన తిరుపతి లడ్డు విలువను దిగజార్చే ప్రయత్నం చేసిన దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని నరసాపురంలో కూటమి నాయకత్వంలో ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి ఆర్డీవో అంబరీష్ కు వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాజీ మంత్రి కొత్త పల్లి సుబ్బారాయుడు పుత్తూరి రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఫుట్‌పాత్‌పై పాఠాలు

**మంచి చేయాలన్న తపన ఉండాలే కానీ.. మనసు ఎన్నో దారులు చూపిస్తుంది అంటారు ఉమాశర్మ. ఆ ఆలోచనతోనే మురికివాడ చిన్నారులకు ఫుట్‌పాత్‌పై పాఠాలు చెబుతున్నారు. వారి జీవితాల్ని తీర్చిదిద్దుతున్నారు. వారి గుర్చి తెలుసుకుందాం.**



ఉమది గుజరాత్‌లోని ఆనంద్. నలుగురు తోబుట్టువుల్లో తనే పెద్ద. చేసే ప్రతి పనిలోనూ బాధ్యత వెతుక్కోవడం చిన్నప్పటి నుంచీ ఆమెకు అలవాటు. పేదరికాన్ని జయించాలంటే చదువే మార్గమని చిన్నవయసులోనే వీధిలైట్ల వెలుగులో చదువుకుంటూ పాఠశాల విద్యను పూర్తి చేశారు. గుజరాత్ విశ్వవిద్యాలయంలో ఫిలాసఫీలో పిజి చేసి బంగారు పతక విజేతగా నిలిచారు. ఆపై సౌరాష్ట్ర యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి పూర్తి చేసి ఓ కళాశాలలో ప్రొఫెసర్‌గా చేరారు.

కాలేజీకి వెళ్లేందుకు రోజూ ఆనంద్‌లోని సర్దార్ పటేల్ రాజ్‌మార్గ్ నుంచి వెళ్తుంటారు ఉమ. అలా ఓ రోజు రోడ్డుపై ఇటుక ముక్కతో అక్షరాలు నేర్చుకుంటోన్న కొందరు పిల్లలు కనిపించారు. అది చూసి ఆది.. వారితో మాట్లాడారామె. ఆ చిన్నారులకు చదువుపై ఉన్న ఆసక్తి గమనించి వాళ్లకి సరైన మార్గ నిర్దేశం అవసరమనీ, కెరీర్‌ని నిర్మించుకోవడంలో తాను సాయపడాలనీ నిర్ణయించుకున్నారు. అందుకు ఫుట్‌పాత్‌నే పాఠశాలగా మార్చేశారు. అప్పటి నుంచి రోజూ సాయంత్రం పూట ఆ పిల్లలకు గుజరాతీ, గణితం, ఆంగ్లం, సైన్స్ వంటి అంశాలెన్నో నేర్పించడం ఆరంభించారు.



నలుగురైదుగురితో మొదలైన ఈ కార్యక్రమంలో మరికొంతమందీ చేరారు. దాంతో తను చేస్తోన్న పనికి చట్టబద్ధతా అవసరమే అని భావించి సిన్‌చాన్ ఫౌండేషన్‌ని 2018లో రిజిస్టర్ చేయించారు. దీని కింద ఇప్పటివరకూ వందల మంది విద్యార్థులకు పాఠాలు నేర్పిస్తున్నారు. దాతలూ సాయపడటంతో తరగతులకు హాజరయ్యేవారికి ఆహారం అందిస్తున్నారు. మూడునెలలకోసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొదట్లో చదువు చెబుతాను రండి అని పిల్లల్ని పిలిస్తే సరదాగా అంటున్నా అనుకున్నారు. చిన్నారులు రావాలనుకున్నా తల్లిదండ్రులు భయపడ్డారు. కానీ, నెమ్మదిగా నా ఆలోచన వారికి చెప్పి ఒప్పించా. రోజూ క్రమం తప్పకుండా అక్కడ స్కూలు నిర్వహిస్తుండటం చూసి.. నమ్మడం మెదలుపెట్టారు. ఇలా ఇక్కడే అక్షరాలు నేర్చుకున్న కొంత మంది పిల్లలు ఈ ఏడాది పదోతరగతి పరీక్షలు రాయనున్నారు. మరికొందరు ఇప్పటికే పది పూర్తి చేసుకుని భవష్యత్తులో ఇంజినీర్లు, డాక్టర్లు కావాలని దారులు వేసుకుంటున్నారు. ఒక ఉపాధ్యాయురాలిగా ఇంతకు మించిన సంతృప్తి జీవితానికి ఏముంటుంది అంటారు ఉమా శర్మ. □

# అందాల పోటీల్లో మెరిశారు..

**ఇద్దరూ గుజరాతీ అమ్మాయిలే! ఇరువురి కలా రంగుల ప్రపంచంలో ఎదగాలనే! దానికోసం ఎంతో శ్రమించారు. అంతర్జాతీయ వేదికపై మెరిశారు. అందరినీ వెనక్కినెట్టి అందాల కిరీటాలు సాధించారు. రియా సింఘా.. మిస్ యూనివర్స్ ఇండియాగా నిలవగా.. ధ్రువీపటేల్.. మిస్‌న ఇండియా వరల్డ్‌వైడ్ టైటిల్‌ని అందుకుంది. వాళ్లిద్దరి ప్రయాణమిదీ..**



**వైఫల్యాలు దాటిన విజేత...**

సిగ్గరి.. నలుగురిలో పేరు చెప్పడానికీ భయపడేదట రియా సింఘా. మిగతా అందరూ ధైర్యంగా స్టేజీ ఎక్కుతున్నప్పుడు నేనే ఎందుకు ఇలా? వాళ్లు చేయగలుగుతున్నప్పుడు నేనెందుకు చేయలేను అని ఓ రోజు తనని తానే ప్రశ్నించుకుందట. ఆ క్షణం నుంచీ మంత్రం వేసినట్లుగా తన బిడియం, భయం దూరమయ్యాయి అంటుంది 18 ఏళ్ల రియా సింఘా. ఈమెది గుజరాత్, నాన్న బ్రిజేష్ సింఘా వ్యాపారి. అమ్మ రీటా. మోడలింగ్‌పై మనసు పారేసుకుని స్కూల్లో ఉండగానే ఈ రంగంలోకి అడుగుపెట్టింది రియా. ఇక్కడ రాణిస్తూనే అందాలపోటీల వైపు వచ్చింది. మిస్ టీన్ గుజరాత్‌గా గెలిచింది. ఆ ఆనందంతో స్పెయిన్‌లో జరిగిన టీన్ యూనివర్స్ పోటీలకు వెళితే భాష, ఆహారం, సంస్కృతి పరంగా ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా ఆరోస్థానంలో నిలిచింది. ఆపై ముంబయిలో మరో పోటీలో పాల్గొని రన్నరప్‌గా నిలిచింది. ఈ వైఫల్యాలు ఆమెను నిరాశ పరచకపోగా సాధించగలనన్న ధీమానిచ్చాయి. అందుకే తరవాతి పోటీలో 'మిస్ టీన్ ఎర్త్ 2023'గా నిలిచింది. అప్పటివరకూ సొంత టీమ్ లేదు. తన దుస్తులనూ తనే రూపొందించుకునేదట. తనని తాను మార్చుకుంటూ కొద్దిపాటి శిక్షణతో ఇక్కడివరకూ రావడం తనలో ఆత్మవిశ్వాసం నింపింది అంటుంది రియా. తాజాగా అదే ఆత్మవిశ్వాసంతో మిస్ యూనివర్స్ ఇండియా 2024 టైటిల్‌ని గెలుచుకుంది. 51మందిని వెనక్కి నెట్టిమరీ కిరీటాన్ని సొంతం చేసుకుంది. అంతేకాదు, అంతర్జాతీయ వేదికపై భారత్ తరఫున మిస్ యూనివర్స్ కిరీటం కోసం పోటీపడే అవకాశాన్ని దక్కించుకుంది. అన్నట్టూ రియా చదువులోనూ ముందే! పర్‌ఫార్మెన్స్ ఆర్ట్స్‌లో బ్యాచిలర్స్ చదువుతున్న తను కాలేజీ అంబాసిడర్ కూడా. ప్రతిదానికీ సందేహిస్తూ కూర్చుంటేనే ఆగిపోతాం. ఒక్కసారి చేయగలం అని ధైర్యంగా ముందుకెళ్లండి ఎందులోనైనా రాణించగలం. కొత్త పాఠాలు నేర్చుకోగలం అనే రియా నటి.. ఇంకా టెడెక్స్ స్పీకర్ కూడా. అంతర్జాతీయ పోటీలో వందమందిని వెనక్కి నెట్టి, మిస్ యూనివర్స్ కిరీటాన్ని దేశానికి తేవడమే తన లక్ష్యమంటోంది. ఆల్ ద బెస్ట్ చెబుదామా?



**మనం మనలాగే ఉండాలి:**

వెండితెరపై మెరవాలనే కల, యూనిసెఫ్ అంబాసిడర్‌గా సేవలు అందించాలనే ఆశయం 24 ఏళ్ల ధ్రువీపటేల్‌ది. తాజాగా న్యూజెర్సీలోని ఎడిసన్‌లో నిర్వహించిన అందాల పోటీల్లో మిస్ ఇండియా వరల్డ్‌వైడ్ 2024గా నిలిచిందీమె. ధ్రువీపటేల్ కుటుంబం గుజరాత్ నుంచి అమెరికాకు వలస వెళ్లింది. కంప్యూటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ కోర్సు చదువుతున్న ఈమెకు చిన్నప్పటి నుంచి ఫ్యాషన్ రంగంపైన ఆసక్తి. దీంతో ఎనిమిదో ఏట నుంచే అందాల పోటీ వేదికలపై మెరిసేది. అయితే పాఠశాల నియమాల మేరకు తనకెంతో ఇష్టమైన ఫ్యాషన్ రంగానికి తాత్కాలికంగా దూరమైంది. కాలేజీకొచ్చాక చదువుతో పాటు తన అభిరుచిని కొనసాగించింది. పలు అందాల పోటీల్లో పాల్గొంటూ విజేతగానూ నిలుస్తూ వస్తోంది. మిస్ ఇండియా న్యూ ఇంగ్లండ్ సహా పలు టైటిల్స్‌నూ సొంతం చేసుకుంది. అలా అమెరికాలోని భారతీయులకు నిర్వహించే మిస్ ఇండియా వరల్డ్‌వైడ్- 2024 పోటీల్లో పాల్గొని అందాల కిరీటాన్ని కైవసం చేసుకుంది. బాల్యం నుంచి ఫ్యాషన్‌పై ఉన్న ఆసక్తిని చదువుకోసం కొన్నాళ్లు పక్కన పెట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత చదువును, నా కలలను సమన్వయం చేస్తూ పోటీ ప్రపంచంలోకి నా ప్రయాణాన్ని ప్రారంభించా. గతంలో ఎన్నో పోటీల్లో పాల్గొన్న అనుభవం ఉంది. అయితే ప్రపంచవేదికపై దక్కించుకున్న ఈ కిరీటం నాకెంతో అపురూపం. ఈ గెలుపు నాకు దక్కిన గౌరవం. ఈ విజయాన్ని కిరీటంకన్నా ఎక్కువగా భావిస్తున్నా. ఇతరులకూ మనకూ తేడాలెన్ని ఉన్నా మనకోసం మన ప్రయత్నం మాత్రం మానకూడదు. ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే విజయం మనదే అవుతుంది. నా ముగ్గురు తోబుట్టువులతో కలిసి ఇంటి నుంచి -3డి ఛారిటీస్' ఎన్జీవో ద్వారా ప్రపంచవ్యాప్తంగా విరాళాలను అందేలా కృషి చేస్తున్నాం. కష్టంలో ఉన్నవారికి చేయూతనివ్వాలనేదే నా లక్ష్యం. భవిష్యత్తులో ఈ సేవలను మరింత విస్తృత పరిచేందుకు కృషి చేస్తానంటోందీమె. □

**పిల్లల పెంపకంలో మొదటి అయిదు సంవత్సరాలు ఎంతో కీలకం. ఈ సమయంలోనే వారిలో అనేక కీలక మార్పులు చోటు చేసుకుంటుంటాయి. అందుకే అయిదేళ్లొచ్చే దాకా పిల్లల్ని చాలా జాగ్రత్తగా**

# పిల్లల కోసం ఇవి అడగాలి !



**చూసుకోవాలంటారు** పెద్దవాళ్లు. ఈ సమయంలో వారిలో జరిగే ప్రతి మార్పును గమనిస్తూ ఉండాలి. ఏదైనా సందేహం వస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. ఈ క్రమంలో డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు పిల్లల గురించి ఏ విషయాలు అడగాలో తెలుసుకుందాం..

**ఏడాది లోపు..** చిన్నారికి పాలు ఎంతసేపు పట్టాలి? పాలు ఇచ్చేటప్పుడు గ్యాప్ ఎంత ఉండాలి? ఈ విషయంలో ఏవైనా నియామాలు పాటించాలి?



◆ బేబి సరిపడినంత సేపు నిద్రపోతోందని తెలుసుకోవడం ఎలా?
◆.డైపర్లను వాడచ్చా? ఒకవేళ వాటిని ఉపయోగిస్తే ఎన్ని గంటలకోసారి మార్చాలి?
◆ పాపాయికి విటమిన్ డి సరిపడినంత అందుతోందని ఎలా తెలుసుకోవాలి? ఇందుకోసం సప్లిమెంట్లను ఉపయోగించచ్చా?
◆ బేబీకి స్నానం చేయించే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
◆చిన్నారి అదేపనిగా ఏడుస్తుంటే ప్యాసిఫయర్లు వాడచ్చా?
◆ వయసుని బట్టి ఏయే వ్యాక్సిన్లు వేయించాలి?
◆ ఎన్నిరోజులకు ఒకసారి డాక్టర్ చెకప్ అవసరమవుతుంది.

1-4 ఏళ్ల లోపు వారికి : పాప/బాబు ఎదుగుదల సాధారణంగానే ఉందా?
◆ పాటీ ట్రెనింగ్ ఇవ్వడానికి ప్రత్యేక పద్ధతులు ఏవైనా ఉన్నాయా? ఈ క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.
3. సాధారణంగా పిల్లలకు మాటలు ఎప్పుడు వస్తుంటాయి? ఈ విషయంలో గమనించాల్సిన అంశాలేమిటి?
◆ వయసుకు తగ్గ బరువు ఉందా?
◆ ఈ సమయంలో వారిలో వచ్చే కీలక మార్పులు ఏంటి. అవి సాధారణంగానే ఉన్నాయని తెలుసుకోవడం ఎలా?
◆. ఇప్పటినుంచే వారికి క్రమశిక్షణ అలవాటు చేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
◆ ఒకవేళ పాప/బాబుకి ఆటిజం వంటి సమస్యలు ఉంటే తెలుసుకోవడం ఎలా? వాటి లక్షణాలు ఎలా ఉంటాయి. వీటితోపాటు ఇతర సందేహాలు ఏవైనా ఉంటే వాటిని పేపర్‌పై రాసుకోవడం మంచిది. తద్వారా డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు మర్చిపోయే అవకాశం ఉండదు. □

**రజస్వల వయసుకి చేరవుతోన్న అమ్మాయిల్లో శారీరకంగా, మానసికంగా పలు మార్పులు చోటుచేసుకోవడం సహజం.** హార్మోన్ల స్థాయుల్లో హెచ్చుతగ్గుల వల్లే ఇలా జరుగుతుంటుంది. నిజానికి ఈ మార్పులు టీనేజీ దశలోకి ప్రవేశించే అమ్మాయిలకు కాస్త అసౌకర్యాన్ని, ఇబ్బందిని కలగజేస్తాయి. అయితే ఈ దశలో హార్మోన్లలో మార్పులొచ్చినా.. వాటి ప్రభావం వారిపై పడకుండా ఉండాలంటే. వారి ఆహారంలో పలు మార్పులు చేర్పులు



# అమ్మాయి టీనేజీ దశలోకి చేరుతోందా?

చేయాలంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ముందు నుంచే కొన్ని పదార్థాల్ని వారికి అందించడం వల్ల.. పోషకాలన్నీ వారి శరీరానికి అంది.. ఈ దశనూ వారు సౌకర్యవంతంగా దాటేయగలరని చెబుతున్నారు. ఏంటా పదార్థాలు? తెలుసుకుందాం..

- హార్మోన్లను సమతులంగా ఉంచడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి రజస్వలకు చేరువవుతోన్న అమ్మాయిల్లో హార్మోన్ల ఆరోగ్యానికీ ఐరన్ అధికంగా లభించే మునగాకు పొడి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. రోజూ టీస్పూన్ పొడిని వారు తినే వంటకాల్లో భాగం చేయడం లేదంటే ఉదయాన్నే ఓ గ్లాసు నీటిలో కలిపి ఇవ్వడం వంటివి చేస్తే మంచిది.



- అవిసె గింజల్లో ఐరన్, క్యాల్షియం, మెగ్నీసియంతో పాటు సి, ఇ, కె.. వంటి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలన్నీ హార్మోన్ల స్థాయుల్ని క్రమబద్ధీకరించేవే కాబట్టి టీనేజ్ అమ్మాయిలకు ఇది మంచి ఆహారం. వీటిని లడ్డూలు, పొడి, కూరల్లో భాగం చేయడం.. ఇలా వారికి నచ్చినట్లుగా అందించచ్చు.
- రజస్వల ప్రారంభమైన తొలినాళ్లలో కొంతమంది అమ్మాయిలకు ఎక్కువ బ్లీడింగ్ అవుతుంటుంది. దీనివల్ల రక్తహీనత తలెత్తకుండా ముందు నుంచే జాగ్రత్తపడమని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో అంజీర్‌ను వారి ఆహారంలో చేర్చడం మంచిది. ఈ పండు హెమోగ్లోబిన్ స్థాయుల్ని పెంచడమే కాదు. రక్తాన్నీ శుద్ధి చేస్తుంది. అయితే వేడి శరీరం ఉన్న అమ్మాయిలకు దీన్ని రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే ఇవ్వాలి. తద్వారా ఒంట్లో వేడి మరింత పెరగకుండా జాగ్రత్తపడచ్చు.
- . టీనేజ్‌లోకి ప్రవేశించే అమ్మాయిల్లో ఎముకల ఆరోగ్యానికి క్యాల్షియం ఎక్కువగా ఉండే పాలు, పాల పదార్థాల్ని అందించాలి. ఒకవేళ ఇవి ఇష్టపడక పోతే.. బాదం/కొబ్బరి/ సోయా పాలు చక్కటి ప్రత్యామ్నాయం. అలాగే ఆకుకూరలు, బ్రకలీ కూడా వారికి మేలు చేస్తాయి.
- శరీరంలో హార్మోన్ల మార్పుల వల్ల నీరసం, అలసట ఆవహిస్తుంది. వీటిని ఎదుర్కొని శారీరక శక్తి స్థాయుల్ని పెంచుకోవాలంటే బీన్స్, పప్పులు, చేపలు, నిమ్మజాతి పండ్లు, సెరల్స్, వంటివి మేలు చేస్తాయంటున్నారు నిపుణులు.
- . శరీరంలో కొన్ని రకాల హార్మోన్లలో మార్పుల కారణంగా కడుపుబ్బరం.. వంటీ జీర్ణ సంబంధిత సమస్యలొస్తాయంటున్నారు నిపుణులు. కాబట్టి ఎదిగే అమ్మాయిల్లో ఈ సమస్య తలెత్తకుండా ఉండాలంటే ఫైబర్ అధికంగా బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్, తాజా పండ్లు, కాయగూరలు, పప్పులు వారి మెనూలో చేర్చాలంటున్నారు. □

# షజవాన్ చట్నీ

మనలో చాలా మందికి షజవాన్ రైస్ అంటే మహా ఇష్టం. సూపర్ మార్కెట్‌కి వెళ్లినప్పుడల్లా ఓ సీసా కొనుక్కొచ్చి రైస్ చేసుకుంటాం. దాన్ని ఇంట్లోనే చేసుకోవచ్చు.



అందుకోసం.. 50 గ్రాముల పండుమిరపకాయలు, రెండు టేబుల్ స్పూన్ల నూనె, అల్లం రెండంగుళాల ముక్క టొమాటో కెచప్ మూడు టేబుల్ స్పూన్లు పంచదార మూడు చెంచాలు, మిరియాల పొడి, వెనిగర్, సోయాసాస్ చెంచా చొప్పున, చారెడు వెల్లుల్లి రెబ్బలు, కొత్తిమీర తరుగు రెండు చెంచాలు, రుచికి సరిపడా ఉప్పు అవసరమవుతాయి. పండుమిరపకాయలను నీళ్లలో వేసి రెండు నిమిషాలు తెర్లించి, నీళ్ల వార్చేసి, గ్రైండ్ చేయాలి. వెల్లుల్లి రెబ్బలను సన్నగా తరగాలి. అల్లం పొట్టు తీసి, మరింత సన్నగా తరగాలి. కడాయిలో నూనె వేడయ్యాక వెల్లుల్లి, అదికాస్త వేగాక అల్లం తరుగు వేయాలి. దోరగా వేగనిచ్చి కొత్తిమీర, పండుమిర్చి ప్యూరీ, ఉప్పు, మిరియాల పొడి, పంచదార, టొమాటో కెచప్, వెనిగర్, సోయాసాస్ జతచేసి.. ఐదారు నిమిషాలు ఉడికించాలి. అంతే.. రుచికరమైన షజవాన్ చట్నీ తయారైపోతుంది. చల్లారిన తర్వాత తడి లేని సీసాలో భద్రం చేస్తే.. ఎప్పుడంటే అప్పుడు షజవాన్ రైస్ చేసుకోవచ్చు. □

# రోజూ మస్కారా వాడాల్సొస్తే ?

కను రెప్పల్ని తీర్చిదిద్దుకోవడానికి చాలామంది మస్కారా వాడడం తెలిసిందే. అయితే రోజూ దీన్ని వాడడం వల్ల ఇందులోని రసాయనాలు కనురెప్పల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటున్నారు నిపుణులు. ఒకవేళ వాడాల్సివస్తే ఈ జాగ్రత్తలు తీసుకోవడం మంచిదంటున్నారు.

✦ కనురెప్పలకు పోషణనందించడానికి, అవి పొడిబారకుండా చేయడానికి మస్కారా పెట్టుకునే ముందు మస్కారా ప్రైమర్ అప్లై చేసుకోవడం మంచిది. ఫలితంగా ఒతుగ్గా, అందంగా కనిపిస్తాయి.
✦ ఫార్మాల్డిహైడ్, సింథటిక్.. వంటి రసాయానాలు/పదార్థాలు ఉపయోగించి తయారుచేసిన మస్కారాలు అస్సలు వాడకూడదు.



✦ సాధారణంగా మేకప్ ఉత్పత్తుల్ని ఏడాదికోసారి మార్చాల్సి ఉంటుంది. అదే మస్కారానైతే ఆరు నెలలకోసారి మార్చమంటున్నారు నిపుణులు. అందుకే కొనే ముందే అవి ఎప్పుడు తయారయ్యాయి. వాటి గడువు తేదీ ఎప్పటి వరకు ఉంది. వంటి విషయాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించాల్సి ఉంటుంది.
✦ కనురెప్పలు ఒత్తుగా పెరగాలన్నా, మస్కారా ప్రభావం వాటిపై పడకుండా ఉండాలన్నా.. ఆహార నియామాల్లోనూ పలు మార్పులు



చేసుకోవాలి. ఈ క్రమంలో 'డి', 'ఇ' విటమిన్లు అధికంగా లభించే చేపలు, గుడ్లు, పుట్టగొడుగులు.. వంటివి ఎక్కువగా తీసుకోవాలి.
✦ మస్కారా కండిషనర్లు కూడా ప్రస్తుతం బయట దొరుకుతున్నాయి. వాటిలో నాణ్యమైనది ఎంచుకుంటే కనురెప్పల్ని తేమగా ఉంచుకోవచ్చు. ఒత్తుగా పెరిగేలా చేయచ్చు.
✦. కేవలం మస్కారా మాత్రమే అప్లై చేసుకున్నప్పటికీ రాత్రి పడుకునే ముందు తొలగించుకోవడం మర్చిపోవద్దు.
✦ అలాగే మస్కారా బ్రష్‌లను కూడా వాడిన ప్రతిసారీ శుభ్రం చేయాల్సిందే! ఇదేం పెద్ద పని కాదు. సింపుల్‌గా వాటిని టిష్యూతో తుడిచేస్తే సరిపోతుంది. □

# భక్తుడి కోసం భగవంతుడు

ఆధ్యాత్మికం

భగవంతుడు భక్తప్రియుడు. భాగవతుల హృదయమే ఆయనకు మందిరం. తనను నమ్మిన వారిని తప్పకుండా రక్షిస్తాడు. పురాణేతిహాసాలు ఈ విషయాన్ని కథల రూపంలో మనసుకు హత్తుకునేలా వివరించాయి. భక్తులందరూ భగవంతుడికి కన్నబిడ్డలే. ఎలాంటి విభేదాలూ ఉండవు. భక్తుడికీ, భగవంతుడికీ నడుమ ఏవీ అడ్డురావు. ఎవరిని, ఎప్పుడు ఏ విధంగా ఆదుకోవాలో స్వామికి బాగా తెలుసు. రామదాసు, కనకదాసు-ఇద్దరూ భక్తులే. ఒకరు రాముణ్ణి, ఇంకొకరు కృష్ణుణ్ణి నమ్ముకున్నారు. ఉడుపి బాలకృష్ణుణ్ణి కనులారా చూసి ఆనందించాలి అనుకున్న కనకదాసు బయల్దేరాడు. ఆనాటి ఆచారాలను బట్టి ఆయనకు దేవాలయ ప్రవేశం కలగలేదు. జాత్య హంకారులు కనకదాసును, కట్టేసి, కనీసం నోరారా శ్రీకృష్ణుని పిలవడానికి వీల్లేకుండా హింసించారు. అయినా కనకదాసు వెనకాడలేదు. గళమెత్తి పాడాడు. ప్రహ్లాదకుమారుణ్ణి తండ్రి హిరణ్యకశిపుడు 'ఏడీ శ్రీహరి' అని గర్జించగా.. ఇందు గలడు, అందు లేదు అనే సందేహం లేకుండా స్తంభం లోంచి నరహరిగా ప్రత్యక్షమయ్యాడు సర్వాంతర్యామి అయిన శ్రీహరి. లోకకంటకుడైన హిరణ్యకశిపుని తుదముట్టించి, తన భక్తుణ్ణి రక్షించాడు. దేవతలు ఆనందంతో పూలవర్షం కురిపించారు. ఇక గజేంద్రుడు మొసలినోట చిక్కి నువ్వే నాకు దిక్కు అని మొరపెట్టుకున్నాడు. వెంటనే వైకుంఠం నుంచి హరి దిగివచ్చి ఏనుగును మొసలి బారినుంచి రక్షించి, మోక్షప్రాప్తి కలిగించాడు. కనుకదాసు కూడా ఆ గజేంద్రుడిలా నీవే శరణని ప్రార్థించాడు. దేవా! తలుపు తీసి, నీ దర్శనభాగ్యం కలిగించు అని ఎలుగెత్తి పిలిచాడు. ఆలయంలో ఘనంగా పూజలు జరుగుతున్నాయి. ఇంతలో ఒక వింత జరిగింది. అహంకారాల అడ్డు గోడ బద్దలయ్యింది. స్వామి వెనుదిరిగి కనుకదాసుకు దివ్యరూప సందర్శనం ప్రసాదించాడు. కరిరాజు కోసం హడావుడిగా విష్ణువు బయల్దేరినప్పుడు.. వైకుంఠపురంలోకి పరివారం అంతా కదిలి వచ్చినట్లు ఉడుపి క్షేత్రంలోని కృష్ణ విగ్రహం తిరిగిన దిశలో హారతి పళ్లేలు, తీర్థప్రసాదాలు మలుపు తిరిగాయి. గుడిగంటలు గణగణమోగాయి. భక్తి మహిమ ప్రపంచానికి మరోసారి నిరూపితమైంది. భక్తి ఉన్నచోట జ్ఞానవైరాగ్యాలూ ఉంటాయి. భక్తులు జీవన్ముక్తులు అవుతారు.

# పులియబెట్టే మూతలు !



కొంత మంది పచ్చళ్లు పెడితే భలే వస్తాయి. మరికొందరు పెడితే పైన బూజులా వస్తుంది. కారణం.. సరైన పద్ధతిలో పులియబెట్టడం రాకపోవడమే. పచ్చళ్లని పద్ధతిగా పులియబెట్టడానికి మూతలు అందుబాటులోకి వచ్చాయి. వీటినిఫెర్మంటేషన్ లిడ్స్ అంటారు. పచ్చడి పెట్టిన జార్‌కి వివిధ సైజులకి సరిపోయేట్టుగా ఉండే ఈ మూతలని బిగిస్తే చాలు. పచ్చడిలో ఏర్పడిన గ్యాస్‌ని బయటకు పంపేసి లోపల బూజు ఏర్పడకుండా చేస్తాయి. తక్కువ సమయంలో పులిసి పచ్చళ్లు రుచిగా ఉండేట్టు చేస్తాయి. □



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సరికొత్త రికార్డులు నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మంగళవారం నాటి ట్రేడింగ్‌లో సరికొత్త మైలురాళ్లను అందుకున్నాయి. సెన్సెక్స్ తొలిసారి 85వేల మార్కును దాటగా, నిఫ్టీ కూడా తొలిసారి 26వేల స్థాయిని దాటింది. సెన్సెక్స్ ఉదయం 84,860.73 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత లాభాల్లోకి వచ్చింది. రోజంతా ఒడుదుకుడులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 85,163.23 పాయింట్ల జీవనకాల గరిష్టాలను నమోదు చేసింది. చివరికి 14.57 పాయింట్ల నష్టంతో 84,914.04 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 26,011.55 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి కేవలం ఒక్క పాయింట్ లాభంతో 25,940.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.83.66గా ఉంది. టాటాస్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, టైటాన్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2657 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. ఆర్కేడ్ డెవలపర్స్ మంగళవారం 37 శాతం ప్రీమియంతో లిస్టయ్యింది. ఇష్యూ ధర రూ.128 కాగా, బిఎస్ఇలో రూ.175.90 వద్ద ఈ స్టాక్ ట్రేడింగ్‌ను ఆరంభించింది. తర్వాత 48 శాతం వరకు లాభపడి రూ.190కు పెరిగింది. చివరికి 165.86 వద్ద ముగిసింది. ఎన్‌బిఎఫ్‌సి నార్త్ ఆర్క్ కేపిటల్ 33శాతం ప్రీమియంతో మంగళవారం ఎక్ఛేంజీల్లో లిస్టయ్యింది. ఇష్యూ ధర రూ.263 కాగా, బిఎస్ఇలో రూ.351 వద్ద నమోదైంది. ఆఖరికి రూ.322 వద్ద ముగిసింది.



లాజిస్టిక్ కంపెనీ వెస్టర్న్ క్యారియర్స్ లిమిటెడ్ ఒక శాతం డిస్కౌంట్‌తో లిస్టింగ్‌ను ఆరంభించింది. ఇష్యూ ధర రూ.172 కాగా, 170 రూపాయల వద్ద నమోదైంది. చివరికి 159.4 రూపాయల వద్ద షేర్ ధర ముగిసింది.

# అనిల్ అంబానీ కుమారుడిపై సెబి కొరఢా..



**ముంబై, సెప్టెంబర్ 24:** చరిత్ర ఊహించని పురోగతితో తిరిగి దివాలా తీసిన వ్యాపారవేత్త అనిల్ అంబానీ ఇటీవల వార్తల్లో నిలిచారు. అయితే కొన్ని వారాల కిందట మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి భారీ పెనాల్టీ విధించడంతో పాటు స్టాక్ మార్కెట్లలో పార్టిసిపేట్ చేయకుండా నిషేధం విధించిన విషయం విదితమే. ఈ క్రమంలో అనిల్ అంబానీకి మరో పెద్ద షాక్ తగిలింది. వాస్తవానికి అనిల్ అంబానీ కమ్‌బ్యాక్ వెనుక అతని కుమారుడు జై అన్మోల్‌అంబానీ చాలా కీలకపాత్ర పోషించిన విషయంవిదితమే. తాజాగామార్కెట్ రెగ్యులేటరీ సంస్థ యువ వ్యాపారవేత్తపై రూ.కోటి పెనాల్టీ విధించింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ రుణాల విషయంలో గుర్తించిన అవకతవకల వ్యవహారంలో ఈ యాక్షన్ తీసుకుంది. జై అన్మోల్ మొత్తం జనరల్ పర్పస్ వర్కింగ్ కేపిటల్ లెండింగ్, రిలయన్స్ కేపిటల్‌తో సహా ఇతర రిలయన్స్ ఎడిఎజి గ్రూప్ కంపెనీలకు ఈ జిపిసిఎల్ సంస్థలు అందించే తదుపరి రుణాలకు సంబంధించి సహేతుమైన శ్రద్ధ చూపలేదని రెగ్యులేటర్ ఆరోపించింది. ఇదే క్రమంలో రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్ చీఫ్ రిస్క్ ఆఫీసర్ కృష్ణన్ గోపాలకృష్ణన్‌పై రెగ్యులేటర్ రూ.15 లక్షల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని 45 రోజుల్లోగా చెల్లించాలని ఇద్దరిని ఆదేశించినట్లు సెబి తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అంబానీ తనయుడు వీసా కేపిటల్ పార్టనర్‌లకు రూ.20 కోట్లు, అక్యురా ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.20 కోట్ల అన్‌సెక్యూర్డ్ లోన్ కోసం ఆమోదం తెలిపినట్లు సెబి తన దర్యాప్తులో గుర్తించింది. సెబి ఈ వ్యవహారానికి సంబంధించిన మెయిల్ కాన్వర్జేషన్ గుర్తించింది. దీనిప్రకారం జై అన్మోల్ అంబానీ కంపెనీకి చెందిన రోజువారీ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోందని, అయితే తాను కంపెనీ రెగ్యులర్ కార్యక్రమాల్లో లేనని వెల్లడించడం అంగీకరించబడదని సెబి పేర్కొంది. దాదాపు 5ఏళ్లకిందట రిలయన్స్‌హోమ్‌ఫైనాన్స్ నుంచి నిధుల మళ్లింపు వ్యవహారంతో మోసపూరిత పథకంలో పాల్గొన్నారని ఆరోపిస్తూ అనిల్‌అంబానీని సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి సెబి 5ఏళ్లు బ్యాన్ చేసింది. ఇదేక్రమంలో అనిల్‌అంబానీపై ఏకంగా రూ.25కోట్లు జరిమానా కూడా విధించింది. ఈ నిషేధ కాలంలో ఏదైనా లిస్టెడ్‌కంపెనీ లేదా మార్కెట్ మధ్యవర్తిలో కీలక మైన మేనేజర్ లేదా డైరెక్టర్ పాత్రలను నిర్వహించకుండా ఆదేశించింది.

# తొలిరోజే ఆర్కేడ్ డెవలపర్స్ ప్రీమియం లిస్టింగ్

**ముంబై, సెప్టెంబర్ 24:** ఆర్కేడ్ డెవలపర్స్ కంపెనీ మంగళవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. బిఎస్ఇలో ఇష్యూ ధర కంటే 37.5 శాతం ప్రీమియం ధర రూ.176 వద్ద ఒక్కో షేరు లిస్ట్ అయింది. ఇది వాస్తర గ్రేమార్కెట్ ప్రీమియం ధర కంటే తక్కువ రేటుకు మార్కెట్లో జాబితా అయింది. కంపెనీ ఫ్రెష్ ఇష్యూ, ఆఫర్ ఫర్ సేల్ కలిగి మార్కెట్ల నుంచి రూ.410 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఈ క్రమంలో ఇష్యూకి ఇన్వెస్టర్ల నుంచి భారీగా స్పందన రావడంతో 106 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.122.40 కోట్లను సమీకరించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఒను సెప్టెంబర్ 16 నుంచి సెప్టెంబర్ 20 వరకు ఓపెన్‌లో ఉంచింది. మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపిఒ, ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో విజయవంతంగా జాబితా అయ్యింది. ఈ క్రమంలో కంపెనీ తన స్టాక్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.121-128గా ఉంచింది. అలాగే లాట్ పరిమాణాన్ని 110 షేర్లుగా ప్రకటించింది. దీంతో రిటైల్‌ఇన్వెస్టర్లు కంపెనీ ఐపిఒలో పాల్గొనేందుకు రూ.14,080 ఇన్వెస్ట్‌చేశారు. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులు ఆఫర్‌కు 163.16 రెట్లు, సంస్థాగతేతర పెట్టుబడిదారుల కోటా 162.75 రెట్లు, రిటైల్ వ్యక్తిగత పెట్టుబడిదారుల భాగం 50.65 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది. కంపెనీ ముంబై అంతటా ప్రధాన ప్రదేశాల్లో బలమైన పట్టుతో ప్రాజెక్టులను నిర్వహిస్తోంది.

# విమానయాన రంగంలోకి కొత్త సంస్థ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** దేశ విమాన యాన రంగంలోకి మరో కొత్త సంస్థ ప్రవేశించబోతోంది. దేశీయంగా విమాన సర్వీసులు నడిపేందుకు శంఖ్ ఎయిర్‌కు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించేందుకే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) నుచి ఆమోదం తెల పాల్సి ఉంటుంది. కంపెనీ వెబ్‌సైట్ ప్రకా రం, దేశంలోని ప్రధాన నగరాల మధ్య రాకపోకలు సాగించనున్నట్లు శంఖ్ ఎయిర్ పేర్కొంది. ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాలతో పాటు డైరెక్ట్ సర్వీసులు తక్కువగా ఉన్నమార్గాల్లో సేవలు అందించనున్నట్లు పేర్కొంది. ఎఫ్‌డిఐ, సెబి వంటి నియంత్రణ సంస్థల నుంచి కూడా ఆమోదం పొందాల్సి ఉంటుందని పౌర విమానయాన శాఖ తెలి పింది. దేశీయ విమానయాన రంగంలో ఇండిగో ప్రస్తుతం 63శాతం వాటాతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. మరోవైపు టాటాలకు చెందిన ఎయిరిండియా కూడా తన కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఓ వైపు పెద్ద పెద్ద




ఎయిర్‌లైన్స్ మరింత వేగంగా ఎదుగుతుండగా, చిన్న చిన్న సంస్థలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి. గోఫస్ట్ సంస్థ గతేడాది కార్యకలాపాలు నిలిపివేసింది. స్పైస్‌జెట్ కూడా నష్టాలకు ఎదురీదుతోంది. ఈ క్రమంలో మార్కెట్ వాటాను కోల్పోతోంది. తాజాగా ఓ క్రెడిటర్ నుంచి దివాలా నోటీసు అందుకుంది. ఈ నేపథ్యంలో ఆకాశ ఎయిర్, ఫ్లై91 వంటి కొత్త సంస్థలు మార్కెట్లోకి ప్రవేశించగా, శంఖ్ ఎయిర్ ఎంట్రీకి సిద్ధమవుతోంది.

## వాణిజ్యం

# ఇండియాలో విస్తరణకు చూస్తున్న జెపి మోర్గాన్


**ముంబై, సెప్టెంబర్ 24:** ప్రపంచదేశాలతో పోలిస్తే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల చూపు భారత్‌పై పడింది. గత కొన్నేళ్లుగా దేశంలోకి వివిధ రంగాల్లో ఇన్వెస్ట్‌మెంట్‌లు భారీగా పెరుగుతున్నాయి. దీంతో వివిధ అంతర్జాతీయ సంస్థలు తమ కార్యకలాపాలను భారత్‌లో కూడా విస్తరించాలని చూస్తున్నాయి. తాజాగా ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ జెపి మోర్గాన్ భారతదేశంలో తన కార్యకలాపాలను పెంచుకోవాలని యోచిస్తోంది. దాని ఉన్నతాధికారి ఫిలిప్పో గోరీ మాట్లాడుతూ, భారత్‌లోకి వచ్చే క్లయింట్లతో చర్చలు జరపడానికి, డీల్స్ చేసుకోవడానికి అమెరికా తర్వాత ఇక్కడ కార్యకలాపాలను మరింత విస్తరించాలనిచూస్తున్నట్లు తెలిపారు. హెల్త్‌కేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలలో లావాదేవీలే కాకుండా, ఇండియా ఫర్ ఇండియా, ఇండియా ఫర్ ది వరల్డ్ వంటి డీల్ మేకింగ్ కార్య కలాపాల ద్వారా భారత్‌కు వచ్చే క్లయింట్ల సంఖ్య పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇక్కడి నుంచి అన్ని దేశాలతో వ్యాపార కనెక్టివిటీని పెంచుకోవడానికి విస్తరణ చాలా అవసరమని గోరీ చెప్పారు. ఒకప్పుడు అమెరికా తర్వాత చైనా వ్యాపార పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉండగా, ఇటీవల కాలంలో ఆ ధోరణి పూర్తిగా మారిపోయింది. అక్కడి అంతర్జాతీయ సంస్థలు క్రమంగా భారత్‌కు తరలి వస్తున్నాయి. దాంతో ఇతర దేశాల ప్రతినిధులు, పెట్టుబడిదారులు భారత్‌కు వస్తుండడంతో ఇండియాను ముఖ్యమైన వ్యాపార నిర్వహణ దేశంగా జెపి మోర్గాన్ భావిస్తున్నట్లు గోరీ పేర్కొన్నారు. ఇప్పటికే చాలా కంపెనీలు చైనా నుంచి తమ కార్యకలాపాలను భారత్‌కు షిఫ్ట్



చేశాయి. ప్రస్తుతం ఈ తరలింపు తక్కువగా కనిపిస్తున్నప్పటికీ రానున్న 5, 10, 15 సంవత్సరాలలో ఇది మరింత ఎక్కువ అవుతుంది. ఎందుకంటే భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ ఉన్న సానుకూల అంశాల కారణంగా పెట్టుబడిదారులకు భారత్‌కు ఒక పెద్ద గమ్యస్థానంగా మారుతుందని గోరీ అన్నారు.

# 5 కోట్ల మార్కు దాటిన ఫండ్ ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** ఈయేడాది సెప్టెంబర్‌లో దేశీయ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) పరిశ్రమ 5 కోట్ల ఇన్వెస్టర్ల మైలురాయిని చేరుకుంది. ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులకు ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తుండడం, ఎంఎఫ్ పరిశ్రమలో కొత్త ఫండ్ ఆఫర్లు పెరగడం ఇందుకు దోహదపడిందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. గడచిన 10 నెలల్లోనే కొత్తగా కోటి మంది ఇన్వెస్టర్లు ఎంఎఫ్ విభాగంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. గతంలో పరిశ్రమ కోటి మంది పెట్టుబడిదారులను చేరేందుకు 21 నెలలు పెట్టగా, 2కోట్ల నుంచి 4 కోట్లకు చేరేందుకు 26 నెలల సమయం మాత్రమే పట్టింది. ఈక్విటీ పెట్టుబడులు పెరగడం వల్లనే ఎంఎఫ్‌లో కొత్త ఇన్వెస్టర్లు వేగంగా చేరుతున్నారని పరిశ్రమ ఎగ్జిక్యూటివ్‌లు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా దేశంలో దీర్ఘకాలానికి పెట్టుబడులకు విశ్వాసం పెరుగుతోంది. ఈక్విటీ మార్కెట్లతో పాటు మూలధన మార్కెట్లలోనూ పెట్టుబడిదారులు సొమ్ము పెట్టాలని ఆశిస్తున్నామని మిరే అసెట్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ సిఇఒ స్వరూప్ ఆనంద్ మొహంతి అన్నారు. ఈక్విటీ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ లు గడచిన యేడాది కాలం లో దాదాపు 30శాతం పెరిగాయి. ఇదే సమయంలో ఫండ్ పరిశ్రమ కొత్త ఫండ్ ఆఫర్లు తీసుకొచ్చింది. దాని వల్ల గతనాలుగునెలల్లో పరిశ్రమ ఏకంగారూ.48,735 కోట్లను సేకరించాయని ఎస్‌బిఐ ఎంఎఫ్ జాయింట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పేర్కొన్నారు.




ఆట

# బంగ్లా టెస్ట్‌కు టీమిండియాలో మార్పు

## బరిలోకి అదనపు స్పిన్నర్ ఎంటర్




**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు సిరీస్‌ను కూడా కైవసం చేసుకు నేందుకు టీమిండియా పట్టుదలను కనపరుస్తోంది. ఇందుకు టీమిండియా జట్టును మరింత పటిష్ట పరచే దిశగా ప్లేయర్లకు బాధ్యతలు అప్పగించే యత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీ నుండి కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగబోయే రెండో టెస్ట్ మ్యాచ్ కోసం టీమిండియాలో స్వల్ప మార్పు జరగనుంది. కాన్పూర్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలించే అవకాశం ఉండటంతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు టీమిండియాలోకి అదనపు స్పిన్నర్‌ను బరిలోకి దించాలని యోచన చేస్తోంది.

ఈ లెక్కన తొలి టెస్టులో ఆడిన పేసర్ ఆకాశ్‌దీప్ స్థానంలో కుల్దీప్ యాదవ్ తుది జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది. ఇప్పటికే అశ్విన్, జడేజా వంటి నాణ్యమైన స్పిన్నర్లు జట్టులో ఉన్నారు. వీరికి కుల్దీప్ తోడైతే స్పిన్ ఫ్రెండ్లీ ట్రాక్‌పై ప్రత్యర్థికి కష్టాలు తప్పవు. అశ్విన్, జడేజా, కుల్దీప్‌తో పాటు, పేసర్లుగా బుమ్రా, సిరాజ్ బరిలోకి దిగడం దాదాపు ఖరారైంది. బ్యాటింగ్ విషయానికి వస్తే ఈ విభాగంలో ఎలాంటి మార్పులూ ఉండకపోవచ్చు. తొలి టెస్టులో ఆడిన బ్యాటర్లే రెండో టెస్టులోనూ బరిలోకి దిగే అవకాశం ఉంది.

ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోమత్ శర్మ, వన్‌డౌన్‌లో శుభ్‌మన్ గిల్, నాలుగో స్థానంలో విరాట్ కోహ్లీ, ఐదో ప్లేస్‌లో రిషబ్ పంత్, ఆరో స్థానంలో కేఎల్ రాహుల్ బరిలోకి దిగడం దాదాపుగా ఖరారైంది. వీరిలో రోహిత్, కోహ్లీ, రాహుల్ మినహా మిగిలిన ముగ్గురూ మంచి టచ్‌లో ఉన్నారు. మొత్తంగా చూస్తే రెండో టెస్టులో భారత్ ఒకే ఒక మార్పుతో బరిలోకి దిగి అవకాశం ఉంది. కాగా, చెన్నై వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా 280 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

ఫలితంగా రెండు మ్యాచ్ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో వెళ్లింది. ఈ మ్యాచ్ భారత్ అన్ని విభాగాల్లో సత్తా చాటి పర్యాటక జట్టుపై సంపూర్ణ ఆధిపత్యం చలాయించింది. తాజాగా త్వరలోకాన్పూర్‌లో జరగనున్న రెండోటెస్టు మ్యాచ్ లోనూ ఆధిక్యం సంపాదించే జోరులో టీమిండియా బరిలోకి దిగనుంది.

# వన్డే సిరీస్ భారత్ కైవసం

## 2-0తో చిత్తుగా ఓడిన ఆస్ట్రేలియా

## 26న నామమాత్రపు మ్యాచ్

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా యువ జట్టుపై భారత్ అండర్-19 క్రికెట్ టీమ్ ఘన విజయం సాధించింది. పుదుచ్చేరి వేదికగా రెండో యూత్ వన్డేలో కంగారూ టీమ్‌ను 9 వికెట్ల తేడాతో భారత్ మట్టికరిపించింది. తద్వారా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. కాగా 3 వన్డేలు, 2 యూత్ టెస్టులు ఆడేందుకు ఆస్ట్రేలియా ఇండియా పర్యటనకు వచ్చింది. ఇందులో భాగంగా తొలి వన్డేలో భారత్ జట్టు ఆస్ట్రేలియాను 7 వికెట్ల తేడాతో ఓడించింది.

ఈ క్రమంలో జరిగిన రెండో వన్డేలోనూ ఆకాశమే హద్దుగా చెలరేగింది. పుదుచ్చేరిలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలత బ్యాటింగ్ చేసింది. కంగారూ టీమ్‌లో బ్యాటింగ్ ప్రారంభించిన ఆడిషన్ షెరీఫ్ 39 పరుగులు చేశాడు. తదుపరి క్రిస్టియన్ హోవే 28 పరుగులు చేయగా, మగిలిన వాళ్లంతా చేతులెత్తేశారు. దీంతో 49.3 ఓవర్లలో ఆస్ట్రేలియా కేవలం 176 పరుగులు మాత్రమే చేసి ఆటౌట్ అయింది. భారతన బౌలర్లరో సమర్థ్ నాగరాజ్ 2 వికెట్లు, మొహ్మద్ ఎనాన్, 2 వికెట్లు, కిరణ్ చోర్మాలే 2 వికెట్లు పడగొట్టగా, యుధాజిత్ గుహ, హార్దిక్ రాజ్‌లు ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బరత్ అండర్-19 జట్టు 22 ఓవర్లలనే పని పూర్తి చేసింది. ఓపెనర్ సాహిల్ పరేఖ్ 75 బంతుల్లో 14 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 109 పరుగులతో అజేయంగా నిలిచాడు. మరో ఓపెనర్ రుద్ర పటేల్ 10 పరుగులు చేసి విఫలం కాగా, వన్‌డౌన్ బ్యార్ అభిజ్ఞాన్ కుందు మరో బ్యాటర్ సాహిల్ జోడీ స్కోరు బోర్డును పరుగులెత్తించారు. 50 బంతుల్లో 53 పరుగులతో నాటౌట్‌గా నిలిచి సాహిల్‌తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

వీరిద్దరి అద్భుత ప్రదర్శన కారణంగా భారత్ యువ జట్టు 9 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసి సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. సాహిల్ పరేఖ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా, ఇరు జట్ల మధ్య ఈ నెల 26వ తేదీన నామమాత్రపు మూడో వన్డే మ్యాచ్ జరగనుంది. మూడో వన్డేకు భారత్ తుది జట్టులో మహ్మద్ అమాన్ (కెప్టెన్), రుద్ర పటేల్, సామిలన పరేఖ్, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), కెపి కార్తికేయ, కిరణ్ చోర్మాలే, హార్దిక్ రాజ్, నిఖిల్ కుమార్, మొహ్మద్ ఎనాన్, యుధాజిత్ గువా, సమర్ధ్ నాగరాజ్ ఉన్నారు.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.